వాసిలెట్ గత వారంలోని వివరాలు పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 361, పేజీలు : 10+4 వెల : 6.50

గద్దర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ 2లో

డిస్కంల డైరెక్టర్లుగా సిజిఎంలకు బాధ్యతలు 6లో



Government of India

మోదీ ప్రభుత్వ గ్యారెంటీ

పిఎం ఫసల్ బీమా యోజన రైతన్నలకు రక్షణ కవచం

16 కోట్ల మంది రైతన్నలకు లక్షయాభై వేల కోట్ల రూపాయల క్లెయిమ్స్ చెల్లింపు

మన సంకల్పం వికసిత భారత్



# నీటి ఎద్దడి రానివ్వం

## గ్రామాల్లో తాగునీటి నిర్వహణ పంచాయతీలకే

## తాగునీరు అందని గ్రామాలను గుర్తించేందుకు సర్వే

## నియోజకవర్గానికి రూ.కోటి ప్రత్యేక నిధులు

## కృష్ణా,గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం

## రోడ్లు లేని 422 గ్రామాలు,3177 అవాసాలకు తారు రోడ్లు

## స్వయం సహాయక సంఘాలకు చేయూతగా కొత్త కార్యక్రమాలు

## పంచాయతీరాజ్ సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



మంగళవారం హైదరాబాద్‌లో పంచాయతిరాజ్‌పై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి వాడుకోవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకేఇవ్వాలనిఅన్నారు.అందుకు అవసరమైన విధివిధానాలు రూపొందించాలని సూచించారు. గ్రామాల వరకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేబాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ,నల్లాలు,పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. ఇప్పటి వరకు మిషన్ భగీరథలో చేపట్టిన ఇంట్రా విలేజ్ వర్క్స్, ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేసే నిర్వహణ ఎవరూ పట్టించుకోవటం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు వివరణ ఇచ్చారు. జవాబుదారీ తనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సిఎం అన్నారు. వందకు వంద శాతం తెలంగాణలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్లు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే

≫2



న్యూఢిల్లీలో మంగళవారం అఖిలపక్ష సమావేశంలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, పీయూష్ తదితరులు

# 14 మంది ఎంపీల సస్పెన్షన్ రద్దు

## అఖిలపక్ష సమావేశంలో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

## బడ్జెట్ సమావేశాలకు సహకరించాలని వినతి

**న్యూఢిల్లీ, జనవరి 30:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 31వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. మొత్తం 14 మంది విపక్ష ఎంపిలపై వేసిన సస్పెన్షన్‌వేటును ఎత్తివేస్తున్నట్లు సమావేశంలో కేంద్ర మంత్రి ప్రకటించారు. మంగళవారం నిర్వహించిన అఃలపక్ష సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదానికి అన్ని పార్టీలు సహకరించాలని కేంద్రమ ంత్రి ప్రహ్లాద్‌జోషి విపక్ష పార్టీ సభ్యులను కోరారు. వచ్చే ఏప్రిల్ లేదా మేనెలలోనే ఎన్నికలు జరగనుండటంతో తాత్కాలిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడుతున్నారు. ఈక్రమంలో సాంప్రదాయం ప్రకారం అన్ని రాజకీయ పక్షాలతో పార్లమెంటు హౌస్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ మొత్తం 146 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు వేసారని, వీరిలో 14 మందిపై విదించిన సస్పెన్షన్‌పట్ల ఆయా సభల హక్కుల

≫2

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణానికి బ్రేక్



## విచారణ 8కి వాయిదా వేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారాన్ని చేయించవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీలుగా తమిళిసై సౌందర రాజన్ నియమించిన విషయం తెలిసిందే. అయితే గవర్నర్ కోటాలో ఎంపికైన కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించవద్దని హైకోర్టు ఆదేశించింది. వీరిద్దరి పేర్లను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు సిఫారసు చేసింది. దీనికి గవర్నర్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం నోటిఫికేషన్ కూడా వచ్చింది. తర్వాత వారి నియామకానికి సంబంధించి సోమవారం గెజిట్ రావడంతో వారిద్దరు ప్రమాణ స్వీకారానికి సన్నద్ధమయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు శాసనమండలి కార్యాలయానికి ఈ ఇద్దరు నాయకులు వెళ్లారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందుబాటులో లేనందున వారు వెనుదిరిగారు. ఈనెల 30 తేదీ ఉదయాన్ని ప్రమాణం చేసేందుకు

≫2

# హెటిరో భూముల లీజు రద్దు

## ఉత్తర్వులు జారీ

## హైకోర్టు వద్దన్నా రాజ్యసభ సభ్యుడికి ఇచ్చిన భూమి వెనుకకు

## రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఐటీ కారిడార్‌లో అత్యంత ఖరీదైన 15ఎకరాల భూకేటాయింపులను ప్రభుత్వం రద్దు చేసింది. హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో 15 ఎకరాల విలువైన స్థలాన్ని గత ప్రభుత్వం కారు చౌకగా ఏడాదికి ఎకరాకు రూ. 2లక్షల చొప్పుఉన మొత్తం రూ. 30లక్షలు చెల్లించేలా హెటిరోకు లీజుకిచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో అప్పట్లో హైకోర్టు జోక్యం చేసుకొని రూ. 4 వేలకోట్ల విలువైన ఈ భూమిని ధారాధత్తం చేయొద్దని ఆదేశించింది. అయినా

≫2



గాంధీభవన్‌లో మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ భట్టి తదితరులు

# ఇక బిజెపితోనే మా పోరు

## తెలంగాణలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు

## రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడానికి తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీలు అధికంగా గెలవాలి

## మీడియాతో సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి30,ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ ఎస్ పార్టీ చచ్చిపోయిందని, పార్లమెంట్ ఎన్నికల్లో తమ పోరు బిజెపితోనే అని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం అనంతరం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే అది మూసి నదిలో వేసినట్లే అని అన్నారు. బిల్లా రంగాలు ఇద్దరు బిజెపిని పల్లెత్తు మాట అనకుండా కాంగ్రెస్‌ను విమర్శించడమే బిఆర్ఎస్ బిజెపి ఒకటే అనడానికి నిదర్శనం అని ఆయన చెప్పారు.దేశానికి బిజెపి ప్రమాదకారిగా మారిందని ఆయన అన్నారు. మోడితో కెసిఆర్‌కు చీకటి ఒప్పొందం ఉందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ బిజెపి ఒకటి అనే మాటలు పిచ్చిమాటలే అని రేవంతన కొట్టిపారేశారు. మోడీని మూడోసారి అధికారంలోకి తీసుకొని రావడానికి కెసిఆర్,కెటిఆర్, హరీష్‌రావులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపంచారు. పార్లమెంట్ ఎన్నికలలో 17 సీట్లుగెలవాల్సిందే అని ఆయన అన్నారు. ఎన్నికలలో 17 సీట్లు గెలిస్తే తెలంగాణకు విభజన హామీలు అమలు అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్ళలో విభజన హామీలు అమలు చేయమని కెసిఆర్ అడుగలేదని మోదీ అమలు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నబయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజిపేట కోచ్‌ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ వంటి ప్రాజెక్టులు కెసిఆర్ పట్టించుకోలేదని గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ నాయకత్వం దేశానికి అవసమని ఆయన అన్నారు. భారత్ జోడో న్యాయ యాత్ర చేసే రాహుల్‌గాంధీపై కెటిఆర్ విమర్శలు చేయడం సరికాదని ఆయన అన్నారు. నల్లధనం తీసుకొచ్చి పేదల ఖాతాలో 15లక్షల రూపాయల చొప్పన వేస్తామని చెప్పారని అది ఇంత వరకు మోడీ చేయలేదని ఎద్దేవా చేశారు. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామని చెప్పి చిల్లిగవ్వ కూడా పెంచలేదని రైతులు గిట్టుబాటు ధర లభించక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పండిన వరి పంటను కూడా కొనలేని దుస్థితిలో కేంద్రం ఉందని ఆయన అన్నారు. రైతులకు వ్యతిరేకంగా చేసిన నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ అనేక మంది రైతులు చనిపోయారుదేశంలో ప్రతిపేదవాడికి 2022లోగా ఇల్లుకట్టిస్తామని గతంలో మోది హామి ఇచ్చారు కానీ అమలు చేయలేదు. రాష్ట్రంలో కేసిఆర్ వలేనే దేశంలో మోది అత్యధిక అప్పులు చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టడంద్వారా మూడోసారి అధికారం

≫2

# అదృశ్యమై.. ప్రత్యక్షమైన సోరెన్

## ఆయన నివాసం నుంచి రూ. 36 లక్షల నగదు, కార్లు, ముఖ్యపత్రాలు స్వాధీనం చేసుకున్న ఇడి

## సోరెన్ అరెస్టయితే సతీమణికి సీటు అప్పగించేందుకు అంతా సిద్ధం

## ఎమ్మెల్యేలతో భేటీ అయిన జార్ఖండ్ సిఎం



**రాంచీ, జనవరి 30:** ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అందుబాటులో లేరని, త్వరలో నాయకత్వంలో మార్పు ఉంటుందన్న ఊహాగానాలతో జార్ఖండ్ రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో సోరెన్ నివాసంతోపాటు రాజ్‌భవన్, ఇడి కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధించారు. అయితే ఆయన రాంచీలోని అధికారిక నివాసానికి చేరుకున్నట్లు సమాచారం. ఇడి విచారణ నేపథ్యంలో ఈ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఇడి అధికారులు ఢిల్లీలోని సిఎం అధికారిక నివాసానికి వెళ్లారు. 13 గంటల పాటు ఎదురుచూశారు. కానీ

≫2



# వార్షిక రుణ లక్ష్యం రూ. 2.80లక్షల కోట్లు

## ఎస్‌ఎల్‌బిసి నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయమే ప్రాధాన్యత రంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. బడ్జెట్‌లో తమ ప్రభుత్వం ఈ రంగానికే ఎక్కువ నిధులను కేటాయిస్తున్నదని చెప్పారు. మంగళవారం నాబార్డు రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళిక 2024 సదస్సును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగాలకు, పరిశ్రమలకు నాబార్డు సంస్థ ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేసున్నదని వెల్లడించారు. రాష్ట్ర 2024 25 వార్షిక రుణ ప్రణాళికను ఏర్పాటు

≫2

# ఇచ్చుకో.. పుచ్చుకో!



## అదే మాజీ సిఎస్ 'భూ'మంత్రం

## ఆధారాలు సేకరిస్తున్న ఎసిబి

## తీగలాగితే కదులుతున్న డొంక

## మొత్తం వ్యవహారంలో ముగ్గురు కీలకం

## ఒక్క ఎకరం రూ. 2 లక్షలకే

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** మాజీ సీఎస్ సోమేష్‌కుమార్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. నీకింత నాకింత అన్నట్లుగా క్విడ్‌ప్రోకో ద్వారా రంగారెడ్డి జిల్లాలో భూములు ఆయనకు చేరాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటి ఆధారాలు సేకరించే పనిలో ఏసీబీ నిమగ్నమైంది. తీగలాగితే డొక కదిలిన చందంగా ఒక్కొక వ్యవహారం బైటికి వస్తోంది. పెద్దల వ్యవహారాలు ప్రభుత్వం విచారిస్తే మరిన్ని అక్రమ దందాలు వెలుగులోకి వస్తాయని ప్రభుత్వం భావిస్తోందని సమాచారం. అక్రమ భూముల కొనుగోలు వ్యవహారంలో రోజుకో అంశం బైటకు వస్తోంది. ఫార్మాసిటీ అంశం ప్రభుత్వ పెద్దగా ఉన్న ఆయనకు ముందే తెలిసిన నేపథ్యంలోనే ఈ భూములను సాదా బైనామాల పేరుతో కొనుగోలు చేశారని అంటున్నారు. రాష్ట్రంలో 9లక్షలకుపైగా సాదాబైనామాలు పెండింగ్‌లో పెట్టిన ప్రభుత్వం సోమేష్ కుమార్ సతీమణి పేరుతో వచ్చిన సాదాబైనామా దరఖాస్తును ఎలా క్లీయర్ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫార్మాసిటీ రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ వస్తుందో ముందే తెలిసిన ఆయన ఈ భూములను 2018లో యాచారంలో కొనుగోలు చేశారని ఆరోపణలు వినిపిస్తుఉన్నాయి. ఎకరాకు కేవలం రూ. 2లక్షలే చెల్లించినట్లు గురినతంచారు. నీకింత నాకింత తరహాలో క్విడ్‌ప్రోకో జరిగినట్లు ఏసీబీ అనుమానిస్తోంది. నలుగురు వ్యక్తఉల దగ్గర 25 ఎకరాలను కొనుగోలు చేసిన విస్మయానికి గురిచేస్తోంది. దీని వెనుక ఉన్న వ్యక్తులపై ఏసీబీ ఆరా తీస్తోంది. మాజీ సీఎస్ సోమేస్‌కుమార్ సతీమణి జ్ఞానముద్ర పేరుతో

≫2

నకిలీ పాస్‌పోర్టు కేసు:

# నిజామాబాద్ జిల్లా ఎఎస్ఐ అరెస్టు

## 15కు చేరిన నిందితులు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన నకిలీ పాస్‌పోర్టు స్కాంలో మరో పోలీసు అధికారి అరెస్టయ్యాడు. నిజామాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచి ఏఎస్ఐ లక్ష్మణ్‌ను సిఐడి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే 14 మంది అరెస్టు కావడం తెలిసిందే. ఇందులో హైదరాబాద్‌లోని సైదాబాద్ పోలీసు స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, (ఇతను గతంలో సిటీ స్పెషల్ బ్రాంచిలో పనిచే శాడు) జగిత్యాలకు చెందిన ఏఎస్ఐ రవూఫ్ కూడావుండడం విదితమే. ఈముఠాకు సూత్రధారిగా వున్న హైదరాబాద్ వాసి అబ్దుస్ సత్తార్‌తో పాటు అతని ముఠాలో వున్న మరో పది మంది కూడా అరెస్టయ్యారు. వీరంతా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వేరు వేరు ప్రాంతాలకు చెందిన వారు. ఈ కేసు మూలాలు హైదరాబాద్‌తో పాటు కోరుట్ల, జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్‌లలో వెలుగు చూడడంతో ఆయా ప్రాంతాల నుంచి జారీ అయిన నకిలీ పాస్‌పోర్టుల గురించి సిఐడి అధికారు లు విచారించసాగారు.



గాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# నీటి ఎద్దడి రానివ్వం

>> తప్ప లాభం లేకుండా పోయిందని ముఖ్యమంత్రి అన్నారు. దీంతో కేంద్రం నుంచి తెచ్చుకునేందుకు వీలున్న జల జీవన్ మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలకు,ఎన్ని హాబిటేషన్లకు తాగునీరు అందటం లేదో సమగ్రంగా సర్వే చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటీ రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు,రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటిని ప్రజల తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యంగా అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లు,గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థిని విద్యార్థులు,పోలీసులకు అందించే యూనిఫామ్లు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాల,అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, హాబిటేషన్లకు రోడ్లను నిర్మించాలని సిం ఆదేశించారు. 422 గ్రామ పంచాయతీలు,3177 ఆవాసాలకు ఇప్పటికే రోడ్డు కనెక్టివిటీ లేదని అధికారులు సిఎంకు నివేదించారు. వీటన్నింటికీ తారు రోడ్లు వేయాలని సిఎం ఆదేశించారు. అవసరమైతే ఉపాధి హామీ నిధులను లింక్ చేసి వీటిని పూర్తి చేయాలని చెప్పారు. ఈ బడ్జెట్‌లోనే అందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సిఎంతో పాటు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** విప్లవ కవి, ప్రజా గాయకుడు గద్దర్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానానికి ఆమోదం తెలిపింది. విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విప్లవ కవి గద్దర్ గత ఏడాది మరణించిన సమయంలో అప్పటి టీ పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి ఆయన భౌతిక కాయాన్ని ఎల్బీ స్టేడియంకు తరలించడం దగ్గరి నుంచి అంతిమ యాత్ర వరకు అన్నీ దగ్గరుండి జరిపించారు. గద్దర్ అంత్యక్రియలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించింది. అయినప్పటికీ అన్నీ రేవంత్ రెడ్డి దగ్గరుండి చూసుకున్నారు. గత ఎన్నికల్లో కూడా గద్దర్ కుమార్తె వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. అయితే, ఎన్నికల్లో ఆమె ఓటమిపాలయ్యారు. తాజాగా, ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# ఇచ్చుకో.. పుచ్చుకో!

>> రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లిలో డాక్యుమెంట్ నెంబర్ 6257 ఆప్ 2018 ద్వారా 8ఎకరాలు, 6256 ఆఫ్ 2018ద్వారా 10ఎకరాలు, 1478ఆఫ్ 2018 ద్వారా ఏడెకరాల 19గుంటలు మొత్తంగా 25.19ఎకరాలను ఇబ్రాహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ను రిప్రజెంటెడ్ పర్సన్ల ద్వారా ఆయన సతీమణ జ్ఞానముద్ర పేరుతో రిజిస్ట్రేషన్లు జరిగాయి. కాగా ఈ భూమి లావాదేవీలు, రిప్రజెంటెడ్ వ్యక్తుల వివరాలను పరిశీలిస్తే మొదట వీళ్ల భూమిని కొనుగోలు చేసి సాదాబైనామాల ద్వారా క్రమబద్ధీకరణ చేశారని ఆరోపణలున్నాయి. వీరిలో ప్రధానంగా దాసరి రామమూర్తి, ఎల్లా వరలక్ష్మి, నామాల వేణుగోపాల్ అనే ముగ్గురు వ్యక్తులు ఈ మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్లు రికార్డులు చెబుతున్నాయి. వీరిని విచారిస్తే అసలు విషయం బైటికి వస్తుందని ఏసీబీ భావిస్తోంది. అయితే ఈ ముగ్గురి వెనుక ఇంకో కోణం బైటకు వస్తోంది. కొత్తపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 244నుండి 269 వరకు ఈ ముగునగరు వ్యక్తుల ద్వారా కొనుగోలు చేశారని, కోకాపేట్ ప్రాంతంలో కూడా అపార్టుమెంట్లు, విల్లాలు నిర్మాణానికి ఒక కుటుంబం 123 ఎకరాలు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కుటుంబం మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌కు సన్నిహితంగా ఉండేదని చెబుతున్నారు. అయితే మాజీ సీఎస్ సోమేస్ భూములు కొన్న ప్రాంతంలోనే ఈ కుటుంబం 123 ఎకరాలు కొనుగోలు చేసింది. కోకాపేటలో విల్లాలకు రెరా పర్మిషన్ ఇచ్చిన నేపథ్యంలోనే బహుమతిగా సోమేష్‌కు ఈ 25 ఎకరాలు క్విడ్‌ప్రోకో ద్వారా కట్టబెట్టారనే ఆరోపణలు వినిపిస్తుఉన్నాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వం విచారిస్తే మొత్తం బినామీలు, అక్రమ ఆసుత్లఉ, భూములు, విల్లాలు, స్కై ఫ్లాట్‌లు వెలుగులోకి వస్తాయని అంటున్నారు. ఇక ధరణిలో చేసిన భాగోతాలు, అక్రమాలు కూడా బైటికి వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.


SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:30/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 354246
2nd Prize Rs.7000/- 81684
3rd Prize Rs.3500/-
04089 09396 10624 11896 15554
25758 79927 86181 92667 95679
4th Prize Rs.200/-
0512 1708 1897 3196 4876 6550 6714
6736 9058 9756
5th Prize Rs.100/-
0029 1298 1764 3609 3973 4155 4882
7097 7307 8301
6th Prize Rs.50/-
0004 1612 3033 4630 6422 7542 9331
0021 1646 3085 4837 6520 7572 9383
0087 1699 3113 4969 6563 7647 9513
0673 1749 3149 5023 6599 7838 9527
0715 1947 3405 5544 6630 7858 9569
0719 1950 3494 5579 6640 8099 9838
0752 2157 3522 5861 6706 8171 9870
0892 2273 3613 5956 6749 8239 9886
0984 2449 4042 5977 6769 8382 9944
1054 2471 4326 6001 7011 8766 9951
1130 2670 4397 6012 7287 8822
1254 2672 4520 6110 7289 8834
1281 2690 4546 6251 7317 8938
1387 2844 4578 6258 7507 9237
1406 2972 4598 6374 7508 9289

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 465732
2nd Prize Rs.7000/- 49330
3rd Prize Rs.3500/-
09580 14189 29511 36258 42442
46273 59428 75735 77219 95770
4th Prize Rs.200/-
1756 1913 2346 2747 3847 4482 4538
5075 6469 8786
5th Prize Rs.100/-
1397 1539 3766 4080 4163 4740 5733
7294 8687 8758
6th Prize Rs.50/-
0034 0756 2314 3827 5530 6808 8902
0049 0764 2396 3997 5586 6853 9300
0057 0811 2409 4120 5688 6964 9555
0121 0836 2814 4123 5789 7055 9586
0230 0998 2818 4204 5854 7187 9624
0243 1147 2909 4218 5954 7261 9641
0279 1307 2984 4321 6289 7455 9730
0304 1342 3111 4491 6324 7502 9765
0395 1357 3294 4591 6328 7661 9788
0478 1521 3298 4947 6358 7765 9882
0511 1866 3327 5012 6463 8076
0512 1874 3421 5410 6515 8227
0549 2030 3430 5499 6534 8508
0648 2051 3517 5505 6668 8833
0721 2228 3681 5529 6716 8840

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:30/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 163641
2nd Prize Rs.7000/- 81387
3rd Prize Rs.3500/-
04617 09252 14170 14515 37340
47022 60547 62247 64831 65772
4th Prize Rs.200/-
0268 0832 0963 2224 3284 3434 5424
5720 9036 9903
5th Prize Rs.100/-
0102 1573 2363 3220 4129 5466 7993
9313 9540 9988
6th Prize Rs.50/-
0049 0996 2690 3657 6028 7297 9449
0056 1106 2738 3733 6119 7343 9531
0103 1390 2748 3933 6148 7609 9605
0279 1883 2824 4049 6173 7713 9616
0306 2019 2909 4177 6208 7783 9690
0407 2043 2935 4288 6222 7896 9710
0434 2131 2989 4534 6273 7944 9815
0480 2137 3125 4640 6309 8265 9962
0550 2193 3174 5197 6554 8360 9966
0681 2197 3188 5271 6609 8615 9982
0704 2241 3421 5288 6698 8622
0868 2368 3476 5364 6710 8954
0910 2389 3483 5410 6758 9221
0952 2494 3587 5520 6806 9267
0977 2535 3614 6001 7015 9436

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 253199
2nd Prize Rs.7000/- 85546
3rd Prize Rs.3500/-
05285 08262 14444 25543 26143
45162 62832 75859 98074 99115
4th Prize Rs.200/-
3504 4025 4737 4900 6184 6390 6577
7131 8669 9782
5th Prize Rs.100/-
0329 1345 2092 3107 4945 5962 6331
6409 7088 9851
6th Prize Rs.50/-
0417 1880 3425 5039 6531 7764 9393
0536 1895 3476 5131 6580 7980 9409
0559 1902 3618 5139 6581 8010 9562
0605 1955 3681 5558 6602 8060 9623
0644 2039 4044 5669 6633 8208 9662
0672 2098 4170 5722 6976 8244 9679
0844 2127 4333 5936 6977 8251 9689
0960 2491 4371 5975 7007 8284 9747
1040 2520 4458 5986 7090 8587 9929
1104 2562 4510 6032 7327 9106 9986
1270 2732 4579 6041 7385 9127
1325 2754 4834 6104 7395 9132
1389 3048 4850 6238 7592 9134
1591 3092 4883 6425 7627 9280
1643 3385 4987 6440 7652 9362

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:30/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 527280
2nd Prize Rs.7000/- 27555
3rd Prize Rs.3500/-
03404 04095 13251 23949 31926
63532 66678 74886 93854 99299
4th Prize Rs.200/-
0372 1290 1994 2604 2697 4098 4906
6335 6379 7773
5th Prize Rs.100/-
0824 1168 2816 3140 3534 4241 4369
7553 8808 8875
6th Prize Rs.50/-
0126 1199 2448 3662 5159 6411 8810
0186 1230 2469 3713 5222 6547 9064
0385 1280 2804 3727 5260 6778 9081
0426 1319 2871 4223 5518 6842 9143
0519 1513 2955 4316 5532 6921 9205
0553 1658 2967 4371 5572 6935 9248
0626 1663 3114 4373 5678 6986 9266
0631 1680 3151 4389 5869 7184 9505
0716 1768 3190 4413 5899 7564 9806
0745 2053 3272 4507 5907 7857 9996
0755 2150 3312 4533 5958 8019
0871 2225 3337 4601 6024 8024
0919 2283 3408 4866 6041 8293
1027 2350 3533 5029 6090 8328
1030 2354 3577 5073 6095 8630

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 795323
2nd Prize Rs.7000/- 51504
3rd Prize Rs.3500/-
05714 18617 39384 46088 60897
66508 76931 86578 94490 99304
4th Prize Rs.200/-
0114 0235 2276 3598 5664 7125 7759
7852 8743 9273
5th Prize Rs.100/-
1048 1062 1177 1615 3041 4532 5326
5570 6211 8688
6th Prize Rs.50/-
0156 1382 3612 4802 6182 7924 9349
0195 1514 3678 4880 6216 7991 9477
0197 1581 3729 5141 6225 8060 9676
0262 1656 3787 5295 6270 8141 9738
0455 1843 3825 5310 6306 8171 9746
0536 2009 3918 5581 6614 8181 9792
0573 2028 4096 5785 6621 8605 9838
0601 2069 4348 5795 6902 8676 9940
0671 2390 4386 5823 7046 8696 9954
0682 2422 4413 5827 7138 8717 9984
0805 2469 4552 5870 7256 8744
0959 2572 4560 5945 7465 8895
1053 2639 4657 5982 7494 9038
1169 2766 4667 6039 7770 9083
1303 3145 4750 6085 7881 9344

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:30/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 661284
2nd Prize Rs.7000/- 36049
3rd Prize Rs.3500/-
02678 09786 36674 49102 74460
74688 84600 88839 96927 99488
4th Prize Rs.200/-
0028 3655 3684 4164 4715 5243 7105
7199 8303 8390
5th Prize Rs.100/-
0580 1394 2429 4895 5322 5786 6243
6547 8874 9595
6th Prize Rs.50/-
0022 1377 2551 4917 6736 7640 8427
0281 1383 2567 5173 6767 7691 8464
0336 1406 2803 5479 6891 7730 8647
0614 1425 3020 5491 6905 7767 8815
0797 1460 3070 5648 6910 7795 8866
0799 1597 3123 5698 6949 7841 9445
0821 1632 3438 5752 6953 7864 9736
0874 1765 3763 6007 7178 7873 9771
0992 1988 4220 6048 7187 7918 9906
1049 2197 4246 6120 7240 8004 9909
1075 2237 4381 6286 7361 8043
1093 2286 4392 6348 7364 8220
1106 2450 4451 6586 7581 8248
1213 2458 4483 6602 7606 8406
1345 2531 4634 6699 7623 8414

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 984529
2nd Prize Rs.7000/- 97335
3rd Prize Rs.3500/-
16294 18610 36797 39082 40702
51414 55246 56639 67693 68826
4th Prize Rs.200/-
0304 2688 3264 3372 3618 4152 6374
7356 8473 9278
5th Prize Rs.100/-
0970 1109 2547 3548 3726 5456 5673
5718 5926 8444
6th Prize Rs.50/-
0061 1277 2769 4680 6230 7234 8953
0228 1443 2841 4711 6241 7235 8980
0276 1614 2856 5058 6249 7284 9020
0279 1637 2904 5133 6365 7451 9246
0461 1685 3048 5261 6368 7487 9248
0531 1829 3657 5284 6428 7500 9292
0571 2128 3758 5397 6462 7548 9316
0648 2272 3869 5535 6583 7618 9646
0661 2314 3952 5766 6682 7634 9700
0789 2412 4073 5790 6716 7843 9975
0903 2426 4149 6025 6799 8261
1098 2474 4184 6128 6805 8342
1099 2516 4187 6130 7015 8582
1199 2543 4349 6197 7108 8916
1234 2698 4570 6219 7151 8929

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:30/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 825485
2nd Prize Rs.7000/- 52721
3rd Prize Rs.3500/-
06382 06705 10002 12127 12403
20158 31618 39015 84788 90791
4th Prize Rs.200/-
0338 1175 2678 3151 3816 5343 6357
6819 8125 9277
5th Prize Rs.100/-
0233 0432 1530 4132 6647 7099 7808
8593 8948 9100
6th Prize Rs.50/-
0026 1516 2860 4144 5725 7264 9195
0530 1688 3172 4171 5738 7278 9435
0544 1766 3224 4200 5845 7318 9477
0739 2057 3240 4226 5893 7526 9596
0748 2082 3281 4229 5943 7788 9642
0795 2088 3315 4562 5972 7890 9644
0857 2141 3341 4592 6046 7933 9698
0862 2161 3377 4687 6196 7950 9759
0915 2324 3684 4714 6520 8396 9776
1024 2329 3820 4834 6889 8580 9808
1078 2367 3838 4963 6905 8684
1338 2459 3938 5015 7032 8721
1445 2475 3969 5191 7094 8800
1446 2529 3990 5555 7168 9135
1486 2779 4071 5652 7179 9139

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 842757
2nd Prize Rs.7000/- 67260
3rd Prize Rs.3500/-
01865 02291 18627 31213 39038
64268 83796 88128 88982 95413
4th Prize Rs.200/-
0091 1834 2032 2261 2535 5160 5274
7562 8995 9218
5th Prize Rs.100/-
1690 3165 3598 3649 4452 7550 7665
8689 8810 8945
6th Prize Rs.50/-
0004 1411 2858 4142 5352 7701 8930
0016 1437 2906 4271 5367 7704 8931
0095 1541 2934 4273 5384 7757 9343
0151 1599 2936 4455 5571 7961 9483
0273 1651 3118 4661 5787 8086 9524
0313 1652 3161 4693 5914 8132 9619
0547 1801 3231 4766 6072 8142 9743
0657 1923 3260 4874 6254 8232 9762
0672 1938 3376 4948 6564 8282 9808
0778 1951 3410 4976 6748 8310 9994
0812 1973 3474 5092 7030 8556
0827 2102 3575 5119 7052 8786
0867 2151 3636 5128 7055 8821
1011 2708 3645 5153 7253 8884
1327 2831 3791 5298 7276 8915

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:30/01/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 728815
2nd Prize Rs.7000/- 63936
3rd Prize Rs.3500/-
17473 28245 39745 41625 52639
52913 63500 74561 85905 96524
4th Prize Rs.200/-
1878 2151 2311 2843 3762 5081 5115
6810 8949 9480
5th Prize Rs.100/-
0184 1429 5338 6288 6757 7053 7704
9215 9711 9937
6th Prize Rs.50/-
0001 1285 2378 4026 5921 7592 8951
0167 1440 2598 4090 5981 7682 9094
0303 1488 2644 4173 6016 7895 9199
0313 1517 2650 4267 6144 8068 9201
0386 1620 2745 4312 6536 8154 9305
0443 1687 3018 4496 6635 8162 9583
0451 1698 3183 4697 6822 8199 9691
0453 1713 3361 4813 6893 8213 9785
0513 1717 3593 4877 6944 8244 9877
0531 1784 3601 4882 7018 8307 9882
0725 1859 3602 5166 7486 8375
0769 1927 3605 5267 7529 8487
0902 2056 3717 5500 7545 8496
0968 2152 3932 5607 7552 8594
1206 2330 4019 5831 7580 8917

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 173424
2nd Prize Rs.7000/- 51825
3rd Prize Rs.3500/-
16109 27729 38710 49421 51455
62753 73236 73661 84600 95553
4th Prize Rs.200/-
0482 0909 1433 1880 2498 3873 4962
6418 8318 9441
5th Prize Rs.100/-
0865 0985 4031 4852 5438 5904 5934
7564 7947 9507
6th Prize Rs.50/-
0010 2187 3322 4900 6333 7076 8786
0101 2200 3771 4993 6351 7109 8818
0185 2216 3839 5020 6426 7114 8826
0444 2318 3906 5121 6451 7254 8924
0614 2419 3993 5182 6492 7379 9175
0615 2422 4019 5281 6516 7658 9226
0674 2464 4199 5487 6518 7674 9738
0971 2500 4250 5704 6588 7680 9757
1015 2559 4289 5818 6625 7881 9811
1210 2652 4476 5852 6640 7968 9921
1230 2720 4582 5888 6643 8061
1409 2795 4598 6070 6738 8134
1442 2917 4757 6125 6918 8291
1739 3037 4885 6217 6925 8319
2126 3147 4890 6244 6983 8577


# 14 మంది ఎంపీల సస్పెన్షన్ రద్దు

>> కమిటీలు వీరిపై విధించినసస్పెన్షన్‌ను ఎత్తివేయాలని సిఫారసుచేసినట్లు కేంద్ర మంత్రిప్రకటించారు. అందువల్ల వీరిపై విదించిన సస్పెన్షన్‌ను సభలు రద్దుచేస్తున్నట్లు తెలిపారు. 132 మంది ఎంపిలపై విదించిన సస్పెన్షన్ కేవలం ఆనాటి శీతాకాల సమావేశాలుముగిసేంతవరకూ మాత్రమే అమలులో ఉంది. ఈదృష్ట్యా వారందరు కూడా బడ్జెట్ సమావేశాలకు వచ్చే వీలు కలుగుతోంది.ప్లకార్డులు ప్రదర్శించి పదేపదే సభాకార్యక్రమాలకు అడ్డుతగిలి నిబంధనలు ఉల్లంఘించారన్న నేపథ్యంలో వారిపై సస్పెన్షన్ వేటువేసారు. మొత్తం 146 మందిలో వందమందిసభ్యులు లోక్‌సభలో ఉండగా మిగిలిన 46 మంది రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నవారే. ఆనాడు 132 మందిని మాత్రం శీతాకాలం సమావేశాలు ముగిసేంతవరకూ అంటే గత ఏడాది డిసెంబరు 21వరకూ మాత్రమే సస్పెన్షన్ అమలవుతుంది. మిగిలిన 14మందిని హక్కుల కమిటీలకు నివేదించడంతో వారిపై ఉన్న క్రమశిక్షణ వేటును తొలగించాలని కమిటీ సిఫారసులుచేసింది. కాగా బడ్జెట్ సమావేశాలు మాత్రం ఈనెల 31వ తేదీనుంచి ఫిబ్రవరి 9వ తేదీవరకూ మాత్రమే జరుగుతాయి. ఈక్రమంలోనే ఒకటవ తేదీ ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్‌తోపాటే ఉభయసభల్లో మొత్తం 19 బిల్లులనుప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవాలని చూస్తున్నాయి. సమావేశంలో జోషితోపాటు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాజ్యసభా పక్ష నేత కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ ఇతర విపక్ష పార్టీల సభాపక్ష నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# అదృశ్యమై.. ప్రత్యక్షమైన సోరెన్

>> ఆయన మాత్రం వారికి అందుబాటులోకి రాలేదు. సోదాల్లో భాగంగా అధికారులు రెండు బిఎండబ్ల్యూ కార్లు, దస్త్రాలు, రూ.36 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, జనవరి 31న రాంచీలోని తన నివాసానికి రావాలని సోరెన్ ఇప్పటికే ఇడి అధికారులకు సందేశం పంపారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆయనను విచారించే అవకాశాలున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిణామాలతో సిఎం మిస్సింగ్ అంటూ బిజెపి విమర్శలు గుప్పిస్తోంది. సోరెన్ చిత్రంతో ఉన్న పోస్టర్‌ను ఎక్స్‌లో పోస్టు చేసి, ఆయన గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ.11వేల రివార్డు ప్రకటించింది. ముఖ్యమంత్రి సోరెన్ నుంచి స్పందన కోసం అందరిలాగే తానూ ఎదురుచూస్తున్నట్లు జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ వెల్లడించారు.' చట్టానికి ఎవరూ అతీతులు కాదని నేను చెప్తూనే ఉన్నాను. రాజ్యాంగం పరిధిలోనే మనమంతా పనిచేయాలి. రాజకీయంగా ఉన్న విభేధాలతో నాకు సంబంధం లేదు. ఎట్టిపరిస్థితుల్లో శాంతిభద్రతలకు మాత్రం విఘాతం కలగకూడదు' అని గవర్నర్ పేర్కొన్నారు. నివాసానికి రాగానే సోరెన్‌ను సొంతపార్టీ ఎమ్మెల్యేలు చుట్టుముట్టారు. అంతేకాఇకుండా ఒక వేళ సోరెన్ అరెస్టు అయినపక్షంలో ఆయన భార్య కల్పనా సోరెన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నది యోచనగా ఉంది. ఇందుకోసమే నివాసంలో మొత్తం ఎమ్మెల్యేలందరితోను సమావేశం అయిన సోరెన్ గవర్నర్ అపాయింట్‌మెంట్‌ను కూడా కోరినట్లు సమావేశం. అరెస్టు అవడం ఖాయం అన్న సమాచారం నిర్ధారణకు వస్తే వెనువెంటనే కల్పనాసోరెన్‌ను సీఎంను చేసేవిధంగా జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు పథకరచన చేసారు.

# హెటిరో భూముల లీజు రద్దు

>> ప్రభుత్వం ఈ భూమిని నిబంధనలకు విరుద్ధంగా హెటిరోకు లీజుకిచ్చింది. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి ట్రస్టీగా ఉన్న సాయిసింధు ఫౌండేషన్‌కు ఎన్నికలకు ముందు రహస్యంగా జీవోజారీ చేసి ఈ భూమిని లీజుకిచ్చారు. హైకోర్టు ఆదేశాలను కూడా పెడచెవినపెట్టడంతో కాంగ్రెస్ సర్కార్ దీనిపై దృష్టిసారించింది. 2014 సెప్టెంబర్‌లో సాయిసింధు ఫౌండేషన్‌ను పార్థసారథిరెడ్డి నెలకొల్పారు. చారిటబుల్ ట్రస్టుద్వారా కాన్సర్ ఆస్పత్రిని నిర్మించేందుకు భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 1989లో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి లీజుకిచ్చినట్లుగానే కేటాయించాలని కోరారు. అప్పటికే ఈ భూమిని వేలం వేయాలని టీఎస్ఐఐసీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇజ్జత్‌గనర్లఓ కాకుండా ఖానామెట్‌లో సర్వేనెంబర్లు 41లో 15 ఎకరాలను కేటాయించాలని సీసీఎల్ఏకు సీఎసన లేఖ రాశారు. దీంతో ఈ భూమిపై శేరిలింగంపల్లి తహశీల్దార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఈ భూమి విలువైందని, బహిరంగ మార్కెట్‌లో రూ. 505కోట్లు వస్తాయని బదులిచ్చారు. రాజేంద్రనగర్ ఆర్డీవో కూడా వద్దని చెప్పారు. అయినా ప్రభుత్వం జీవో 571ద్వారా లీజుకు ఉత్తర్వులిచ్చింది. ఉత్తర్వులను 2015లో సవరించి జీవో 218 విడుదల చేసింది. 10శాతం ఏడాది లీజుగా వసూలు చేయాలని పేర్కొంది. గత ప్రభుత్వం లీజుల పేరుతో., జీవో 59 పేరుతో చేసిన క్రమబద్ధీకరణలపై రేవంత్‌రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. దీంతో సదరు ఫైళ్లను పున:పరిశీలిస్తున్నారు. శాటిలైట్ చిత్రాలు, మ్యాపులతో పరిశీలించగా అవన్నీ అక్రమమని తేలడంతో వాటిని రద్దు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హెటిరోకు కేటాయించిన భూమి లీజును రద్దు చేసింది.

## అధికారికంగా ప్రజాగాయకుడు గద్దర్ జయంతి వేడుకలు: మంత్రి జూపల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** ఉద్యమకారుడిగా,మహా విప్లవ కవిగా తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల కోసం త్యాగం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసిందని తెలిపారు. బుధవారం రవీంద్ర భారతిలో గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



బీహార్‌లో మంగళవారం జరిగిన భారత్ న్యాయ్ యాత్రలో స్థానిక రైతులతో రాహుల్

# ఇక బిజెపితోనే మా పోరు

>> నిలబెట్టుకోవడానికి మోది ప్రయత్నం చేస్తున్నారు. కాగా రాజకీయ కుట్రలతో ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీ ప్రమాణస్వీకరా కుట్రను అడ్డుకున్నది బిఆర్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కెసిఆర్ దొడ్లో చెప్పులు మోసేవారితో కోదండరామ్‌రెడ్డి పోల్చడం తగదని ఆయన అన్నారు. కోదండరామ్‌కు ఎవరో తెలియదా వారు ఆయన గురించి విమర్శలు చేయడం చెడుగా మాట్లాడటం కెటిఆర్ హరీష్‌రావు బిఆర్ఎస్ నాయకుల భావదారిద్ర్యంకు నిదర్శనం అని అ న్నారు. ప్రజాసమస్యలపై మాట్లాడేందుకు ఎమ్మెల్యేలులు ఎవరు వచ్చినా కలిసి మాట్లాడుతాను ఎన్నికల్లో ఇచ్చిన హామిలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తాం. ఇరిగేషన్‌పై అసెంబ్లీ సమావేశంలో శ్వేతపత్రం విడుదల చేస్తాం అని చెప్పారు. విజిలెన్స్ విచారణ కాళేశ్వరంపై మొదలైందని తెలిపారు.జుడిష్యల్ విచారణ కోసం లేఖ రాశామని అది మొదలయ్యేవరకు విజిలెన్స్ తనిఖీలు కూడా జరుగుతాయని ఆయన తెలిపారు. గద్దర్ జయంతిని వర్ధంతిని అధికారికంగా జరుపుతామని ఆయన తెలిపారు.

# వార్షిక రుణ లక్ష్యం రూ. 2.80లక్షల కోట్లు

>> చేయడంపట్ల నాబార్డును అభినందించారు. సకాలంలో రైతులకు రుణాలందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఇచ్చే రుణాలపట్ల బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ ఎగుమతులు, డెయిరీ, మౌలిక వసతుల కల్పన, గ్రామీణ గోడౌన్ల నిర్మాణం, గ్రామీణ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను ప్రోత్సహించడంలో నాబార్డు ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మినుము సాగు ప్రోత్సహించే విధానాలతోపాటు, రాష్ట్రం పంటల వైవిద్యీకరణను ఆయన ప్రస్తావించి వాటి ఆవశ్యకతను వెల్లడించారు.మంగళవారం నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు) తెలంగాణ రాష్ట్ర క్రెడిట్ సెమినార్‌ను వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేట్ ఫోకస్ పేపర్ 2024 25ను విడుదల చేశారు. 2024 25 వార్షిక ఏడాదికిగానూ నాబార్డు రుణ లక్ష్యం రూ. 2,80,000కోట్లుగా నిర్దేశించినట్లు నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల వెల్లడించారు. ఈ మేరకు ఆయా మొత్తం రుణ లక్ష్యం చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , ఇతర రంగాలకు రుణాలను అందించేందుకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఈ స్టేట్ పేపర్ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ఉపయుక్తమవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి చర్యలు తీసుకుందని వెల్లడించారు. కోహెడలో పండ్ల మార్కెట్ విస్తరణ, అభివృద్ధిలో నాబార్డు పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు వేదికల బలోపేతంతో రైతుల అభ్యున్నతికి చర్యలు తీసుకున్నామని చెప్పఆరు. పంటల బీమా వంటి రైతు సంక్షేమ చర్యల్లో ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ దేభాశిష్ మిత్ర, ఆర్బీఐ డీజీఎం కె రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపీ, ఎం హరిత, చిట్టెం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.11.37, హస్త రా.1.07
వ.ఉ.7.33-9.21
దు.మ.12.06-12.51, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.40-10.15
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా. అవసరాలకు డబ్బు అందుతుంది. ధనలాభం.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో మార్పులు వుంటాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం :** విలువైన వస్తువులు, వస్త్రాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**సింహం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**తుల :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. అనుకోని ప్రయాణాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభాలు పొందుతారు.

**ధనుస్సు :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం :** పెద్దల ప్రోత్సాహం లభిస్తుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దైవదర్శనం.

**కుంభం :** పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధిపొందుతారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రమాణానికి బ్రేక్

>> వీలు కల్పించాలని మండలి కార్యదర్శికి లిఖిత పూర్వకంగా రాశామని కోదండరాం తెలిపారు. అనంతరం గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోగ్యం బాగోలేక ఈనెల 25 నుంచి అందుబాటులో లేనని తెలిపారు. ఈనెల 31వ తేదీన కొత్తగా ఎంపికైన నలుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పెట్టుకుంటామని సుఖేందర్ పేర్కొన్నారు. ఈలోపే హైకోర్టులో బిఆర్ఎస్ ప్రతినిధుల తరపున లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు కావడంతో విచారణ జరిగి ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేస్తూ స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణ వచ్చే నెల ఫిబ్రవరి 8వ తేదీ వరకు వాయిదా వేయడంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది.

2023 జూలై 31న దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ లుగా సిఫారసు చేస్తూ గత ప్రభుత్వం గవర్నర్‌కు సిఫారసు చేసింది. అయితే 2023 సెప్టెంబర్ 25న ఈ ఇద్దరి పేర్లను ఆమె తిరస్కరించారు. నిబంధనల మేరకు వీరిద్దరి పేర్లను ఆమోదించలేమని గవర్నర్ అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. గవర్నర్ నిర్ణయాన్ని శ్రవణ్,సత్యనారాయణలు సవాల్ చేస్తూ హైకోర్టులో పిటీషన్ వేశారు. ఈ కేసు విచారణలో ఉండగానే కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటా ఎమ్మెల్సీ లుగా ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీ ఖాన్‌ను ఎంపిక చేసింది. ఈ ప్రతిపాదనలను గవర్నర్ ఆమోదించారు. మంగళవారంనాడు జరిగిన హైకోర్టు విచారణలో గత ప్రభుత్వ హయాంలో మంత్రి మండలి చేసిన తీర్మానాన్ని కొత్త ప్రభుత్వం రద్దు చేసిందని గవర్నర్ కార్యదర్శి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం... స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 8వ తేదీకి వాయిదా వేసింది.

## కాంగ్రెస్ నేతల దాడులపై డిజిపికి బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి30:** రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న దాడులపై బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలని డిజిపి రవిగుప్తాను కోరారు. ఈ మేరకు మంగళవారం డిజిపిని కలిసి ఫిర్యాదు చేశారు. పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడాన్ని తక్షణమే అడ్డుకోవాలని డిజిపిని బిఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. హుజూర్‌నగర్,మానకొండూర్,భూపాలపల్లి,కొల్లాపూర్ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులను,జరిగిన హత్యలను డిజిపి దృష్టికి బిఆర్ఎస్ నాయకుల బృందం తీసుకెళ్లింది. మంత్రి కోమటిరెడ్డి సమక్షంలో భువనగిరి జెడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు,పోలీసులు జరిపిన దాడిని కూడా డిజిపికి వివరించారు. డిజిపిని కలిసిన వారిలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ తదితరులు ఉన్నారు.

### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే..

# వికారాబాద్ రాడార్ సెంటర్ నిర్మాణానికి అనుమతి

### హానికలగదని నిర్ధారణకు వచ్చాకే చివరి అనుమతులిచ్చాం

### కేంద్ర ప్రభుత్వ అంశంపై రాజకీయం తగదు: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వికారాబాద్‌లో రాడార్ సెంటర్ నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాడార్ సెంటర్ ఏర్పాటుతో పర్యావరణానికి ఎలాంటి హాని కలుగదని పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే కాంగ్రెస్ ప్రభుత్వంలో చివరి అనుమతులు మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మంత్రి కొండా తెలంగాణ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాడార్ సెంటర్ కోసం 2010లో భారత నావికాదళం ఉమ్మడి ఏపీ ప్రభుత్వంతో సంప్రదింపులు చేపట్టిందనీ, 14 యేళ్ల ఈ ప్రక్రియ కొన సాగింద న్నారు. 2014 ఆగస్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం భూముల బదలాయిం పులకు సంబంధించి డిమాండ్ నోట్‌ను నేవీకి పంపించి 2017లో పెరిగిన వేజెస్‌కు అనుగుణంగా పెంచాలనడంతో పాటు ప్లాంటేషన్‌కు సంబంధించి స్థల మార్పును సూచిస్తూ మరోసారి ఉత్తరం రాశారని తెలిపారు. అనేక సంప్రదింపుల అనంతరం 2017 డిసెంబర్ 19న జీవో నం.44 ద్వారా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అటవీ భూములను నేవీకి బదిలీ చేసిందని మంత్రి స్పష్టం చేశారు. రాడార్ సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదనీ, ఇది దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయమన్నారు. ఈ విషయంపై కొందరు కావాలని రాజకీయం చేస్తున్నారనీ, రాడార్ సెంటర్ ఏర్పాటు వల్ల జంతువులు, మనుషుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. రేడియేషన్‌తో క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని చెప్పారు. రాడార్ ప్రాజెక్టు వల్ల ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదనీ, గ్రామాలు ఖాళీ చేయాల్సిన అవసరం అంతకంటే లేదన్నారు. హైకోర్టు ఈ ప్రాజెక్టుపై నమోదైన పిటిషన్‌పై స్టే ఎత్తివేసినందున ఈ ప్రాజెక్టు ఏర్పాటులో ఎలాంటి అవాంతరాలు లేవని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.



లంగర్‌హౌస్‌లో బాపుఘాట్ వద్ద నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఇతర ప్రముఖులు

### జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా

# మహాత్ముడికి సిఎం ఘన నివాళులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 30, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు లంగర్‌హౌస్ బాపుఘాట్‌లో ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, పిసిసి మాజీ అధ్యక్షుడు హనుమంతరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవిగుప్తా గాంధీజీ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు, పాఠశాలల చిన్నారులు పూల మాలలతో గాంధీకి నివాళులర్పించారు.

# హైదరాబాద్‌లో 53 మంది ఇన్‌స్పెక్టర్ల బదలీ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలో భారీగా ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆదేశా లు జారీ చేశారు. మొత్తం 53 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ కాగా 30 పోలీసు స్టేషన్లకు కొత్త అధికారులు నియమితులయ్యారు. సిటీ పోలీసు కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేబట్టిన తరువాత ఇంత మంది అధికారులు బదిలీ కావడం ఇదే తొలిసారి. బదిలీ అయిన వారిలో శాంతి భద్రతలతో పాటు స్పెషల్ బ్రాంచి, సిసిఎస్, ట్రా ఫిక్, టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైం తదితర విభాగాలకు చెందిన వారు వున్నారు. 53 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేయడంతో పాటు కొందరిని పలు విభాగాలకు అటాచ్ చే స్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా త్వరలో మరికొందరు అధికారులు కూడా బదిలీ కానున్నారని తెలిసింది.

# ఎపి సిబిసిఐడి పేరిట ఐటి సంస్థపై గ్యాంగ్ దాడి

### సంస్థ డైరెక్టర్‌ను కిడ్నాప్‌చేసి డబ్బు వసూలు

### సంస్థ మాజీ ఉద్యోగితో కలిసి ఎపి ఎస్ఐ, అడ్వకేట్ పథకం

### 8 మంది నిందితుల అరెస్టు.. పరారీలో ఎపి ఎస్ఐ



వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 30, ప్రభాతవార్త:** సిబిసిఐడి ఆధికారుల పేరుతో గచ్చిబౌలిలోని ఓ ఐటి సంస్థపై దాడిచేసిన ఓ గ్యాంగ్ ఏకంగా 71.80లక్షల రూపాయలను కొల్లగొట్టారు. రూ. 2.5 కోట్లకు బేరం కుదుర్చుకోగా మిగిలిన డబ్బు కోసం సంస్థ ఐటి సంస్థ డైరెక్టర్, ఉద్యోగులను కిడ్నాప్ చేశారు. మరో 2.5లక్షల రూపాయలను వారి వద్ద నుంచి గుంజి చివరికి ఐటి సంస్థ డైరెక్టర్‌ను ఓ హోటల్‌లో వదిలిపెట్టి పరారయ్యారు. రోజంతా సినీఫక్కీలో ఈ హైడ్రామా కొనసాగగా, చివరికి ఐటి సంస్థ డైరెక్టర్ పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టిన రాయదుర్గం పోలీసులకు విస్తుపోయే విషయాలు వెల్లడ య్యాయి. ఐటి సంస్థలో పనిచేసిన మాజీ ఉద్యోగితో కలిసి ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ఓ ఎస్ఐ, అడ్వ కేట్‌లు ఈ చోరీకి పథకం వేసినట్లు గుర్తించారు. ఈ కిడ్నాప్, చోరీకి పాల్పడిన గ్యాంగ్‌లోని 8 మందిని పోలీసులు అరెస్టు చేయగా, ఆంధ్రప్రదేశ్ ఎస్ఐతోపాటు మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ కేసుకు సంబం ధించిన వివరాలను మాదాపూర్ డిసిపి వినీత్ మంగళవారం వెల్లడించారు. గచ్చిబౌలిలోని డైమాండ్ హిల్స్‌లో అజాఆడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మూడేళ్లుగా కార్యకలాపాలు కొనసాగిస్తుంది. 40 మంది ఉద్యోగులు పనిచేస్తున్న ఈ సంస్థ యుఎస్ క్లయింట్స్‌కు ఐటి రిక్రూటింగ్, ఐటి సపోర్ట్ సేవలను అందిస్తుంది. ఈ సంస్థలో షేక్‌పేట్ ఒయు కాలనీలో ఉండే అక్కెర రంజిత్ కుమార్(47) మేనేజర్‌గా పనిచేసేవాడు. తనకు వేతనం పెంచలేదని, ప్రమోషన్ ఇవ్వలేదని సంస్థ యజమాన్యంతో విభేదించి ఉద్యోగం మానివేశాడు. ఆజా ఆడ్స్ యజమానులపై ప్రతీకారం తీర్చుకోవాలని రంజిత్‌కుమార్ కడప జిల్లా మైదుకూర్‌కు చెందిన అడ్వకేట్ పోలిమేర మహీంద్రకుమార్(38)కు విషయం చెప్పాడు. దాంతో ఆయన ఈ విషయాన్ని కర్నూలు డిఐజీ ఆఫీసులో ఎస్ఐగా పనిచేస్తున్న సృజన్‌కు విషయం చెప్పాడు. ఈ ముగ్గురు కలిసి ఆజాఆడ్స్‌లో నకిలీ సిఐడి అధికారుల పేరుతో దాడి నిర్వహించాలని పథకం వేశారు. అందులో భాగంగానే ఆజాఆడ్స్ ఉద్యోగాలు ఇవ్వడంలేదని తమకు ఫిర్యాదు వచ్చిందని రైడ్ చేయాలని నిర్ణయించారు. ఎస్ఐ సృజన్ తనకు పరిచయం ఉన్న కడప జిల్లా చిన్నచౌక్‌కు చెందిన షేక్‌మహ్మద్ అబ్దుల్ ఖాదిర్(33)ను మహేంద్రకు పరిచయం చేశాడు. అతడు రూ. 15లక్షలకు ఒప్పందం చేసుకున్నారు. తనకు ఉన్న పరిజ్ఞానంతో సృజన్ ఐడి కార్డును పోలిఉండేలా సిఐడి సైబర్ ఎక్స్‌పర్ట్ ఆధికారిగా నకిలీ కార్డును సృష్టించారు. ఖాదిర్ సహాయకుడిగా మహీంద్రకు ఓ నకిలీ కార్డును తయారు చేశారు. వీరితో పాటు రంజిత్ స్నేహితుడు, కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉండే విజయ్‌శేఖర్(32), మహీంద్ర స్నేహితుడు, మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఉండే బలిగ రాహుల్(33), ఇదే ప్రాంతానికి చెందిన రాహుల్ స్నేహితుడు దాడిబోయిన ఉబ్బక్రిష్ణ(40), కర్నూలుకు చెందిన పొన్నోలు సందీప్‌కుమార్(31), అయ్యప్ప సొసైటీలోనే నివాసం ఉంటున్న భూపతిరాజు రఘురాజు(33), కూకట్‌పల్లికి చెందిన రాజాలతో కలిసి ఓ గ్యాంగ్‌ను ఏర్పాటు చేశారు.

వీరందరికి సిబి సిఐడీ ఇన్స్‌పెక్టర్, కానిస్టేబుల్ అంటూ నకిలీ ఐడి కార్డులను సృష్టించారు. అనంతరం ఈనెల 26వ తేదీన అర్ధరాత్రి 1.30కు ఆజా ఆడ్స్ మీద దాడి చేశారు. యుఎస్ క్లయింట్ నుంచి మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్‌కు ఆజా ఆడ్స్ మీద పిర్యాదు వచ్చిందని, తాము ఆంధ్రప్రదేశ్ సిబి సిఐడీ నుంచి వచ్చామని, కార్యాలయంలో తనిఖీలు చేయాలని హడావిడీ చేశారు. ఈమేరకు సంస్థ డైరెక్టర్ దర్శన్ సుగుణాకర్ శెట్టిని పిలిచిన అబ్దుల్ ఖాదిర్ ఏదో ఒకటి సెటిల్ చేసుకోవాలని సూచించాడు. అందుకు సుగుణాకర్‌శెట్టి సరే అని చెప్పడంతో 10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరికి 2.3కోట్ల రూపాయలకు ఫైనల్ చేసుకోగా, అప్పటికప్పుడు సుగుణాకర్ శెట్టితో పాటు ఇతర ఉద్యోగులు, సంస్థ బ్యాంకు ఖాతాల నుంచి 71.80లక్షలను పలు అకౌంట్లకు ట్రాన్స్ ఫర్ చేయించుకున్నారు. మిగిలిన డబ్బు లేదని సుగుణాకర్ చెప్పడంతో సంస్థకు చెందిన దర్శన్, హరిప్రసాద్, చేతన్‌లను అక్కడి నుంచి కిడ్నాప్ చేసి మాదాపూర్‌లోని ఓ హోటల్‌కు తీసుకువెళ్లారు. అక్కడ ఉద్యోగులను ఓ గదిలో బంధించి వారి ఏటిఎం కార్డులను తీసుకొని వాటి ద్వారా మరో 2.5లక్షలను డ్రా చేయడంతోపాటు 10 లక్షలను ఇతర అకౌంట్లకు ట్రాన్స్ ఫర్ చేయించుకున్నారు. మిగిలిన డబ్బు కోసం డైరెక్టర్లపై ఒత్తిడి తీసుకు రాగా, వారు స్పందించక పోవడంతో ఉద్యోగులను అక్కడే వదిలేసిన గ్యాంగ్ పారిపోయింది. రోజంతా ఈ తతంగం జరగడం, వచ్చిన వారిమీద అనుమానం వచ్చిన సుగుణాకర్‌శెట్టి ఈ నెల 27న రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. మహీంద్రకుమార్‌తో పాటు పాలుపంచుకున్న అబ్దుల్‌ఖాదిర్, విజయ్ శేఖర్, మాజీ ఉద్యోగి రంజిత్‌కుమార్, రాహుల్, సుబ్బకృష్ణ, సందీప్‌కుమార్, రఘురాజును అరెస్టు చేశారు.


**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 413 of 2023**
HDFC Bank Limited
AND
M/s. G S Process Engineers and Others
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s. G S Process Engineers,** Rep by its Proprietor, Mr. Ramesh Babu Gunji, Shop No. G-9, H. No. 22-230/3, Srija Residency, Usha Mullapudi Road, Beside Indian Bank ATM, Madhavi Nagar, Kukatpally, Hyderabad - 500072, Telangana State. ..Defendant No. 1
2. **Mr. Ramesh Babu Gunji,** S/o. Gunji Malkondaiah, Age: Major, Occ: Business, H. No. 2-22-231/B/9, Nagaratna Residency, Madhavi Nagar, Bhagyanagar Colony, Beside Indian Bank, Kukatpally, Hyderabad - 500072, Telangana State ...Defendant No. 2
3. **Mrs. Gunji Bharathi,** W/o. Gunji Ramesh Babu, Age: Major, Occ: Business, H. No. 2-22-231/B/9, Nagaratna Residency, Madhavi Nagar, Bhagyanagar Colony, Beside Indian Bank, Kukatpally, Hyderabad - 500072, Telangana State ...Defendant No. 3

Please take the summons in the above **O.A. No. 413 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 81,67,312.23 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha Telugu Daily"** news paper and posted the matter to **25-02-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **25.02.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of **12th day of January, 2024.**
(By order of the Tribunal)
**Asst Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**



**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 403 of 2023**
HDFC Bank Limited ...Applicant
AND
M/s. Trax E Services Pvt Ltd and Others ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s. Trax E Services Pvt Ltd.,** Rep by its Director Mrs. Karri Usha Reddy, Door No. 6-3-900/6/9, Flat No. 203 & 204, II nd Floor, Veeru Castle, Durganagar Colony, Panjagutta, Hyderabad - 500082, Telangana State. ...Defendant No. 1
2. **Mrs. Karri Usha Reddy,** W/o. Karri Vijay Bhasker Reddy, Age: 57 Years, Occ: Business, Flat No. 11112, Walnut Block, Indu Fortune Fields Gardenia, 13th Phase, Near Hitech City Railway Station, KPHB Colony, Hyderabad - 500085, Telangana State. **Also at: Karri Usha Reddy,** W/o. Karri Vijay Bhasker Reddy, Age: 57 Years, Occ: Business, Plot No. 15, Sunder Nagar Colony, Erragadda, Near ESI Hospital, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad - 500038, Telangana State. ...Defendant No. 2
3. **Mrs. Sunayana Reddy Dodla,** W/o. Anoop Reddy Polu, Age: 42 Years, Occ: Business, Plot No. 15, Sunder Nagar Colony, Erragadda, Near ESI Hospital, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad - 500038, Telangana State. ...Defendant No. 3
4. **Mrs. Sandhya Sahni,** W/o. Sanjeev Singh Sahni, Age: 60 Years, Occ: Business, Plot No. 15, Sunder Nagar Colony, Erragadda, Near ESI Hospital, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad - 500038, Telangana State. ...Defendant No. 4
5. **Mrs. Vasundhara Puttamreddy,** W/o. Late Puttamreddy Venkata Ramana Reddy, Age: Major, Occ: Business, Door No. 7-1-644/15, Sunder Nagar Colony, Erragadda, Near ESI Hospital, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad - 500038, Telangana State. ...Defendant No. 5, ...Defendants

Please take the summons in the above **O.A. No. 403 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 1,23,29,174.93 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha Telugu Daily"** news paper and posted the matter to **13-03-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **13.03.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of **25th January, 2024.**
(By order of the Tribunal)
**Asst Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**


# లేబర్ అడ్డాల్లో జోరుగా గంజాయి చాక్లెట్ల విక్రయం

### కోకాపేట్‌లో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు

### 3.6 కేజీల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**హైదరాబాద్ (నార్సింగి, గచ్చిబౌలి), జనవరి 30, ప్రభాతవార్త:** గంజాయి వ్యాపారులు తమ దందా పంథాను పూర్తిగా మార్చుకున్నారు. పాఠశాలలు, దినసరి కూలీల అడ్డాలే వారి వ్యాపా రానికి కేంద్రాలుగా మార్చు కున్నారు. ఇదే విధంగా కోకాపేట్‌లో గంజాయి చాక్లెట్లను కూలీలకు అమ్ము తున్నట్లు విశ్వసనీయంగా సమాచారం అందడంతో శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు దాడిచేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం... గండిపేట మండలం కోకాపేట్ రాంకీ కనస్ట్రక్షన్ వద్ద పని చేస్తు న్న కూలీలకు ఒడిశా కు చెందిన సోమ్యా రంజన్ కొంతకాలంగా గంజాయి చాక్లెట్లను అమ్ము తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వలపన్ని పట్టుకోగా అతడి వద్ద నుంచి 3.6. కిలోల గంజాయి చాక్లెట్ల పాకెట్లు పట్టుబడ్డాయి. పోలీసుల విచారణలో ఇతడు ఒరిస్సా రాష్ట్రం బాలేశ్వర్ జిల్లా కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి చాక్లెట్ల పాకెట్లు తీసుకు వచ్చి హైదరాబాద్ నగర శివారుల్లో విక్రయిస్తున్నట్లు అంగీకరిం చాడు. ఇతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

#### నానక్‌రాంగూడ పాన్‌షాప్‌పై దాడి.. 560 చాక్లెట్లు స్వాధీనం

నగరంలోని ఐటి కారిడార్ పరిధిలో గంజాయి మత్తు వెదజల్లుతుంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఐటి సెక్టార్ పరిధిలో విరివిగా గంజాయి సరఫరా, విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు పోలీసులు, టిఎస్ నాబ్ అధికారులు దాడులు చేసి గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకోగా, తాజాగా చాక్లెట్ల ముసుగులో గంజాయి విక్రయించడం సంచలనంగా మారింది. తాజాగా గచ్చిబౌలి పోలీసులు, టిఎస్ నాబ్ అధికారులు నానక్‌రాంగూడలో ఓ పాన్‌షాప్ మీద దాడిచేసి 560 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అసోం రాష్ట్రం మత్తిగురి ప్రాంతానికి చెందిన హిలాలుద్దీన్ మజుంబార్(29) గత రెండేళ్ల క్రితం నగరానికి వలస వచ్చాడు. నానక్‌రాంగూడలో నివాసం ఉంటూ స్థానికంగా ఉన్న పాన్‌షాప్‌లో పని చేస్తున్నాడు. గత సంవత్సరం క్రితం సొంతంగా నానక్‌రాంగూడ గ్రామంలో హిలాలుద్దీన్ పాన్‌షాప్ పేరుతో పాన్‌షాప్‌ను ప్రారంభించాడు. సమాచారం అందుకున్న టిఎస్ నాబ్ అధికారులు గచ్చిబౌలి పోలీసులతో కలిసి సోమవారం హిలాలుద్దీన్ పాన్‌షాప్ మీద దాడి చేసి 560 గంజాయి చాక్లెట్లు లభించాయి. వాటిని స్వాదీనం చేసుకున్న పోలీసులు నిందితుడి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




కోకాపేట్‌లోని ఓ వెంచర్‌లో దినసరి కూలీలకు గంజాయి చాక్లెట్లను విక్రయిస్తూ పట్టుబడిన సోమ్యా రంజన్

# శివబాలకృష్ణకు ఎనిమిది రోజుల కస్టడీ

### నేటి నుంచి విచారణకు ఎసిబికి అనుమతి



**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయి చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న హెచ్ఎండిఎ సస్పెండ్ అధికారి శివ బాలకృష్ణకు ఎనిమిది రోజుల కస్టడీ ఇస్తూ నాంపల్లి ఎసిబి కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. బుధవారం నుంచి శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు వీలు గా ఎసిబి అధికారులకు ఎసిబి కోర్టు అనుమతి ఇచ్చింది. గత బుధవారం నాడు ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో శివబాలకృష్ణను ఎసిబి అధికారులు అరెస్టు చేయ డం తెలిసిందే. ఈ సందర్భంగా వంద కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులను శివబాలకృష్ణ వద్ద ఎసిబి అధికారులు గుర్తించడం విదితమే. 99 లక్షల రూపాయల నగదుతో పాటు భారీగా బంగారు, వెండి, వజ్రాల నగలతో పాటు స్థిర, చరాస్తులను ఎసిబి అధికారులు గుర్తించి వాటిని జప్తు చేశారు. శివబాలకృష్ణను 22 గంటల పా టు విచారించగా ఆయన పెద్దగా సమాచారం ఇవ్వనందున పది రోజుల కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు కోర్టును కోరుతూ సోమవారం నాడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారించిన న్యాయమూర్తి నింది తుడిని ఎనిమిది రోజుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా శివబాలకృష్ణ కస్టడీ విచా రణకు ఎసిబి అధికారులు బంజారా హిల్స్‌లోని ఎసిబి హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాట్లు చేశారు. శివబాలకృష్ణ అక్రమాలపై పలువురు బాధితులు ఎసిబి డిజి ఆనంద్‌కు ఫిర్యాదు చేయడంతో వీటిపైనా ఎసిబి అధికారులు నిందితుడిని విచారించే వీలుంది. దీంతో పాటు అతని వద్ద వెలుగు చూసిన అక్రమాస్తులను, హెచ్ఎండిఎతో పాటు రెరాలో పనిచేసిన సమ యంలో ఆమోదం తెలిపిన ఫైళ్ల గురించి కూడా ఎసిబి అధికారులు శివబాలకృష్ణను విచారించే వీలుంది.

#### రెరా ఇన్‌చార్జి కార్యదర్శి శివబాలకృష్ణ సస్పెన్షన్

**హైదరాబాద్, జనవరి 30 ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టు అయిన హెచ్ఎండిఎ మాజీ డైరెక్టర్, రెరా ఇన్‌చార్జి కార్యదర్శి శివబాలకృష్ణను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రిన్సి పల్ సెక్రటరీ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో రిమాండ్ ఖైదిగా ఉన్నారు. ఇటీవల సోదాల్లో సుమారు 100కోట్ల మేర అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తించిన సంగతి తెలిసిందే. మరోవైపు అధికారులు శివ బాలకృష్ణకు సంబంధించిన బినామీలను గుర్తించే పనిలో ఉన్నారు. బాలకృష్ణ అక్రమ సంపాదన హెచ్ ఎండిఏ కేంద్రం గానే సాగిన అంశంపై ఏసిబి అధికారులు ఆరా తీస్తున్నారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-02-24) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PV97GOL5683332, 6025160, 6032445, 6041133, 6061980, 6124743, 6124374, 6132137, 6142938, 6158980, 6167028, 6177364, 6188485, 6247521, 6251458. ఆర్మూర్ జిఐ; PB56GOL5807793, 5925017, 6034764, 6061822, 6106979, 6157984, 6206437, 6217687. బాన్సువాడ కామరెడ్డీ జీఎల్; P55MSGL6164819. భద్రాచలం ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73GOL6032504, 6034094, 6083699, 6250834, 6249740, 6268406. భోధన్ నాందేడ్ మైన్ రోడ్ జీఎల్; P90HGOL5588750, 5801442, 5905847, 5945461, 5945175, 6041116, 6076264, 6072171, 6092271, 6093560, 6130693, 6178174, 6188076, 6209555. భోంగీర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; P93HSGL6200696, 6258336, 6256023, 6267066. భూపాలపల్లి జయశంకర్ స్టాచ్యూ జీఎల్; PZ34GOL5516242, 6033614, 6072246, 6208226. (16-02-24) గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; P4J7GOL5567366, 5875261, 5924758, 6073159, 6090689, 6143243, 6182591, 6177779, 6197494. గజ్వేల్ పీడ్చేడ్ జీఎల్; P99CGOL5720519, 6115581, 6122415, 6209757, 6227504, 6224617, 6241651, 6241574, 6242448. గోదావరిఖని కళ్యాణ్ నగర్ జీఎల్; P6W4GOL6073501, 6113022, 6192036, 6191257, 6268926. హాలియా దేవరకొండ మైన్ రోడ్ ; P96UGOL5317343, 5484167, 5785849, 6076084, 6090244, 6123188, 6140619, 6268509, 6265445. హుస్నాబాద్ అక్కన్నపెట్ చౌరాస్తా జీఎల్; P59MGOL6075872. (17-02-24) ఇబ్రాహింపట్నం; P19WGOL5844864, 6134234, 6178550, 6226070, 6256952, 6258302. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PZ29GOL6042929, 6165715, 6225239, 6267526. కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; P71MGOL5538057, 5549199, 5560219, 5650738, 5684475, 5705898, 5730179, 5755165, 5808987, 5863572, 5868179, 5915905, 6060536, 6083867, 6123093, 6131870, 6208898, 6224624, 6246837, 6265129. కామరెడ్డి జీఎల్; P86QGOL5484100, 5580290, 5635672, 5635098, 5644158, 5746856, 5809923, 5815308, 5817077, 5883371, 5996824, 6053836, 6059598, 6074367, 6093645, 6123834, 6140280, 6140442, 6159095, 6164889, 6169619, 6182303, 6199758, 6209542, 6219792, 6219552, 6229358, 6225761, 6251888, 6251294, 6260529, 6264826. కరీంనగర్ జీపీసీ టవర్స్ జీఎల్; P565GOL5464341, 6094941, 6101954, 6259033. ఖమ్మం జీఐ; PB54GOL5397795, 6024521, 6060335, 6093680, 6165029, 6182074, 6187574, 6265451. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; P546GOL6050715, 6092077, 6142198, 6151204, 6155840, 6183482. కిచ్చ బరేల్లి రోడ్ I; P41EGOL5547782, 5611896, 6053485. కొత్తగూడెం మధుర బస్తి జీఎల్; P7B6GOL6106234, 6181078, 6180896, 6206595, 6218530. (19-02-24): మహబూబాబాద్ టీఎల్; P89HGOL5591528. మంచిర్యాల హైదరాబాద్ రోడ్ I; P544GOL6041498, 6142345, 6219421, 6249353. మణుగూరు అశోక్ నగర్ జీఎల్; P21QGOL5744041, 6034164, 6043776, 6197544, 6267512. మెదక్ టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్ జీఎల్; P92HGOL5752296, 5821490. మిర్యాలగూడ; P7B7GOL4660002, 5455892, 5814190, 5943085, 6034367, 6066976, 6085070, 6081652, 6102446, 6126984, 6188271, 6207588, 6242461, 6265833. నాగర్‌కర్నూల్; P21DSGL6220291, 6229188, 6250013. నల్గొండ; P558SGL6123832, 6167502, 6197414. నర్సంపేట జయ శ్రీ థియేటర్ జీఎల్; P23DGOL6105329, 6190159, 6206696. నిర్మల్ గంగా కాంప్లెక్ జీఎల్; PU60GOL6081266, 6143773, 6211296, 6237190, 6267555. నిజామాబాద్ జీఎల్; PB94GOL6072546, 6108256, 6192597, 6226790, 6250040. నిజామాబాద్ వినాయక్ నగర్ జీఎల్; P561GOL6026534, 6100703, 6125591, 6147182, 6187220, 6215500. (20-02-24) పటన్‌చెరు; PY29GOL5816301, 6072598, 6181775, 6199737. పెద్దపల్లె సుభాష్ నగర్ కామన్ రోడ్ జీఎల్; PZ33GOL5628063, 5763743, 6023257, 6082249, 6133233. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; P91HGOL6034728, 6105591, 6178669, 6227210. షాద్‌నగర్ వెంకటేశ్వర కాలోనీ జీఎల్; P22DGOL5973848. సంగారెడ్డి; P4D3GOL6024424, 6024375, 6072329, 6083646, 6092749, 6101880, 6114238, 6131909, 6148746, 6226182. సతుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; P94HGOL5132507, 5844696, 5918816, 6141522, 6150781, 6182603, 6181509, 6206985, 6206660. (21-02-24) శంషాబాద్; PY30GOL6100960, 6107200, 6123629, 6139951, 6190738, 6219140, 6249314, 6266087. సిద్దిపేట్ మెదక్ రోడ్ జీఎల్; PU57GOL6082140, 6085272, 6122916, 6199743, 6248807, 6249878. వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PU55SGL6225212. వరంగల్ జీఎల్; P04IGOL5790601, 6023894, 6071977, 6249824. వరంగల్ జిఎల్ రెండు; PB55SGL6228382, 6249588, 6264816. వరంగల్ కేయూ క్రాస్‌రోడ్ జిఎల్; P592GOL6043235, 6042888, 6041890, 6054557, 6073947, 6082519, 6093775, 6121569, 6149765, 6158802, 6226395, 6227381, 6225684, 6250500, 6266530. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; P20QGOL6093581, 6241321.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.

-జి.ముర్రే

# మాటల్లోనే గాంధీయిజం!

'జనవరి ముప్పై సోదరా, జాతికి ముప్పైనాదిరా, కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా'.ఎంతో ఆవేదనతో అన్నాడు ఒకకవి. వాస్తవానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయే కాదు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులు ఎందరో మద్యపానాన్ని ఈ దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. కాంగ్రెస్‌పార్టీ కూడా ఎన్నో తీర్మానాలు చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలోనూ పెట్టింది. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలో మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే. ఆనాడు తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవికావు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది.ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోనని సిగ్గు, బిడియం ఉండేవి. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యం అమ్మకందారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. మద్యం సేవించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఎంతవరకు వెళ్లిందంటే చివరకు వివాహాది కార్యక్రమాల్లో భోజనానికి ముందు మద్యం సరఫరా చేయడం గౌరవంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వం కూడా ఆదాయం కోసం దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే రోజులు వచ్చాయి. గాంధీ వారసులమని చెప్పుకుంటున్నవారు పార్టీలు వేరైనా గాంధీ సిద్ధాంతాలు అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దలు యేటా క్రమం తప్పకుండా మహాత్ముని జయంతులు, వర్ధంతులు నిర్వహిస్తున్న పాలకులు మద్యనిషేధం విషయంలో మాత్రం అందుకు పూర్తిగా భిన్నమైనబాటలో నడుస్తున్నారు. మంగళవారంగాంధీ వర్ధంతినాడు రాష్ట్రపతి, ప్రధానమంత్రి మొదలు కేంద్ర పెద్దలెందరో, మరొకపక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర నేతలు గాంధీ సమాధివద్దకు చేరుకొని ఆయనకు నివాళ్లు అర్పించి ఆయన సిద్ధాంతాలతోపాటు ఆయన బాటలోనే నడుస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. దశలవారీగా ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. అసలు యేడాదియేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని చూస్తే మద్యం ఏస్థాయిలో వినియోగం అవుతుందో తెలుస్తుంది. ఏమిచేసి అయినా మద్యం ద్వారా ఎంత వీలైతే అంత,ఎలా వీలైతే అలా పెంచుకోవాలనే ధ్యేయమే విధానానికి అమలు చేసేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి ఇప్పటికీ బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణిపెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపు విధానం ఎవరి ఆలోచనేమో కానీ గ్రామాలకు గ్రామాలనే మద్యం మత్తులో ముంచుతున్నాయి. రికార్డుపరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకుండాపోతున్నది. కారుచౌకగా లభించే నాటుసారా, గుడంబా తయారీ కొన్నిప్రాంతాల్లో కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులగొట్టి కేసులు పెడుతున్నారు. అసలు అక్రమంగా మద్యం అమ్ముకునేవారికి కానీ, నాటుసారా తయారీదారులకు కానీ పోలీసు అధికారులన్నా భయభక్తులు లేకుండా పోయాయి.వారు పదిబట్టీలను పగులగొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి.చివరకు ఎలా వచ్చిందంటే ఈ అక్రమవ్యాపారులను ఎలాగూ నియంత్రించలేమని, కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్ లిక్కర్‌ను తయారుచేసి నాటుసారాతాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రంగుకలిపిన నాటుసారా, రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్ల కలిపి రంగుపొడి చల్లి సీసాలు నింపితే చీప్ లిక్కర్ తయారవుతుంది. తగిన పరిమాణంలో నీళ్ల కలవకపోయినా, వాడేరంగులు కాలంచెల్లినా,ఖాళీ సీసాలు సరిగ్గా శుభ్రం చేయకపోయినా కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్‌కాస్తా విషతుల్యంగా మారుతుంది. దీనికితోడు కిక్ బాగా ఎక్కించాలని కొందరు వ్యాపారులు రసాయనాలు పెస్టిసైడ్స్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. వ్యాపారులకు ఆదాయం తెచ్చిపెట్టే ఈచీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రస్థానంలో ఉన్నాయి.ఈ చీప్‌లిక్కర్ తాగిలక్షలాది మంది నిరుపేదలు అనేకరోగాల బారినపడి ఆస్పత్రిపాలవుతున్నారు.అందులో కొందరి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరికొన్ని తాగితాగి కృంగికృశించి మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో అసువులు బాస్తున్నారు. ఇంకొందరు కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులబారిన పడుతున్నారు. మొత్తంమీద అనేక రూపాల్లో మద్యం ప్రజాజీవనంపై దుష్ప్రభావం చూపుతున్నది.తాగుడు కారణంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు లాంటి నేరాలు ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. కొందరు మైనర్లు కూడా ఈ మత్తుకు అలవాటుపడుతున్నారు. యేడాదియేడాదికి మద్యం సేవించేవారి సంఖ్య పెరిగిపోతున్నది.మద్యం రక్కసిని మట్టుపెట్టడమే అసలైన ప్రజాసంక్షేమం అన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ఇలా మద్యాన్ని ఏరులాపారిస్తూ మరొకపక్క యేటా మహాత్ముని స్మరించుకుంటూ నిర్వహించుకుంటున్న ఆయన వర్ధంతులకు, జయంతులకు అర్థం ఉండదు.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



జి. ఇలియట్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

## ప్రజావాక్కు



### కరవు భత్యం మంజూరు చేయాలి

**కొత్తగా** కొలువు తీరిన కొత్తప్రభుత్వం ఇప్పటివరకు కరవు భత్యం మంజూరు చేయలేదు. కొలువు తీరగానే కరవు భత్యం ఇస్తామని చెప్పిన కొత్త ప్రభుత్వం కరవు భత్యం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు వల్లే తమ ప్రభుత్వం ఏర్పడిందని స్వయంగా సి.యం పలుసార్లు చెప్పడం జరిగింది. నూతన సంవత్సరం సంక్రాంతి కానుకగా డిఏ ప్రకటిస్తారనే ఆశలోఉద్యోగ,ఉపాధ్యాయులుఉన్నారు. కానీ ప్రకటించకపోవడం వల్ల నిరాశకు గురయ్యారు. ఇప్పటికే నాలుగు డి.యేలు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రి త్వరగా నిర్ణయం తీసుకుని పెండింగ్‌లో ఉన్న అన్ని డి.ఏలను ఒకేసారి మంజూరు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాలసైరెన్సంరోద, చాలాప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించు కోవడంలేదు.శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### అతిక్రమిస్తున్న రూల్స్

**ట్రాఫిక్** రూల్స్ బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలామంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసి చేతులు దులపేసుకుంటున్నారు. మరలా పాపం జనాలు అవి ఏదో కష్టంకుఓర్చి అలవాటు చేసుకుంటే ఎవరో మంత్రివర్యులు వస్తున్నారో ఇంకా ఎవరో పెద్ద మనుషులు వస్తున్నారో అని సడెన్‌గా రూల్స్ మార్చేస్తున్నారు. ఇక వాహనాలు నడుపువారు ఎక్కడ వరకు వెళ్లి చుట్టూ తిరిగి గమ్యం చేరుకోవాలో తెలియడం లేదు. ఈ అవకతవకలపై దృష్టి పెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### వలంటీర్లు పార్టీ కార్యకర్తలా?

**అవును** వలంటీర్లు పార్టీ కార్యర్తలే. రాష్ట్రంలో ప్రతిఒక్కరికి తెలిసిన విషయమేఇది. నాడుప్రభుత్వం వలంటీర్లను నియమించిన వేళఅంబటిరాంబాబు, విజయ్‌సాయి రెడ్డిలతోపాటు మిగతా వైసిపి పెద్దలు ఎందరో బహిరంగంగా అదే మాట అన్నారు. మరి నేడు సాక్షాత్తు ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఒక బహిరంగ సభలో వలంటీర్లు తమ కార్యకర్తలేనని అంగీకరించారు. ప్రభుత్వ ఖజానా నుండి ప్రజల సొమ్మును కార్యకర్తలైన వలంటీర్లకు యేటా 1500 కోట్ల రూపాయలు వేతనంగా ఇచ్చి పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. ప్రజలకు సేవచేయడానికి వలంటర్లీలను నియమిస్తేవాళ్లు చేసిందేమీ లేదు. 50శాతం పైగా వలంటీర్లు స్వగ్రామాలలో లేరు. పట్టణాలకు చదువుల నిమిత్తంవెళ్లిపోతున్నారు. ఏదో మొక్కుబడిగా ప్రతినెల ఒకటో తారీఖున ఇచ్చే పింఛన్లు పంపిణీ మాత్రమేకనబడుతుంటారు.అర్హులకు పింఛన్లుఅందేది తక్కువ. అర్హులుకాని వారికే ఎక్కువ.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళంజిల్లా

### విద్యార్థులకు మోడీ సూత్రాలు

**ప్రధాని మోడీ** నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. పరీక్షల ముందు విద్యార్థులలో ఒత్తిడిని, భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని 2018లో ఈ కార్యక్రమం ప్రారంభించారు.జనవరి 29న నిర్వహించిన ఈపరీక్షా పే చర్చ 7వఎడిషన్‌ను 2.26కోట్లమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వీక్షించారు. పోటీ సవాళ్లు జీవితంలో ప్రేరణగా నిలుస్తాయని,మీరుమీతోనే పోటీపడాలని ప్రధాని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక బృహత్తర బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులతో పోల్చవద్దని, పిల్లల రిపోర్టు కార్డు విజిటింగ్ కార్డుగా చూడొద్దని సూచించారు.

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయండి

**ఎపిలో** ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.అహోబిలం, శ్రీశైలం,మహానంది,యాగంటి, బనగానపల్లె, రవ్వలకొండ, నవనందిక్షేత్రాలు, మంత్రాలయం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. బెలున్‌గుహలు ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. వీటిని చూడడానికి తెలంగాణా నుంచి దేశంలో ఎన్నో ప్రాంతాల నుంచి భక్తులు పర్యాటకులు వస్తుంటారు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మాల్దీవ్,మణిపూర్ సమస్యల పరిష్కారం అవసరం

**పర్యాటకులకు మాల్దీవులపై ఆసక్తి కలిగే విధంగా రెండు దేశాలు చర్యలు చేపడితే వెనుకటి స్నేహవాతావరణం పునరుద్ధరించబడుతుంది.ఆబాధ్యత రెండు దేశాలు తీసుకుంటేనే పురోగతి సాధించడం సాధ్యపడుతుంది.మాల్దీవులమీద అరబ్‌దేశాల ప్రభావం పడుతున్నది.దౌత్యపరంగా ఆప్రభావాన్ని తగ్గించేచర్యలు మనదేశం తలపెట్టాలి.ఆర్థికంగా,రక్షణపరంగా మాల్దీవు ప్రభుత్వానికి భారతదేశం వెన్నంటి ఉంటుందన్న స్పష్టమైన అవగాహన ఆ దీవులవాసులకూ ప్రభుత్వానికి రావాలి.శ్రీలంకలాంటి దేశాలుకూడా చైనాకు దగ్గరపడటం భవిష్యత్తులో మనకు హానికరం.విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు ఈ పరిణామాల దృష్ట్యా అవసరమేమో అన్న విషయం విదేశాంగ నిపుణులు ఆలోచించి సత్వర నిర్ణయాలకు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి.**



రావులపాటి సీతారాంరావు

సార్వత్రిక ఎన్నికల ముందు భారత ప్రభుత్వాన్ని రెండు సమస్యలు ఇబ్బంది పెడుతున్న సూచనలు కనపడుతున్నాయి. ఒకటి మాల్దీవ్ సమస్య.విదేశాంగశాఖ పరిధిలోది. రెండవది మణిపూర్‌ను అంతర్గత సమస్యగా భావించవచ్చు. మొదట మణిపూర్‌ను పూర్తి అవగాహనతో విశ్లేషిస్తేనే సమస్య పూర్వాపరాలు క్షుణ్ణంగా అర్థంచేసుకోవచ్చు. దాదాపు ఎనిమిది నెలల కిందట మణిపూర్‌లో రెండు జాతుల మధ్యఎడతెగని గొడవలు, తీవ్ర పరిస్థితులు ఉద్రిక్తతలకు దారితీసాయి. లోయ ప్రాంతాలలో ఉండే మొయితీ జాతికి, కొండల్లో ఉండే కుకీ-జో జాతికి ఎన్నాళ్ల నుంచో ఉన్న శతృత్వాలు శృతిమించి, ఒకరినొకరు ద్వేషించుకోవడమే కాకుండా, భీకర పోట్లాటలకు దిగే పరిస్థితులు కూడా ఏర్పడడం తెలిసిన విషయమే! ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతం వారిని వెళ్లగొట్టడం నిత్యకృత్యంగా మారిపోవడంతో వలసలు ఎక్కువై ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టాయి. ఎవరి ప్రాంతంలోకివారు వెళ్లిపోలేని పరిస్థితి రోజురోజుకూ ఎక్కువయింది. పిల్లల చదువు కుంటుపడింది. అనారోగ్య పరిస్థితులు పెచ్చరిల్లాయి. రాష్ట్ర ప్రభుత్వపు అధికారం కుకీ-జో వారు నివసించే కొండ ప్రాంతాలలో చెల్లని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌కు కేవలం ఒక జాతికి సంబంధించిన వాడిగానే ముద్రపడటం వలన పరిపాలనలో నిమిత్తమాత్రుడయ్యాడు. అసెంబ్లీ సమస్యను పరిష్కరించే స్థితిలో లేదు. చివరకు మీడియా, ప్రాంతాల ప్రజలు కూడా జాతుల వారీగానే విభజింపబడటమే కాకుండా ఆలోచనా విధానం కూడా ఆ విధంగానే మారటంతో సమన్వయం కొరవడింది. ఆర్మీ-పారా మిలిటరీ దళాలను కూడా ఆ కోణంలో నుంచే చూడటం ప్రభుత్వాలకూ, ప్రజలకూ అలవడింది. ఆర్టికల్ 355ను వాడకుండా శాంతిభద్రతల సమస్యగానే పరిగణించి కేంద్ర ప్రభుత్వం పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్నది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మణిపూర్ సందర్శన తర్వాత కూడా రెండు జాతుల మధ్య సమస్యలు సమసిపోలేదు.మొరెహో పట్టణంలో హింసాకాండ తర్వాత హోంశాఖకు సంబంధించిన అధికారులు కొందరు అక్కడి ఎం.ఎల్.ఏలు సంఘటిత చర్యలు తలపెడతాం అనటంతో ఈపట్టణ ప్రాంతాలను సందర్శించారు. రెండుజాతులూ పోలీసు వారి ఆయుధాలను వశపర్చుకొని 'డిఫెన్స్ స్క్వాడ్స్'లా పనిచేస్తున్నాయి.ఆవిధంగా ప్రభుత్వాలను లెక్కచేయకుండా మరింత శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండటంతో సామాన్య జనానికి భద్రత, రక్షణ కరవైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం జరుగుతున్న అలజడిని మైనమార్ గొడవ వల్ల వచ్చిన చిన్ తెగకు సంబంధించిన కాందిశీకులపై నెట్టివేసి మరో సమస్యకు దారితీసారు. ఫ్రీ మూమెంట్ రిజైమ్ బార్డర్స్‌లో ఉండటంవల్ల వాణిజ్యపరంగా మణిపూర్‌కు ఉన్న ఆర్థికసౌకర్యాలు కూడా తగ్గే సూచనలు కనపడటమే కాకుండా ఎఫ్.ఆర్.ఎమ్ అరికట్టాలనే ఆలోచన కూడా కేంద్రానికి వస్తుండవచ్చు. ఒక విధంగా డ్రగ్ ట్రాఫికింగ్ నియంత్రించే అవకాశం దీనివల్ల లభిస్తుంది కానీ స్వేచ్ఛగా రెండు దేశాల బార్డర్స్‌లోని ప్రజల మధ్య వాణిజ్యం దెబ్బతినే ఆస్కారమే ఎక్కువగా కనపడుతున్నది. రాహుల్ గాంధీ మణిపూర్‌లో జోడోయాత్ర శాంతికోసం తలపెట్టడం రాజకీయంగా మరో సమస్యను లేవనెత్తింది.దానిని దమనకాండతో ప్రభుత్వం ఎదుర్కోవాలని ప్రయత్నించాలనుకోవడం పౌరులకు దేశంలోఎక్కడైనా తిరుగుతూ పార్టీ విధా



నాలను తెలియపర్చే హక్కునూ, పౌరుల స్వాతంత్ర్యాన్ని నియంత్రించినట్లే అవుతుంది. మణిపూర్ సమస్య ముందే చెప్పినట్లు ప్రభుత్వానికి జటిలమైన సమస్యగా మారి తక్షణ పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వానికి ప్రతికూలపరిస్థితులు ఏర్పడకుండా ఉండేందుకు ఏదో ఒకమార్గం మణిపూర్ సమస్యకుఅన్వేషించక తప్పదు. మాల్దీవ్ దౌత్యపరమైన సమస్య.మాల్దీవ్ దీవులను ఇండియన్ టూరిస్టులు బహుళ సంఖ్యలో దర్శించేవారు. అయితే మాల్దీవియన్ మినిష్టర్లు మన పర్యాటకులపై అవమానకరంగా మాట్లాడిన నేపథ్యంలో ఇండియన్ మాల్దీవుల షోడౌన్ మొదలైంది. మాల్దీవుల దర్శనను బాయ్‌కాట్ చేయాలన్న బలమైన కోరిక భారతీయులలో తలెత్తటంతో మాల్దీవ్ ప్రభుత్వం మినిష్టర్లను తొలగించింది. కానీ సమస్య పరిష్కారం కాలేదు.పైగా మాల్దీవుల్లో ఉంచబడిన ఇండియన్ ఆర్మీ బలగాలమీద కూడా విమర్శలు ఆదీవుల్లో మిన్నుముట్టాయి. అది అసలే నాజూగ్గా ఉన్న సమస్యను మరింత జటిలం చేసింది. పులిమీద పుట్రలా చైనీస్ 'రిసెర్చ్'షిప్ చియాంగ్ హాంగ్ 03' ఫిబ్రవరి నెలలో 'మేల్'లో స్థిరపడే వార్త కూడా మనవిదేశాంగ శాఖను కలవరపరిచింది.హిందూ మహాసముద్రంలో చైనీయుల షిప్స్‌ను స్టేషనరీగా ఉంచటాన్ని భారతదేశం తీవ్రంగా ఆక్షేపించింది. ఈ రిసెర్చ్ నావలు శ్రీలంకను సందర్శించడం ప్రతిఘటించడంతో శ్రీలంక ప్రభుత్వం బ్యాన్ చేసింది. రిసెర్చి పేరుతో మిలటరీ సివిల్ విషయాల సమాచార సేకరణ ఆపే ప్రయత్నం చేసింది. కొత్త ముయిజా ప్రభుత్వం మన ప్రభుత్వంతో ఉన్న హైడ్రో గ్రాఫీ అగ్రిమెంట్‌ను రద్దుచేయడం ఇందుకు ప్రతిగా చేయడం గమనించదగ్గ విషయం. ఇండియన్ వ్యతిరేకప్రచారంతో ముయిజా ఈ మధ్య జరిగిన ఎన్నికలలో గెలిచాడు. అంతేగాదు ఇండియన్ అధికార గణాన్ని మాల్దీవుల నుంచి నెట్టివేసే ప్రయత్నంతోపాటు టర్కీ,యుఎఇ, చైనాను సందర్శించటమే ముఖ్యకార్యక్రమంగా పెట్టుకోవడం మనకు అలజడి కలిగించే విషయమే. ప్రధాని నరేంద్రమోడీ ముయిజా, డిసెంబర్‌లో కలిసి హైలెవెల్ కోర్ గ్రూప్'ను సమస్యల పరిష్కారానికి నెలకొల్పారు కూడా.విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా మాల్దీవ్ విదేశాంగ మంత్రిని తదితర ముఖ్యులను పోయినవారం కలిశారు.మాల్దీవులు ఇతర బలమైన దేశాల సహాయ సహకారాలు ఆర్థికంగా,రక్షణపరంగా పొందాలని తాపత్రయపడటం మనదేశం ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన విషయమే. సార్వభౌమాధికారం రెండు దేశాలకూ ముఖ్యమే కానీ రెండుదేశాలమధ్య పొరపొచ్చాలు,గొడవలు, తలెత్తి పెద్దసమస్యలుగా మారకుండా ఉండటం కూడా ముఖ్యమే. 'యాంటీ ఇండియా' పాలసీ కొత్త ప్రభుత్వానికి మేలు చేయలేదన్న నిజాన్ని'మేలు'లో జరిగిన మేయర్ ఎన్నికలను ఈ మధ్య ముయిజీ ప్రభుత్వం కోల్పోవడం నిరూపించింది.ఆ విషయం మాల్దీవ్ ప్రభుత్వాన్ని ఇరుకులో పడేసింది కూడా. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై ఆ ప్రభావం ఉంటుందేమోకానీ మాల్దీవ్ ప్రభుత్వం భయపడుతున్నది. అందుకనే చైనా నావలను పోర్టును సందర్శించడం వరకే పరిమితి చేసి కట్టడి చేసింది. ఇది ఒక విధంగా మన నిశ్శబ్ద విదేశీ దౌత్యం ఫలితాలు చూపుతున్న దానికి నిదర్శనంగా భావించవచ్చు. సమతుల్యతతో సమన్వయంతో కూడిన విదేశాంగ చర్యలు మాల్దీవ్ తీర సమస్యలకు పరిష్కారంగా మారి రెండుదేశాల మధ్య మళ్లీ సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలని కోరటంలో తప్పులేదు. పర్యాటకులకు మాల్దీవులపై ఆసక్తి కలిగే విధంగా రెండు దేశాలు చర్యలు చేపడితే వెనుకటి స్నేహవాతావరణం పునరుద్ధరించబడుతుంది.ఆబాధ్యత రెండు దేశాలు తీసుకుంటేనే పురోగతి సాధించడం సాధ్యపడుతుంది. మాల్దీవుల మీద అరబ్ దేశాల ప్రభావం పడుతున్నది.దౌత్యపరంగా ఆ ప్రభావాన్ని తగ్గించే చర్యలు మనదేశం తలపెట్టాలి. ఆర్థికంగా, రక్షణపరంగా మాల్దీవు ప్రభుత్వానికి భారతదేశం వెన్నంటి ఉంటుందన్న స్పష్టమైన అవగాహన ఆ దీవుల వాసులకూ ప్రభుత్వానికి రావాలి.శ్రీలంక లాంటి దేశాలు కూడా చైనాకు దగ్గరపడటం భవిష్యత్తులో మనకు హానికరం. విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు ఈ పరిణామాల దృష్ట్యా అవసరమేమో అన్న విషయం విదేశాంగ నిపుణులు ఆలోచించి సత్వర నిర్ణయాలకు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. •

# ఉరి తీరు మారేనా! ఇది సబబేనా?

డి.జె.మోహన్‌రావు


జనవరి 25,2024న అలబామా నైట్రోజన్ హైపోక్సియాను ఉపయోగించి కెన్నెత్ స్మిత్‌ను ఉరితీసింది. ఇది అమెరికన్ చరిత్రలో మొదటిది. ఈ పద్ధతి సెకన్లలో అపస్మారక స్థితికి కారణమవుతుందని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టులకు హామీ ఇచ్చినప్పటికీ నైట్రోజన్ వాయువు ప్రారంభమైన తర్వాత మిస్టర్ స్మిత్ చాలా నిమిషాల పాటు మేల్కొని కనిపించినట్లు అతను మరి కొన్ని నిమిషాలపాటు గట్టిగా ఊపిరి పీల్చుకునే ముందు కనీసం రెండు నిమిషాలు వణుకుతున్నట్లు, మెలితిప్పినట్లు సాక్షులు నివేదించారు. మిస్టర్‌స్మిత్ అలబామాలోని జెఫర్సన్ కౌంటీలో 1988లో ఎలిజబెత్ సెన్నెట్ హత్యకు పాల్పడి దాదాపు 34 సంవత్సరాలుగా మరణశిక్షలో ఉన్నాడు. యు.యస్‌లో ఉరి, విద్యుద్ఘాతం, గ్యాస్ చాంబర్, ఫైరింగ్ స్క్వాడ్, ప్రాణాంతకమైన ఇంజక్షన్ వంటివి అమలు చేయడానికి ప్రాథమిక సాధనాలు. సాధారణంగా ప్రాణాంతక ఇంజెక్షన్లలో ఉపయోగించే మందులను అందించడానికి ఔషధ తయారీదారుల ప్రతిఘటన కారణంగా కొన్ని దేశాలు ఇప్పుడు ప్రాణాంతక ఇంజెక్షనుకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుమతిస్తున్నాయి. లెథల్ ఇంజెక్షన్ అనేది అమలులో అత్యంత విస్తృతంగా ఉపయోగించే పద్ధతయినా కూడా మిగిలిన విధానాలను అమలు చేస్తున్నాయి. యునైటెడ్ స్టేట్స్‌లో ఒక ఖైదీని ఉరితీయడం పట్ల యు.యన్ మానవ హక్కుల చీఫ్ తీవ్రవిచారం వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం ప్రకారం స్మిత్‌కు నైట్రోజన్ అస్ఫిక్సియేషన్ ద్వారా ఉరిశిక్ష విధించడం హింస, క్రూరమైన, అమానుషమైన శిక్షగా పరిగణించబడుతుందని ఈ పద్ధతి ద్వారా అమలు చేయడానికి ముందు అలబామా మత్తు ఎటువంటి ఏర్పాటు చేయలేదని, అమెరికన్ వెటర్నరీ మెడికల్ అసోసియేషన్ ఈ పద్ధతిలో అనాయాసంగా ఉన్నప్పుడు పెద్ద జంతువులకు కూడా మత్తుమందు ఇవ్వాలని సిఫార్సు చేస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి రవీనా శందసాని అన్నారు. ప్రతి సంవత్సరం, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ మునుపటి సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మరణశిక్ష వినియోగంపై నివేదికను రూపొందిస్తుంది. 2022లో మరణశిక్షకు సంబంధించిన కీలక సంఖ్యలు, గణాంకాలు ఇలా ఉన్నాయి. 2022లో మొత్తం 883 మరణశిక్షలు నమోదయ్యాయి. చైనా ప్రపంచంలోనే అగ్రగామిగా ఉరితీసింది. చైనా, ఇరాన్, సౌదీ, అరేబియా, ఈజిప్ట్, యుఎస్ఎ 2022లో అత్యధికంగా నమోదైన మినహాయింపులు కలిగిన దేశాలు. సౌదీ అరేబియాలో నమోదైన 196 మరణశిక్షలు ఈ దేశంలో 30ఏళ్లలో అత్యధిక వార్షిక మరణశిక్షలు. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి.2022 చివరి నాటికి 28,282 మందికి మరణశిక్ష విధించబడింది. 2017 నుండి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో న్యాయపరమైన ఉరిశిక్షలు నమోదయ్యాయి. సౌదీ అరేబియాలో ఒక్కరోజే 81 మందికి ఉరిశిక్ష అమలు చేశారు. 20దేశాలు ఉరిశిక్షలను అమలు చేశాయి. ఆరుదేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. 2022లో నమోదైన ఉరిశిక్షలు ఐదేళ్లలో అత్యధికస్థాయికి చేరుకున్నాయి. మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికాలోని అత్యంత అపఖ్యాతి పాలైన ఉరిశిక్షకులను హతమార్చారు. మరణశిక్షపై వార్షిక సమీక్షను విడుదల చేస్తూ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. 20 దేశాల్లో మొత్తం 883 మందికి మరణశిక్ష విధించబడింది. ఇది 2021 కంటే 53 శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత యేడాది చైనాలో అమలు చేయబడిన వేలాది మందిని చేర్చని ఉరిశిక్షలలో ఈపెరుగుదల దేశాలునాయకత్వం వహించాయి. మధ్యప్రాచ్యం,ఉత్తర ఆఫ్రికాలో, నమోదు చేయబడిన గణాంకాలు 2021లో 520 నుండి 2022లో 825కి పెరిగాయి. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి. సౌదీ అరేబియాలో గణాంకాలు మూడు రెట్లు పెరిగాయి. 2021లో 65 నుండి 2022లో 196కి, 30 యేళ్లలో ఆమ్నెస్టీ నమోదు చేసిన అత్యధికం. అయితే ఈజిప్ట్ 24 మంది వ్యక్తులను ఉరితీసింది. 2022లో ఐదు దేశాల్లో అఫ్ఘానిస్థాన్, కువైట్, మయన్మార్, పాలస్తీనా, సింగ పూర్ ఉరిశిక్షలు మళ్లీ ప్రారంభించబడ్డాయి. 2021తో పోల్చితే 2022లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించబడిన వారి సంఖ్య రెండింతలు పెరిగింది. డ్రగ్ సంబంధిత ఉరిశిక్షలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించాయి. ఉరిశిక్షల్లో దాదాపు 40శాతం మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు సంబంధించినవే. ముఖ్యంగా తరుచుగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారు ఈ కఠినమైన శిక్షద్వారా అసమానంగా ప్రభావితమవుతారు అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామార్డ్ అన్నారు. ఉరిశిక్షలు కొనసాగుతున్నప్పటికీ వ్యక్తులపై విధించిన మొత్తం మరణశిక్షల సంఖ్య అలాగే ఉంది. 2021లో 2,052 నుండి 2022లో 2,016కి స్వల్పంగా తగ్గింది. ఈ దుర్భరమైన నేపథ్యంలో ఆరు దేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. •

# 'రామరాజ్యం'లో పన్నుల పాలన?



అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ సందర్శించిన సందర్భంగా రామరాజ్యం పాలన ప్రేరణ తమ పాలన కొనసాగుతున్నట్టు, రామరాజ్యంలో మాదిరిగానే దేశంలో పన్నుల వ్యవస్థ అమలు చేస్తున్నట్లు ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల సంపాదనే పరమావధిగా మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న నేతలు తమకు శ్రీరాముని సుపరిపాలనే తమకు ఆదర్శమని,రాముడి మాటే తమ మాట అని ప్రకటించడం విడ్డూరంగా ఉంది. శ్రీరాముడు తండ్రికి ఇచ్చిన మాట కోసం 14 సంవత్సరాలపాటు అడవులకు వెళ్లాడు. మోడీ మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని, తిరుపతి వెంకటేశుని సాక్షిగా ప్రకటించి 14 నెలలు కూడా కాకుండానే మాటతప్పి రాష్ట్రానికి మొండి చేయి చూపించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోప్రాజెక్టు నిర్మాణానికి మాత్రమే నిధులు ఇస్తాం, పునర్వాసానికి నిధులు ఇవ్వమంటూ మడత పేచీలు పెడుతున్నారు. రెవెన్యూ లోటు, కరవు జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు వంటి అంశాల ఊసు లేకుండాపోయింది. ఒకటే దేశం ఒకటేపన్ను విధానం అంటూ దేశంలో జిఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) విధానం ప్రారంభిస్తూ పెట్రోలియం ఉత్పత్తులపై రికార్డుస్థాయిలో పన్ను విధించారు. ప్రస్తుతం ఒక లీటరు పెట్రోల్‌పై కేంద్ర ప్రభుత్వం రూ. 19.90లు, డిజిల్‌పై రూ.15.80లు వంతున ఎక్సైజ్ టాక్స్. రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో 27శాతం పన్ను విధిస్తున్నారు.అంతేకాకుండా అంతర్జాతీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరల ఆధారంగా పెరగడం, తగ్గడం ఉంటుందని ప్రకటించారు. వాస్తవంలో అందుకు విరుద్ధంగా ధరలు పెరిగినప్పుడు ధరలు పెంచుతూ, తగ్గినప్పుడు మాత్రం తగ్గిన ఫలితం ప్రజలకు అందకుండా సెస్సుల రూపంలో అదనంగా పన్నులను విధిస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతి లీటరు పెట్రోల్‌పై రూ.32.9లు,డీజిల్‌పై రూ.31.8లు వంతున సెస్ రూపంలో అదనంగా ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. సహజంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నులలో రాష్ట్ర ప్రభుత్వాలకు వాటా లభిస్తుంది. కానీ కేంద్ర ప్రభుత్వం విధించే సెస్సుల ద్వారా లభించే ఆదాయం మొత్తం కేంద్ర ప్రభుత్వానికే చెందుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు రూపాయి





కూడా లభించదు. కేంద్ర ప్రభుత్వానికి 2022-23వ సంవత్సరంలో పెట్రోలియం ఉత్పత్తుల జిఎస్‌టి ద్వారా 3,70,365.2 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది.ఈ మొత్తంలో సెస్‌లద్వారా వచ్చినది 21,444.7 కోట్ల రూపాయలు. ఇంటిగ్రేటెడ్ జిఎస్టీ ద్వారా 22,235.8 కోట్ల రూపాయలు. సెంట్రల్ జిఎస్టీ ద్వారా 13,011.6 కోట్లరూపాయల ఆదాయం పొందింది. ప్రభుత్వంలోని పెద్దలు చెప్పిన మాటకు విరుద్ధంగా ప్రజలపై వేల కోట్ల రూపాయల మేరకు అధిక భారాన్ని మోపడం రామరాజ్యం ఎలా అవుతుందో ఏలినవారికే తెలియాలి. ఇక సర్వీస్ టాక్స్ పేరిట హోటల్ భోజనం చేయడం మొదలుకొని ఇల్లు కొనుగోలు వరకు ఏ రంగాన్ని వదలకుండా విచ్చలవిడిగా పన్నులు విధిస్తున్నారు. ట్రావన్ కోర్ సంస్థానంలో తల్లిపాలపైపన్నులు విధించినట్టుగా, తల్లిదండ్రులు పిల్లలకు చేసే సేవలకు, పిల్లలు తల్లిదండ్రులకు చేసే సేవలకు, భార్య భర్తకు, భర్త భార్యకు చేసే సేవలకు కూడా సర్వీస్ టాక్స్ విధించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పన్నులు పెంచాలి. ఆదాయం పెంచుకోవాలనే సూచనలు అందిస్తోంది. గతంలో ప్రజలకు సంబంధించిన గృహాలకు ఇంటి పన్నుమాత్రమే ఉండేది.ఇప్పుడు చెత్తపన్ను పేరిట అదనంగా వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఇంటిపన్నులు పెంచాలంటే అయిదు సంవత్సరాలకు ఒకసారి అసెస్‌మెంట్ చేసి,ప్రజల ఆమోదంతో పన్నులు పెంచేవారు. ప్రస్తుతం అసెస్‌మెంట్ విధానానికి స్వస్తి చెప్పి ప్రతి యేడాది 12 శాతం పన్నుపెంచుతున్నారు. ఇది చాలదన్నట్లుగా కేంద్రప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పట్టణాలు, నగరాలలో చెత్తపన్ను పేరుతో ప్రతినెల300 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈవిధంగా చెప్పుకొంటూపోతే ఎన్ని రంగాల్లో సర్వీస్ టాక్స్ పేరుతో ప్రజలపై భారం పడుతోందో చెప్పడం సాధ్యంకాదు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కేటాయింపులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఉదాహరణకి మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి 2022-23వ సంవత్సరంలో 73వేల కోట్ల రూపాయలు కేటాయించగా, 2023-24వ సంవత్సరంలో 60వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. బడా బాబులకు లక్షలకోట్ల రూపాయలు ఎగుమతులు, దిగుమతులలో రాయితీ ఇవ్వడమే కాకుండా లక్షల కోట్ల రూపాయల బకాయిలు రద్దు చేస్తున్నారు. 2023 మార్చి నాటికి 2,09,144 కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసినట్టు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. పాలకుల మాటలకు చేష్టలకు ఏమాత్రం పొంతన లేకుండా ఉంది. పాలకులు ప్రజలకు అందిస్తున్నది రామరాజ్యపాలన లేక పన్నుల పేరిట దోపిడీ చేసే దోపిడీదారుల పాలనో తెలుసుకోలేని అమాయకులు కారని తెలుసుకోవడం మంచిది. •

# గాంధీ మార్గమే నేటికీ అనుసరణీయం



మంగళవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మహాత్ముని 76వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు

**న్యూఢిల్లీ, జనవరి 30:** మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో ప్రధాని మోడీ ఘననివాళులర్పించారు. అంతేకాకుండా దేశం కోసం ప్రాణత్యాగాలుచేసిన అమరులందరికీ కూడా నివాళులర్పించారు. మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగాకూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అమరుల త్యాగాలే స్ఫూర్తిగా దేశ అభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తామని ఆయన అన్నారు. ప్రధానమంత్రితో పాటురాజ్‌ఘాట్‌కు వచ్చిన వారిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులర్పించి అక్కడ జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా నివాళులర్పించి ఈసందర్భంగా గాంధీజీ చేసినకృషిని గుర్తుచేసుకున్నారు. స్వదేశీస్ఫూర్తిని నింపిన ఘనత మహాత్మాదేనని అహింసామార్గంలోనే పయనించి స్వాతంత్య్ర సాధనకు అవిరళకృషిచేసిన గాంధీజీ మార్గమే నేటితరానికి అనుసరణీయమని అన్నారు. బిజెపిజాతీయ అధ్యక్షుడు జెపినడ్డా నివాళులర్పిస్తూ బాపూజీ చూపించినమార్గం ప్రతి తరానికి ఆచరణీయమని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకోవాలని, స్వయంసమృద్ధి, స్వదేశీ నినాదం, స్వాతంత్య్ర ఉద్యమాలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని జెపి నడ్డా తన ఎక్స్ ఖాతాలో ట్వీట్‌చేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ మహాత్మా చేసిన కృషిని జాతి ఎప్పటికీ మరువదని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, డిప్యూటి సిఎం బ్రజేష్‌పాథక్‌లు కూడా లక్నోలో గాంధీజీకి నివాళులర్పిచారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి చెన్నైలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్య్ర సిద్ధికి మహాత్మాచేసిన త్యాగాలకు గుర్తుగా ఆయన వర్ధంతిరోజున దేశం అమరవీరుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. 1948 జనవరి 30వ తేదీన మహాత్మాగాంధీని నాథూరామ్‌గాడ్సే తుపాకితో కాల్చారు.

బిజెపి నేత హత్యకేసు

# 15 మందికి ఉరిశిక్ష

## కేరళ కోర్టు సంచలన తీర్పు

**తిరువనంతపురం, జనవరి 30:** కేరళలోని అలప్పుజ కోర్టు మంగళవారం ఓ సంచనల తీర్పు ప్రకటించింది. కేరళకు చెందిన బిజెపి ఒబిసి నేత రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ)కి చెందిన 15 మంది సభ్యులకు ఉరి శిక్ష విధిస్తూ అలప్పుజ కోర్టు తీర్పు వెలువరించింది. బిజెపి నేతను హత్య చేసిన తీరు చాలా క్రూరంగా ఉందని, దోషులకు గరిష్ట శిక్ష విధించాలన్న ప్రాసిక్యూషన్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఈ తీర్పు ఇచ్చింది. కేరళ బిజెపి ఒబిసి విభాగం నేత రంజిత్ శ్రీనివాసన్‌ను శిక్షణ పొందిన కిల్లర్ స్క్వాడ్ సభ్యులు అతని తల్లి, బిడ్డ, భార్య ముందే క్రూరంగా చంపడం ఓ అరుదైన హత్య అని ప్రాసిక్యూషన్ చేసిన వాదనతో అలప్పుజ కోర్టు న్యాయమూర్తి ఏకీభవించారు. దీంతో ఈ హత్యకు కారణమైన 15 మందిని దోషులుగా నిర్ధారిస్తూ వీరికి ఉరిశిక్షను ఖరారు చేసింది. 2021 డిసెంబర్ 19న ఈ హత్య జరిగింది. ఇందులో పిఎఫ్ఐతో పాటు సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) సభ్యులు కూడా పాల్గొన్నట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న 15 మందిలో ఒకరి నుంచి ఎనిమిది మంది వరకు ప్రత్యక్షంగా ప్రమేయం ఉన్నట్లు ఈ యేడాది జనవరి 20న అలప్పుజ కోర్టు నిర్ధారించింది. నలుగురు వ్యక్తులు హత్యకు పాల్పడినట్లు గుర్తించింది. నేరంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారితో పాటు వీరు మారణాయుధాలతో సంఘటనా స్థలానికి వచ్చారు. శ్రీనివాసన్ తప్పించుకోకుండా అడ్డుకోవడంతో పాటు అతని అరుపులు విని ఇంట్లోకి ఎవరైనా రాకుండా చేయడం వారి లక్ష్యంగా తేలింది.

# 103 యేళ్ల వృద్ధుడు పిన్నవయసు మహిళతో వివాహం

**భోపాల్, జనవరి 30:** మధ్యప్రదేశ్ అరుదైన ఘటన చోటుచేసుకుంది. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఓవ్యక్తి ఒంటరితనంతో జీవించలేక తన భోపాల్‌కు చెందిన హబీబ్ నజర్ దేశ స్వాతంత్ర్యం కోసంపోరాడారు. ప్రస్తుతం ఆయన వయసు 103 యేళ్లు. గతంలో ఆయనకు రెండు వివాహాలు జరిగాయి. ఇద్దరు భార్యలుకూడా మరణించారు. ఆ తర్వాత ఆయనను పట్టించుకునే వారు లేకుండా పోయారు. దీంతో ఒంటరితనంతో బాధపడుతున్న ఆయన మరో పెళ్లి చేసుకున్నారు. భర్తకు కోల్పోయిన 49 యేళ్ల ఫిరోజ్ జహన్‌ను వివాహమాడారు. గతేడాదే వీరి పెళ్లి జరిగినా, వీరికి సంబంధించిన ఫోటోలు తాజాగా వైరల్‌గా మారాయి. నజర్ మాట్లాడుతూ, 'జీవితంలో నాకు ఎలాంటి లోటు లేదు. రెండో భార్య మరణించిన తర్వాత ఒంటరితనంతో జీవించలేకపోయా. అందుకే ఫిరోజ్‌సమ్మతితో ఆమెను మూడోవివాహం చేసుకున్నా' అని పేర్కొన్నారు. తాను ఓ వృద్ధుడిని పెళ్లి చేసుకోవడంలో ఎవరి బలవంతం లేదని, ఆయన పూర్తిఆరోగ్యంతో ఉన్నారని తెలిపింది.

# పూర్ణియాకు చేరిన రాహుల్ జోడోయాత్ర



**పూర్ణియా(బీహార్), జనవరి 30:** కాంగ్రెస్ నాయకుడు, ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మంగళవారం బీహార్‌లోని పూర్ణియా జిల్లాలోకి ప్రవేశించింది. లోక్‌సభ ఎన్నికలకుగాను ప్రచారాన్ని ఇక్కడినుంచే షురూచేస్తారు. కిషన్‌గంజ్ జిల్లాలో ప్రవేశించిన రాహుల్‌గాంధీ బీహార్‌లోని అరారియా జిల్లాలో రాత్రికి బసచేసి అనంతరం మంగళవారం తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగానే మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాహుల్ వెంట స్వరాజ్ అభియాన్ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్‌కూడా పాల్గొన్నారు. పూర్ణియా ర్యాలీలో రాహుల్‌గాంధీ వెంట ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకూడా పాల్గొన్నారు. ఇండియా కూటమినుంచి బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైదొలగడంతో నెలకొన్న అనిశ్చితి అపోహలను నివృత్తిచేసేందుకు కూటమి నేతలందరూ కూడా ర్యాలీకిరావాలని నిర్ణయించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిలేష్‌ప్రసాద్‌షింగ్, లాలూప్రసాద్, తేజస్వి యాదవ్‌లు కూడా ఈ ర్యాలీలోకి వచ్చినట్లు చెపుతున్నారు. పూర్ణియాకు వచ్చేందుకు ఈడీ సమన్ల కారణంగా తేజస్వియాదవ్ రాలేరేమోనని భావించినా ఇద్దరూకూడా హాజరయ్యారనిఅంచనా. 70 ఏళ్లకుపైబడిన లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఇడి అధికారులు తొమ్మిది గంటలపాటు విచారణ చేసారు. అలాగే కుమారుడు తేజస్వియాదవ్‌ను కూడా హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

తండ్రి రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో భూములిస్తే ఉద్యోగం కుంభకోణం పేరిట నమోదయిన కేసుల్లో సిబిఐ, ఇడి దర్యాప్తు సంస్థలు విచారణలు చేస్తున్నారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ ప్రధాన కారనయదర్శి దీపాంకర్ భట్టాచార్య పూర్ణియా ర్యాలీలో పాల్గొంటున్నట్లుప్రకటించారు. దాదాపు గత ఏడాది మాత్రమే బీహార్‌కు హాజరయిన రాహుల్‌గాంధీ కూటమినుంచి వైదొలిగిన నితీష్‌కుమార్‌పై నేరుగా ప్రత్యక్షవిమర్శలకు దిగడంలేదు. ఒత్తిళ్లకారణంగానే మారారని, మళ్లీ తిరిగి వచ్చేస్తారని మీడియా ప్రశ్నలకు ఆయన సమర్థింపు జవాబులిచ్చారు.

# 16 మంది లోక్‌సభ అభ్యర్థుల జాబితా ప్రకటించిన ఎస్పీ



**ఉత్తరప్రదేశ్, జనవరి 30:** రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేసే 16 మంది అభ్యర్థులను సమాజ్‌వాదీ పార్టీ మంగళవారం అధికారికంగా వెల్లడించింది. విపక్ష ఇండియా కూటమి కాంగ్రెషన కోసం 11 సీట్లు పక్కనపెడతామని ఎస్పీచీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించిన మరుసటి రోజే తమ ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. ఎస్పీ విడుదల చేసిన 16 మంది జాబితా పరిశీలిస్తే..మెయిన్‌పురి నుంచి అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్, రవిదాస్ మెహ్రోత్రా లక్నో నుంచి, షఫీకుర్ రెహ్మాన్ బర్థ్ సంభాల్ నుంచి బరిలో నిలుస్తారు. ఎస్పీ జాబితాలో 11 మంది ఓబీసీలు ఉండగా ఒక ముస్లిం, ఒకదళిత్, ఒక ఠాకూర్, ఒక టాండన్ అభ్యర్థి ఉండగా ఖత్రి వర్గాని చెందిన అభ్యర్థికి చోటు దక్కింది. 11 ఓబీలో నలుగురు కుర్మి యాదవవ్వు, ముగ్గురు, ఇద్దరు సఖ్యా, నిషాద్ ఒకటి, పాల్ వర్గానికి చెందిన అభ్యర్థి ఒకరు. నీతీశ్‌కుమార్ ఎన్డీయేలో చేరడం, మమతా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తాననడం ఈనేపథ్యంలో ఎస్పీ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది.

# నేను బతికున్నంతవరకూ సిఎఎ అమలు కానీయను

## బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



**రాయ్‌గంజ్,(బెంగాల్), జనవరి 30:** తాను బతికుండగా బెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలుచేయనీయనని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టంచేసారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి పౌరసత్వ సవరణ చట్టం అంశాన్ని విస్తృతంగాప్రచారం చేయడాన్ని మమతా ధ్వజమెత్తారు. ఉత్తర్‌దినాజ్‌పూర్ జిల్లాలోని రాయ్‌గంజ్‌లో ప్రజా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బిజెపి అవకాశ వాదంతో ఈ సిఎఎను లేవదీస్తోందని ఆమె ఆరోపించారు. ఇదంతా కేవలం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందడానికేనని ఆమె ఆరోపించారు. రానున్న వారం రోజుల్లోనే సిఎఎను రాష్ట్రంలో అమలుచేస్తామని పార్టీ జాతీయ నాయకుడు శంతను ఠాకూర్ ప్రకటించిన నేపథ్యంలో మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. కాక్‌ద్వీప్‌లో జరిగిన కార్యక్రమంలో ఠాకూర్ మాట్లాడుతూ సిఎఎ చట్టాన్ని వారంరోజుల్లోనే బెంగాల్‌లో అమలుచేస్తామని అన్నారు.

2019లో సిఎఎ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం ముస్లిమేతర వలసజీవులకు భారతీయ పౌరసత్వం కల్పించే వెసులుబాటును కూడా కల్పిస్తోంది. వీరిలో హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధమతస్తులు, పార్సీలు, క్రైస్తవులు వంటి వారుంటారు. బెంగాల్ ఇతర ఈశాన్యరాష్ట్రాలకు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి 2014 డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చిన వారికి భారతీయ పౌరసత్వం కల్పించాలని ఈ చట్టంలో నిర్దేశించారు. బిఎస్ఎఫ్ ఇప్పటికే సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్నవారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తోందన్న సమాచారంతో మమతా బెనర్జీ ఇలాంటికార్డులను తీసుకోవద్దని, ఇదంతా ఎన్నార్సీ ట్రాప్ అని హెచ్చరించారు. సరిహద్దుల్లో ఇలాంటి కార్డులు అసలు అంగీకరించవద్దని, చిక్కుల్లో పడతారని మమతా హెచ్చరించారు. గతంలో సరిహద్దు జిల్లా కూచ్‌బెహార్‌లో కూడా ఇదేపరిస్థితిపై మమతా హెచ్చరికలు జారీచేసారు. టిఎంసి పరిధిలోనే ఎన్నికల్లో పోటీచేస్తామని ప్రజలంతా ఇందుకోసం సహకరించాలని కోరారు. బెంగాల్ ప్రజల హక్కులకు సమిష్టిగా పోరాడేది ఒక్క టిఎంసీ మాత్రమేనని ఆమె స్పష్టంచేసారు.

# 'ఇండియా' కూటమికి షాక్ చండీఘర్ మేయర్ పదవి బిజెపిదే

**చండిఘర్, జనవరి 30:** చండీఘర్ మేయర్ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలింది. బిజెపి అభ్యర్థి మేయర్‌గా విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విపక్ష ఇండియా కూటమికి వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ముందు తొలిపక్షంగా భావించిన చండీఘర్ మేయర్ పోరులో ఈ కూటమి ఓటమి పాలైంది. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మనోజ్ ఆన్కర్ విజయం సాధించారు. ఈ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ సర్దుబాటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మేయర్ పదవికీ ఆప్, డిప్యూటీ మేయర్ పదవు లకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను నిలబెట్టాయి. పంజాబ్, హరియాణా హైకోర్టు ఆదేశాల మేరకు నేడు పోలింగ్ నిర్వహించారు. భారీ భద్రత నడుమ జరిగిన ఈ ఎన్నికల్లో మేయర్ పదవి బీజేపీకి దక్కింది. అప్ అభ్యర్థి కులదీప్ కుమార్‌పై బీజేపీ నేత మనోజ్ సొన్కర్ విజయం సాధించారు.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు పదేళ్లు జైలు!



**ఇస్లామాబాద్, జనవరి 30:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు పదేళ్ల జైలు శిక్షపడింది. ఆయన సన్నిహితుడు షా మహ్మద్ ఖురేషికి కూడా శిక్షపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు ఇటీవల నిలిపివేసింది. అయితే ఆ వెంటనే సైఫర్ కేసులో ఆయన అరెస్టయ్యారు. ప్రస్తుతం రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఈ కేసులో పాక్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గతేడాది సెప్టెంబర్‌లో ఇమ్రాన్‌ఖాన్, ఖురేషీలపై ఛార్జిషీట్ సమర్పించింది. భద్రతా సమస్యల దృష్ట్యా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ జుల్కర్నైన్ జైల్లోనే ఇటీవల విచారణ చేపట్టారు. తాజాగా వారికి పదేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అమెరికాలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం మార్చి 2022లో ఓ కీలక అంశాన్ని పాక్‌కు చేరవేసినట్లు సమాచారం. పిటిఐ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అమెరికా నుంచి ముప్పు ఉందన్నది దాని సారాంశం. అదే యేడాది ఇమ్రాన్ ప్రధానిగా దిగిపోయే ముందు నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విదేశీ కుట్రకు ఆధారం ఇదిగోనంటూ కొన్ని పత్రాలు చేతితో పట్టుకొని చూపించారు. అమెరికాలోని పాక్ ఎంబసీ నుంచి వాటిని సేకరించినట్లు చెప్పారు.

దీంతో అఫీషియల్ సీక్రెట్స్ యాక్టును ఉల్లంఘించారనే అభియోగాలతో ఆయనతో పాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమ్మద్ ఖురేషీలపై కేసు నమోదయింది. ఈకేసులోనే వీరికి తాజాగా పదేళ్ల శిక్షపడింది. ఇప్పటి వరకు 150కేసులు నమోదైనట్లు అంచనా. తాజాగా అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు పదేళ్ల శిక్ష విధించింది. పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్, ఉపాధ్యక్షుడు ఖురేషికి శిక్షపడిన విషయాన్ని ఆ పార్టీ ధ్రువీకరించింది.

# ఫిన్లాండ్ సమీపంలో పుతిన్ రహస్య నివాసం



## బహిర్గతం చేసిన డోసియర్ సెంటర్

**మాస్కో, జనవరి 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ రహస్య భవన విషయాలు లీకయ్యాయి. ఇన్వెస్టిగేటివ్ సంస్థ 'ది డోసియర్ సెంటర్' సంపాదించిన వివరాలను 'మాస్కో టైమ్స్' పత్రిక కథనంగా ప్రచురించింది. ఫిన్లాండ్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని రష్యా సరిహద్దుల్లో రిపబ్లిక్ ఆఫ్ కరెలీనాలో ఇది ఉంది. అక్కడి మర్జలహటి బే వద్ద ఉన్న ఈ సముదాయంలో మూడు అత్యాధునిక భవనాలు ఉన్నాయి. ఈ ప్రాంగణంలో రెండు హెలిపాడ్లను కూడా నిర్మించారు. అత్యంత విలాసవంతమైన పడవలను నిలిపేలా ఏర్పాట్లు చేశారు. నాణ్యమైన గొడ్డు మాంసం కోసం అవసరమైన వ్యవస్థ ఉంది. మొత్తం చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఇది ఉన్నట్లు డ్రోన్ చిత్రీకరించిన దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఇంటి సమీపంలో జలపాతం కూడా ఉంది. ఈ ప్రదేశాన్ని లడోగా స్కెర్రీస్ నేషనల్ పార్క్ నుంచి అక్రమంగా దక్కించుకున్నారని డోసియర్ సెంటర్ చెబుతోంది. ఇక్కడ 24 గంటల పాటు గస్తీ కోసం కట్టుదట్టమైన భద్రతా ఏర్పాట్లున్నాయి. వీటిని తప్పించుకుని డ్రోన్‌తో ఎలా చిత్రీకరించారనేది మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. ఈ నిర్మాణం పుతిన్ ఆదేశాల మేరకు దాదాపు 10 యేళ్ల కిందటే మొదలైనట్లు రష్యా నాయకులు చెబుతుంటారు. రష్యా అధ్యక్షుడి విశ్రాంతి, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను చూసుకొనే వ్యాపారవేత్త యూరీ కోవల్చుక్ నెట్‌వర్క్‌లో ఈ ప్రాంతం ఓ భాగం. దీనికి సమీపంలోని హోటల్ అతడిదే. ఈ విశాలమైన నివాసానికి సమీపంలోని భవనం ప్రముఖ వ్యాపారవేత్త రోమన్ అబ్రమోవిచ్‌కు చెందినదిగా రష్యా ప్రాపర్టీ రిజిస్ట్రీ చెబుతోందని డోసియర్ సెంటర్ పేర్కొంది. ఈ ఇంటికి సమీపంలో చతురస్రాకారంలోని కట్టను రెండేళ్ల క్రితం గమనించారు. దీనిపై ఉన్న టైరు గుర్తుల ఆధారంగా అక్కడ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థను ఉంచినట్లు భావిస్తున్నారు. ఈ నివాసానికి పుతిన్ యేటా ఒకసారి వస్తుంటారని స్థానికులు చెప్పినట్లు వెల్లడించింది.

# న్యూయార్క్‌లో గాంధీ విగ్రహం ఆవిష్కరణ



**న్యూయార్క్, జనవరి 30:** అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మ గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీ తులసీమందిర్ వెలుపల నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్, న్యూయార్క్ చట్టసభ సభ్యురాలు జెన్నీఫర్ రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. కాగా, సౌత్ రిచ్‌మండ్స్ హిల్స్‌లో ఉన్న గాంధీ విగ్రహాన్ని 2022 ఆగస్టులో దుండగులు ధ్వంసం చేశారు. దీంతో ఆ స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. ఇందులో భాగంగా గాంధీ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి తాజాగా ఆవిష్కరించినట్లు మేయర్ ఎరిక్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తమ నగరంలో ద్వేషానికి తావు లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

# అమెరికాలోనే హెచ్-1బి వీసా రెన్యువల్

**వాషింగ్టన్,జనవరి 30:** హెచ్-1బి వీసాదారులు అమెరికాలోనే తమవీసాలను రెన్యువల్ చేసుకునేందుకు పైలట్ ప్రోగ్రామ్ వచ్చింది. రెన్యువల్ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విదేశీ వృత్తి నిపుణులు తమ హెచ్-1బి వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌కు బైడెన్ సర్కారు ఇటీవల పచ్చజెండా ఊపింది. తాజాగా ఇది అందుబాటులోకి వచ్చింది. అమెరికా కాలమానం ప్రకారం జనవరి 29 నుంచి ఈ పైలట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా 20వేల వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేయనున్నారు. తొలిదశ ఈ అవకాశాన్ని కేవలం భారతీయులు, కెనడియన్లకు మాత్రమే కల్పించారు. ఐదు వారాల పాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుంది. ప్రతివారం 4వేలు చొప్పున వీసాలను రెన్యువల్ చేయనున్నారు. 2020 జనవరి 1 నుంచి 2023 ఏప్రిల్ 1 మధ్య మిషన్ కెనడా జారీ చేసిన వీసాలు, 2021 ఫిబ్రవరి 1 నుంచి 2021 సెప్టెంబర్ 30 మధ్య మిషన్ ఇండియా జారీచేసిన వీసాలను మాత్రమే రెన్యువల్ చేసుకునేందుకు వీలు కల్పించారు. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బి వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ వీసాలను వినియోగిస్తున్న వారిలో భారతీయులే అధికం. సాధారణంగా వీటి గడువు మూడేళ్లలో తీరిపోతుంది. సాధారణంగా వీటి గడువు మూడేళ్లలో తీరిపోతుంది.





# రాజ్యసభకు సత్నామ్ సింగ్ సంధూ

## నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, జనవరి 30:** పంజాబ్‌కు చెందిన విద్యావేత్త, చండీఘర్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు సత్నామ్ సింగ్ సంధూ రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు తెలుపుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మంగళవారం నోటిఫికేషన్ విడుదలచేసింది. పంజాబ్‌కు చెందిన ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో సత్నామ్ సింగ్ సంధూ జన్మించారు. చిన్నతనంలో చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయన, తనలా ఎవరూ బాధలు అనుభవించకూడదని అప్పుడే నిర్ణయించుకున్నారు. ప్రపంచస్థాయి నైపుణ్యాలతో విద్యను అందించేందుకు 2001లో మొహాలీ ప్రాంతంలో చండీఘనఖ గ్రూప్ ఆఫ్ కాలేజీలను స్థాపించారు. ఆ తర్వాత 2012లో చండీఘర్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. 2023 సంవత్సరానికిగానూ క్యూఎస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఈ విశ్వవిద్యాలయం చోటు దక్కించుకుంది. ఆసియాలోనే అత్యుత్తమ ప్రైవేటు వర్సిటీగా తొలి స్థానంగా నిలిచింది. ప్రస్తుతం ఈ వర్సిటీకి ఆయన ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశంలోనే ప్రముఖ విద్యావేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న సంధూ, ధాతృత్వంలోనూ ముందుంటారు. లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆర్థికసాయం చేస్తున్నారు. రెండు ఛారిటీ సంస్థలనుకూడా నిర్వహిస్తున్నారు. విద్యా రంగంలో ఆయన సేవలను గుర్తించి కేంద్రం ఆయనకు రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సభ్యత్వం కల్పించింది.

ఈ సందర్భంగా సంధూకు ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలియచేశారు. 'సత్నామ్‌జీ గొప్ప విద్యావేత్త. అట్టడుగు స్థాయి ప్రజలకు సేవ చేస్తూ సామాజిక కార్యకర్తగానూ గుర్తింపు తెచ్చుకున్నారు. దేశ సమైక్యత కోసం విస్తృతంగా పనిచేస్తున్నారు. ఆయనపార్లమెంటరీ ప్రయాణం ఉత్తమంగా ఉండాలని కోరుకుంటున్నా' అని ప్రధాని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# అమెరికా అధ్యక్షుడి పన్ను సమాచారం లీక్ చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు

**వాషింగ్టన్, జనవరి 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని లీక్ చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఛార్లెస్ లిటిల్‌జాన్ అనే వ్యక్తిని ఈ కేసులో న్యాయస్థానం దోషిగా తేల్చింది. ది ఇంటర్నేషనల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్)కు చెందిన కాంట్రాక్టులు నిర్వహించే సంస్థలో గతంలో నిందితుడు పనిచేశాడు. ఆ సమయంలో వేలాది మంది సంపన్నుల పన్ను రిటర్నుల సమాచారాన్ని తస్కరించాడు. ఇది ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటు చేసుకొంది. ఈ డేటాలో ఆయన పన్ను రిటర్నుల వివరాలు కూడా ఉన్నాయి. ఈ డిజిటల్ పత్రాలను రెండు వార్తా సంస్థలకు లీక్ చేశాడు. అనంతరం ఐఆర్ఎస్ తనకు ఇచ్చిన ల్యాప్‌టాప్ నుంచి వాటిని తొలగించి వాపస్ చేశాడు. ఈ చర్యను న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. అమెరికా దేశంపై దాడిగా దీనిని న్యాయమూర్తి అభివర్ణించారు. 'ఐఆర్ఎస్ చరిత్రలో అతిపెద్ద దోపిడీ చేసిన వ్యక్తి గురించి మేం మాట్లాడుతున్నాం. నువ్వు అమెరికా అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్నావు. ఇది దేశ రాజ్యాంగంపై దాడి లాంటిది. ఇలాంటి చర్యలు మన దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం' అని అన్నారు. కేపిటల్ భవనంపై దాడులతో ఈ చర్యను న్యాయమూర్తి పోల్చారు. చట్టంలోని లోపాలను వాడుకొని పన్ను రికార్డులను అతడు అసహరించాడన్నారు. ఈ డేటాను ఐపాడ్‌లో భద్రపర్చి ఒక ప్రైవేట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడని న్యాయమూర్తి పేర్కొన్నారు. లిటిల్‌జాన్‌కు ఐదేళ్ల జైలు శిక్షను విధించారు. కోర్టు వద్ద దోషి మాట్లాడుతూ, తాను తప్పుడు నమ్మకాలతో ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నాడు.

### శంషాబాద్‌లోని రామానుజ విగ్రహాన్ని సందర్శించిన

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



సీతారామచంద్రస్వామి ఆలయ పూజలో పాల్గొన్న మోహన్ భగవత్

**శంషాబాద్ జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ మంగళ వారం శంషాబాద్‌లోని రామానుజ జీయర్ స్వామి విగ్రహాన్ని సందర్శించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన మోహన్ భగవత్‌కు చిన జీయర్ స్వామితోపాటు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. చినజీయర్‌స్వామి ఆయనకు ప్రత్యేక మంగళ శాసనాలు అందజేశారు. రామానుజ విగ్రహ పరిసరాలను తిరిగి ఆయన పరిశీలించారు. ఆలయ నిర్మాణం జీయర్‌స్వామి విగ్రహం ఏర్పాట్ల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## అమరుల ఆత్మశాంతికి నివాళి

### రెండు నిమిషాలు మౌనం పాటించిన సచివాలయం ఉద్యోగులు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త :** అమరుల దినోత్సవం నేపథ్యంలో అమరుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళి అర్పించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ మేరకు ఉద్యోగులకు జీఏడీ ఇచ్చిన ఆదేశాల మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల ఆత్మశాంతికి ఉదయం 11 గంటలనుంచి 11.02 నిమిషాల వరకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సచివాలయంలోని 6వ అంతస్తులో ఉద్యోగులు, సిబ్బంది మౌనం పాటించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

### మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో సునీతారావు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** పార్ల మెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాజధానిలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయదుంధబి మోగించి కాంగ్రెస్ జెండా సగర్వంగా ఎగిరేలా మహిళా కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు పిలుపునిచ్చారు.

మంగళవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు సికిందరాబాద్, మల్కాజిగిరి పార్ల మెంట్ పరిధిలోని జిల్లా కమిటీ మెంబర్లకు, బ్లాక్ అధ్యక్షులతో డివిజన్ అధ్యక్షులతో వార్డు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ మహిళలకు ఆరు గ్యారెంటీల ద్వారా అత్యధిక ప్రాధన్యత ఇచ్చిందని ఈ విషయం వారికి తెలిసివచ్చేలా మనం ప్రచారం చేయాలని కోరారు. ఎలక్షన్ నోటిఫికేషన్ త్వరలో వస్తుందని మహిళా కాంగ్రెస్‌నేతలు అత్యంత శ్రమించి పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఖైరతాబాద్ ఇన్‌చార్జి వి జయారెడ్డి, మహిళా కాంగ్రెస్ కోఆర్డి నేటర్ నీలం పద్మ, స్టేట్ జనరల్ సెక్రటరీఅదిత స్వప్న, రమాదేవి, బంగారుపద్మ, లావణ్య, మణిమాప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలో 11 రోజులపాటు బ్యాంకులకు సెలవులు

### 18 రోజులే పనిదినాలు.. ముందుజాగ్రత్తలతో మేలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** వచ్చే నెలలో వరుస బ్యాంకు సెలవులు రానున్నాయి. తద్వారా ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ ఆర్థిక వ్యవహారాలు, నగదు విత్‌డ్రాలు, రుణాలు, చెల్లింపుల వాటిపై ముందస్తు ప్రణాళికతో ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తున్నారు. బ్యాంకులు వెళ్లాల్సిన అవసరాలు ఉన్నవాళ్లు కొన్ని ఇబ్బందులకు గురికాక తప్పకపోవచ్చు. ఈ నేపథ్యంలో బ్యాంకు సెలవుల గురించి తెలుసుకుంటే కొంత మేలు జరగనుంది. 48గంటల్లో మొదలు కానున్న ఫిబ్రవరిలో రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలతో కలుపుకుని 11 రోజులు సెలవులు రానున్నాయి. 29 రోజులున్న ఫిబ్రవరిలో ఈ 11 రోజులుపోగా మిగిలిన 18 రోజులే వర్కింగ్ డేలుగా బ్యాంకులు పనిచేయనున్నాయి. దీంతో ఏటీఎంలలో సరిపడా నగదును సిద్దంగా ఉంచేందుకు బ్యాంకులు చర్యలు తీసుకుంటున్నాయి.

ఫిబ్రవరి 4 ఆదివారం
10 రెండో శనివారం
11 ఆదివారం
14 వసంత పంచమి
15లుయి గాయినీ (ఇంఫాల్ ఫెస్టివల్)
18 ఆదివారం
19 ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి
20 ఇజ్వాల్, ఇటా నగర్‌లలో సెలవు
24 నాలుగో శనివారం
25 ఆదివారం
26 న్యోకూమ్ ఇటానగర్‌లో సెలవు

## మలుపులు తిరుగుతున్న లావణ్య డ్రగ్స్ కేసు

### సినిమా అవకాశాల కోసం వచ్చి.. డ్రగ్స్ దందాలోకి..

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 30 ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రగ్స్ దందాను కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు బాస్‌లకు ఆదేశాలు జారీ చేశారు. యువత బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో డ్రగ్స్‌ను అనుమతించడం లేదని పదే పదే ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారు. దీంతో పోలీసు బాస్‌లు హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో నిఘాను మరింత ముమ్మరం చేశారు. పబ్‌లు, క్లబ్‌లు, పార్కులు, కళాశాలలు, బడా బేకరీల వద్ద గట్టి నిఘాను పెట్టారు. అలాగే గతంలో డ్రగ్స్ విక్రయించే కేంద్రాలు, మనుషులపై కూడా ప్రత్యేక దృష్టిని సారిం చారు. సినీ పరిశ్రమలో కూడా ఈ డ్రగ్స్ దందాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అయినా సరే అలవాటు పడ్డ కొందరు గోవా నుంచి తీసుకొని వచ్చి విక్రయాలు జరుపుతున్నారు. ఈ కోవలోనే కోకాపేట్‌లో సంగీతం టీచర్‌గా పని చేస్తూ డ్రగ్స్‌ను పంపిణీ చేస్తున్న టాలివుడ్ నటుడి ప్రియురాలు, జూనియర్ ఆర్టిస్టు లావణ్యను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈమెకు డ్రగ్స్ ఎవరు అమ్ముత్తున్నారు? ఈమె ఎవరెవరికి అందజేస్తుంది? అన్న అంశాలను తేల్చేందుకు పోలీసులు ఆమెను విచారణ కోసం ఇవ్వాలని కోర్టును ఆశ్రయించబోతున్నారు. ఈ దందాలో యువ హీరో పాత్ర ఎంత? ఇప్పటి వరకు ఆమె ఎంత మంది సినీ నటులకు డ్రగ్స్‌ను సరఫరా చేసింది? అన్న విషయాలను తేల్చబోతున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు సినిమాల్లో అవకాశాల కోసం వచ్చింది. యువ హీరో ప్రమేయంతో పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా అవకాశం దక్కించుకొని, మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది. పెద్ద హీరోల సినిమాలలో నటించే అవకాశం కోసం ప్రయత్నం చేస్తుంది. కొన్ని రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ అనుమానితురాలిగా లావణ్య ఉంది. సినిమాల్లో అవకాశాలు రావాలంటే బొద్దుగా కనపడాలని, అలా కనిపించాలంటే డ్రగ్స్ వాడాల్సి ఉంటుందని ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో పేర్కొంది. ఉనిత్‌రెడ్డి ద్వారా లావణ్య డ్రగ్స్‌ను తెప్పించుకుంటున్నట్లు పోలీసులకు తెలిపింది. ఈమె ఫోన్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా అకౌంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# 'సిమి'పై మరో ఐదేళ్ల నిషేధం.. కేంద్రం ఆదేశం

### భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు విధ్వంసానికి కుట్రలు

### 2001 నుంచి నిషేధం అమలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** సిమి గురించి ఈ తరం వారికి అంత గా తెలియక పోవచ్చు. రెండు వేల దశకంలో వరుస ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడడంతో పాటు బాంబు పేలుళ్లు, ఇతర వర్గాల వారిని హత్య చేయడం వంటి ఘటనలకు పాల్పడిన సంస్థ ఇది, స్టూడెంట్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా దీని అసలు పేరు. 1977 ఏప్రిల్‌లో దీని ప్రస్థానం మొదలు కాగా నేటికి ఇది కొనసాగు తోంది. భారత్‌లో మతపరమైన అల్లర్లకు పాల్పడేందుకు ఒక వర్గం నేతలను టార్గెట్ చేసేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ, దాని అనుబంధ ఉగ్రవాద సంస్థలు రాకముందు నుంచే సిమి ఉనికి కొనసాగడం గమనార్హం. భా రత్‌లో విద్వేషం రగిల్చేందుకు ఐఎస్ఐ ఉగ్రవాదులతో పాటు ఐసిఎస్ సహా కొన్ని నేషనల్ ఉగ్రకలాపాలు సాగిస్తున్న పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) సం స్థల గురించి తెలిసిందే. వీటికన్నా ముందే సిమి భారత్‌లో హింసకు ఆజ్యం పో సింది. మొదట విద్యార్థుల కోసం ఏర్పాటైన ఈ సంస్థ ఆ తరువాత ఉగ్రవాద కార్యకలాపాలకు దిగింది. భారతీయ ఇస్లామిక్ దేశంగా మార్చుస్తామని, ఇందుకోసం హింసకు దిగుతామని ప్రకటించి వరుసగా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి పలువురిని హత్య కూడా చేయడంతో 2001లో దీనిపై మొదటిసా రి నిషేధం విధించారు. అప్పట్లో సిమిపై కేంద్రం నిషేధం విధించడంతో పాటు అన్ని రాష్ట్రాలు దీనిని అమలు చేయాలని ఆదేశించింది. ఆ తరువాత వరుసగా ఐదేళ్లకు ఓసారి సిమిపై నిషేధాన్ని కేంద్రం పొడిగిస్తూ వస్తోంది. సిమిపై 2019 లో విధించిన నిషేధం వచ్చే ఫిబ్రవరి నెలతో ముగియబోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం సిమిపై మరో ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. కాగా సిమిపై నిషేధం విధించడంతో ఈ సంస్థ ఖైర్ ఎ ఉమ్మత్ ట్రస్ట్, తెహ్రీక్ ఎ ఉమ్మత్, తెహ్రీక్ తలాబా ఎ అరే బియా, తెహ్రీక్ తహఫాజ్ ఈ షాయర్ ఎ ఇస్లాం, వహ్‌దత్ ఇ ఇస్లామీ పేర్లతో కార్యకలాపాలు సాగిస్తోందని కేంద్ర హోంశాఖ గుర్తించి వీటి పైనా ఉక్కుపాదం మోపింది. ఇక దేశంలో తాజా గా ఉగ్రవాద కార్యకలాపాలలో పెట్రేగు తున్న పిఎఫ్ఐ కూడా సిమి నుంచి పుట్టుకువచ్చిందే కావడం గమనార్హం.

## నాలుగు జిల్లాలకు అధ్యక్షులు, 17 ఎంపి సెగ్మెంట్‌లకు ప్రభావరీల నియామకం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జిల్లాలకు అధ్యక్షులు, 17 ఎంపి సెగ్మెంట్‌లకు ప్రభావరీలను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియ మించారు. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధ్యక్షులలో ఆదిలాబాద్ బ్రహ్మానంద్, నారాయణపేట శ్రీనివాసు, జయశంకర్ భూపాల్‌పల్లి-నర్సి రెడ్డి, మహబూ బాబాద్-వెంకటేశ్వరరావులను నియ మించారు. రాష్ట్రంలో వ్యాప్తంగా 17 ఎంపి సెగ్మెంట్‌లకు ప్రబావరీలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియ మించారు. ఆదిలాబాద్-శ్రీనివాస్, పెద్దపల్లి -కొప్పుభాష, కరీం నగర్-మీసారల చంద్రయ్య, నిజామాబాద్ -వెంకట రమణి, జహీరాబాద్-బద్దం మహి పాల్‌రెడ్డి, మెదక్-లక్ష్మినర్స య్య, మల్కాజిగిరి -మధుసూధన్‌రెడ్డి, సికింద్రాబాద్ చంద్రశేఖర్, హైదరాబాద్-రామకృష్ణ, చేవెళ్ల-విష్ణువర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ కెవిఎల్‌ఎన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్-అశోక్‌రెడ్డి, నల్గొండ-శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి - పాపారావు, వరంగల్- ము రళీధర్‌గౌడ్, మహబుబాబాద్- వెంకట రమణా రెడ్డి, ఖమ్మం- శ్రీకాంత్‌లను నియమించారు.

## కెటిఆర్‌ది మైనార్టీలపై కపట ప్రేమ

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** కెటిఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమే ఒలకపోస్తున్నారు అని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మీరు అధికారంలో ఉండగా మైనార్టీలకు హామి ఇచ్చిన రిజర్వేషన్ కూడా అమలు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రి పదవి ఇవ్వలేదని ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చారు. టిఎస్ పిఎస్‌లో మెంబర్ ఇచాము హైకోర్టుకు జిపి ముస్లిం వస్తుండు బిఆర్ఎస్ ఏం పదవులు ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఆకాశం మీద ఉమ్మివేస్తే ముఖంపై పడుతోంది అని కెటిఆర్‌పై మండి పడ్డారు. ఒక అమాయకుడిని కామారెడ్డికి మీ అయ్య వచ్చి ఓడగొట్టిండు కాంగ్రెస్ మైనార్టీలకు అవకాశంఇస్తుంది. రానున్నరోజుల్లో మరింత అవకాశాలు కల్పిస్తారు. లోక్‌సభ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనపడదు. కెసిఆర్, కెటిఆర్ ఇద్దరు రేవంత్‌రెడ్డి కాలి గోటికి కూడా సరిపోరు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కుటుంబం ఆస్తులపై విచారణ జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. ఏకారణంగా ఓడపోయారో చెప్పే ధైర్యం కెసిఆర్‌కు ఉందా అని ఆయన ప్రశ్నించారు.

## సరైన నిర్ణయాలు తీసుకోలేక ఊగిసలాడుతోన్న కాంగ్రెస్

### బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చాలా విషయాలలో సరైన నిర్ణయాలు తీసుకోలేక ఊగిసలాడుతోందని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చాలా తప్పిదాలు ప్రభుత్వం ముందు సాక్షాత్కరిస్తున్నట్లు కనిపిస్తున్నా, చర్యలు తీసుకోవడానికి అడుగులు తడబడుతూనే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేష్‌కుమార్ తన భార్యపేరు మీద 25 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చినా ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రత్యేక సలహదారులుగా పనిచేసిన రిటైర్డ్ అయిన వ్యక్తి సర్వీసులో లబ్దిపొందారని, తమ కుటుంబ సభ్యుల పేరుతో ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు కనిపిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ధరణి పేరుతో అక్రమాస్తులు సంపాదించుకున్నల్లు ఆరోపణలు వస్తుంటే విచారణ ఎందుకు చేపట్టడం లేదన్నారు. ధరణి పేరుతో అక్రమాస్తులు సంపాదించుకున్నట్లు ఆరోపణలు వస్తుంటే విచారణ ఎందుకు చేపట్టడం లేదన్నారు. హెటిరో సంస్థలకు ఇచ్చిన భూములపై పున: సమీక్షించమని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. హెటిరో సంస్థకు ఇచ్చిన వేల కోట్ల విలువైన భూములు, అక్రమమని తెలిసినా అవకతకవలపై ఎందుకు విచారణ జరపడం లేదన్నారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులైనా రజత్‌కుమార్, సోమేష్‌కుమార్, అరవింద్‌కుమార్, వెంకటరామిరెడ్డిలాంటి చాలా మందిపై ఆరోపణలు ఉన్నాయని, అధికారంలోకి రాగానే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్న కాంగ్రెస్ నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఎమ్మెల్సీలు, ప్రత్యేక సలహాదారులుగా ఎలా నియమించ బడతారు అంటూ ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని గురించి ఇష్టానుసారంగా వ్యాఖ్యలూ చేశారని, కాంగ్రెస్, బిజెపి ఒక్కటే అంటూ అబద్దపు ప్రచారం చేశారని, అయితే కాంగ్రెస్, బిజెపి కలిసి ఎప్పుడైనా పోటీ చేశారా అంటూ ప్రశ్నించారు. మాజీ మంత్రి కెటిఆర్ ఎన్ని అబండాలు వేసినా, అసత్య ప్రచారాలు చేసినా కాంగ్రెస్, బిజెపి వేరువేరు అన్నారు. సిరిసిల్లాలో బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని, ఈవిషయం కెటిఆర్‌కి అర్థం కావడం లేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా గెలవదన్నారు. కెటిఆర్ నువ్వు జాగ్రత్త మాట్లాడకపోతే శంకరగిరి మాన్యాలకు పంపుతామన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి సునీతారెడ్డి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గసభ్యులు గోలి మధుసూధన్‌రెడ్డి, నాయకులు లింగంలు పాల్గొన్నారు.

## రామగుండం పవర్ ప్లాంట్ మూసివేత

### దాని స్థానంలో ఆధునిక ఎన్టీపిసి ఏర్పాటు

### టిఎస్ జెన్కోకు సాంకేతిక నిపుణుల కమిటీ నివేదిక

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కాలపరిమితి ముగిసిన దృష్ట్యా దాన్ని ఆధునీకరణ చేయడం కంటే మూసి వేయడమే మంచిదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దాని స్థానంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ఆధునిక ప్లాంట్‌ను ఏర్పాటు చేయడమే ఉత్తమమని భావిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో నియమించిన సాంకేతిక నిపుణుల కమిటీ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. విద్యుత్ ఉత్పత్తి భారంగా తయారవుతున్న కారణంతో రామగుండం జెన్‌కో ప్లాంట్‌ను మూసివేయాలని ప్రతిపాదించింది. రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగినా, అందులో 55 మెగావాట్ల వరకూ మాత్రమే విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. కొత్తగా ఏర్పాటు చేసే థర్మల్ ప్లాంట్లలో యూనిట్‌కు 4 రూపాయల చొప్పున కరెంట్ ఉత్పత్తికి వ్యయం అవుతుండగా, రామగుండం ప్లాంట్‌లో రెట్టింపు ఖర్చువుతోంది. ఈ లెక్కన రామగుండం ప్లాంట్‌లో ఒక యూనిట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు 8 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రామగుండం ప్లాంట్‌ను పూర్తిగా మూసేసి, దానికి ప్రత్యమ్నాయంగా మరో అధునాత ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది.

## 'కల్యాణమస్తు'కు రూ.3,200 కోట్లు

### ప్రతిపాదించిన వెనుకబడిన తరగతుల శాఖ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఆడపిల్లల వివాహానికి గాను ఆర్థిక సహాయం అందించేందుకు అమలు చేస్తున్న కల్యాణమస్తు పథకానికి 2024-25లో రూ. 3,200 కోట్ల ను కేటాయించాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రతిపాదించింది. కల్యాణమస్తు పథకం కింద ఆడపిల్లలకు నగదు సాయంతోపాటు, తులం బంగారం కానుకగా ఇచ్చేందుకు అవస మైన నిధుల కేటాయింపుపై ఇప్పటికే ఆ శాఖ అధికారులు కసరత్తును దాదాపు పూర్తి చేశారు. దీని ప్రకారం వివాహం చేసకునే ఆడపిల్లలకు 1,01,116 రూపాయలతో పాటు, కొత్తగా తులం బంగారం కూడా పంపిణీ చేయనుంది. ఈ పథకానికి మరిన్ని నిధులు అవసరం అవుతుం దని అధికారులు అంచనా వేశారు.

## డిస్కంల డైరెక్టర్లుగా సిజిఎంలకు బాధ్యతలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా కొనసాగుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన 11 మంది డైరక్టర్లను తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం వాటి కార్యకలాపాల నిర్వహణకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సంస్థల్లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న చీఫ్ జనరల్ మేనేజర్లకు అదే విభాగం చూసే డైరక్టర్లగా తాత్కాలికంగా బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం సంబంధిత డిస్కంల సిఎండిలు ఉత్తర్వులు జారీ చేశారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)లో ఎలక్ట్రికల్ విభాగంలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా (సిజిఎం) పనిచేస్తున్న కె రాములుకు డైరక్టరుగా (ఐపిసి, ఆర్ఎసి), ప్రాజెక్ట్ విభాగం చూస్తున్న సిజిఎం కె నందకుమార్ డైరక్టరుగా (ప్రాజెక్ట్స్, ఐటి, ఇఎ, డిపిఇ, అస్సెస్‌మెంట్), ఓ అండ్ ఎం విభాగం సిజిఎం ఎన్ నరశింహులుకు డైరక్టర్‌గా (ఆపరేషన్స్, పి అండ్ ఎంఎం), రెవెన్యూ విభాగం చూస్తున్న సిజిఎం కె సుధామాధురికి డైరక్‌గా (ఫైనాన్స్, హెచ్‌ఆర్ అండ్ ఐఆర్) బాధ్యతలను అప్పగిస్తూ ఆ సంస్థ సిఎండి ముషారఫ్ ఫారూఖీ ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే తెలంగాణ నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్పీడీసీఎల్)కు సంబంధించి కమర్షియల్ విభాగం చూస్తున్న సిజిఎం టి సదారాయ్‌కు డైరక్టరుగా (ప్రాజెక్ట్స్), ఆపరేషన్స్ విభాగం సిజిఎం వి మోహన్‌రావుకు డైరక్టరుగా (ఆపరేషన్స్). ఎమ్మార్‌టి విభాగం సిజిఎం బి అశోక్‌కుమార్‌కు డైరక్టరుగా (హెచ్‌ఆర్‌డి అండ్ ఐఆర్) బాధ్యతలను అప్పగిస్తూ ఆ సంస్థ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు ఎల్‌బిస్టేడియంలో స్టాఫ్ నర్సుల భర్తీలు

### మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** నగరం లోని ఎల్‌బి స్టేడియంలో బుధవారం నాడు స్టాఫ్ నర్సుల భర్తీ జరగనున్న నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిం చారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.

1. పబ్లిక్ గార్డెన్స్ నుంచి బిజెఆర్ విగ్రహం చౌరస్తా వరకు వచ్చే వాహనాలను నాంపల్లి వైపు మళ్లిస్తారు. 2. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ఏఆర్ పెట్రోల్ బంక్ మీదుగా పబ్లిక్ గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను నేరుగా బిజెఆర్ చౌరస్తా మీదుగా గన్‌ఫౌండ్రి వైపు మళ్లిస్తారు. 3. సుజాత హైస్కూల్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ వైపు వచ్చే వాహా నాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను సుజాత స్కూల్ జంక్షన్ నుంచి నాంపల్లి వైపు మళ్లిస్తారు. 4. రవీంద్ర భారతి నుంచి ఫతేమైదాన్ మీదుగా బిజెఆర్ చౌరస్తా వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆ మార్గంలో కాకుండా నాంపల్లి వైపు మళ్లిస్తారు. ఆంక్షల సమయంలో పంజాగుట్ట, ఖైరతాబాద్ చౌరస్తా, సోమాజిగూడ చౌరస్తా, ఇక్బాల్ మినార్ చౌరస్తా, రవీంద్ర భారతి చౌరస్తా, బషీర్‌బాగ్ చౌరస్తా, బిజెఆర్ విగ్రహం చౌరస్తా, గన్‌ఫౌండ్రీ చౌరస్తా, నాంపల్లి, లిబర్టీ, అసెంబ్లీ, మోజంజాహీ మార్కెట్, హైదర్‌గూడ చౌరస్తాలలో జనం ఎక్కువగా వుండే అవకాశాలు న్నాయి. ఈ సమయంలో ఈ జంక్షన్లలో ప్రయా ణాలు రద్దు చేసుకోవడం లేదా మరో మా ర్గంలో వెళ్లడమో చేయాలని ట్రాఫిక్ చీఫ్ కోరారు. ఆంక్షల సమయంలో వాహనదారులు ఇబ్బందులు ఎదు ర్కొంటే 9010203626 నంబర్‌కు ఫోన్ చేయా లని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో ఆస్ట్రేలియన్ హైకమిషనర్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** ఆస్ట్రేలియన్ హై కమిషనర్ ఆఫ్ ఇండియా ఫిలిప్ గ్రీన్ మంగళవారం సచివాల యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తెలం గాణలోని విద్య అభివృద్ధి కార్యక్రమాలు, ఎకో టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలు, వ్యవసాయంలో అధునాతన సాంకేతిక విధానాలపైనా ఇరువురి మధ్య కాసేపు చర్చ జరిగింది. హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు డైరెక్ట్ కనెక్టివిటీ మెరుగు పడాలని అభిలషించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ సందర్భంగా సిఎం వెంట ఉన్నారు.

## బిసిలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయండి



సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో బిసిలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ముఖ్యంగా పంచాయితీ రాజ్ రిజర్వేషన్లు 20శాతం నుంచి 42శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్. కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్‌లోని సిఎం కార్యాలయంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జకృష్ణ, నేషనల్ యూత్ ప్రెసిడెంట్ గవ్వల భరత్‌కుమార్‌లతో కలిసి 17డిమాండ్లతో కూడినవినతిపత్రం అందజేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేస్తామని సిఎం చెప్పడాన్ని స్వాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కులాల లెక్కలు తీసి విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం 52శాతానికి పెంచాలని కోరామన్నారు. అలాగే బిసిలకు క్రిమిలేయర్ ఎత్తివేయడంతోపాటు బిసిబంధు పెట్టి 10లక్షలు ఇవ్వాలని, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ, పిజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీల్లో చదివే విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్దరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇస్తున్నట్లుగానే బిసి, ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తిఫీజులు మంజూరు చేయాలని కోరామన్నారు. అలాగే విదేశీవిద్య స్టైంఫండ్ స్కీమ్‌కింద అర్హులందరికీ స్టైఫండ్ ఇవ్వడానికి 300కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని కోరామన్నారు. ప్రతిఅసెంబ్లీ నియో జకవర్గానికి బిసి గురుకులం, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలని సిఎంను కోరినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.

## సిద్దిపేట రంగంలోకి మైనంపల్లి హన్మంతరావు!

### పార్టీ శ్రేణుల మంతనాల్లో సంకేతం

### ఫిబ్రవరి 5న ముహూర్తం ఖరారు

### భారీ ర్యాలీకి హస్తం శ్రేణుల ఏర్పాట్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శాసనసభ ఎన్నికల ముందు తిరుమలలో చేసిన శపథాన్ని నెరవేర్చడానికి సిద్ది పేటపై దృష్టి సారించినట్లు తెలుస్తుంది. మైనంపల్లి హన్మంతరావు గత శాసనసభ ఎన్నికల్లో తనకు తన తనయుడు రోహిత్ టికెట్ కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానికి విజ్ఞప్తి చేయగా పార్టీ అధిష్టానం ఇద్దరికి టికెట్లు ఇవ్వడం కుదరదని నిరాకరించడంతో మైనంపల్లి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి తన తనయుడితో పాటు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయ ం తెలిసిందే. ఈ క్రమంలో తన కుమారుడు రోహిత్‌కు టికెట్ రాకుండా ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రి హరీష్‌రావే అడ్డుపడ్డాడని అయన అరోపణలు సైతం చేశారు. దీంతో హరీష్‌రావుపై ప్రతి కారం తీర్చుకోవడానికి మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. వచ్చే నెల 5న సిద్దిపేటకు రావడానికి అయన ముహుర్తం ఖారారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించడానికి సన్నహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. 5న భారీ కాన్వాయ్‌తో సిద్దిపేటకు చేరుకొని పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సహం నింపడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది.

త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటపై దృష్టి సారించడంతో రాజకీయాలు ఒక్కసారి వెడెక్కనున్నాయి. ఇప్పటికే సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇప్పటికే క్యాంపు కార్యాలయం నిర్మించుకోవడానికి స్థలం సైతం కొనుగోలు చేసినట్లు సమాచారం. ఈనెల 5న క్యాంపు కార్యాలయా నిర్మాణానికి భూమి పూజా చేసే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మైనంపల్లి గతంలో టిడిపి జిల్లా అధ్యక్షులుగా, మెదక్ ఎమ్మెల్యేగా పని చేశారు. ఈ క్రమంలో అయనకు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వ్యక్తి గత పరిచాయలు ఉన్నాయన్న చర్చ జరుగుతుంది. ట్రబుల్ షుటర్‌గా పేరున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఎదుట మైనంపల్లి హన్మంతరావు వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూద్దాం.

# డ్రగ్స్‌ఫ్రీ హైదరాబాదే ఇందిరమ్మ రాజ్యలక్ష్యం

**బిఆర్ఎస్ పాలనలో జరిగిన దోపిడీని జనం ముందు పెడతాం**

**నోటికి వచ్చినట్టు మాట్లాడటానికి సిగ్గు, బుద్ధి ఉందా?**

**ఆ పార్టీ నాయకులపై డిప్యూటీ సీఎం భట్టి ధ్వజం**



**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** డ్రగ్స్‌ఫ్రీ నగరంగా హైదరాబాద్‌ను మార్చడమే ఇందిరమ్మరాజ్య లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క అన్నారు. మంగళవారం సికిందరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జూబ్లీహిల్స్,సనత్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ బూత్ కమిటీ నాయకుల సమావేశంకు భట్టి విక్రమార్క హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన బూత్‌లెవల్ కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ పరిపాలన అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి సంక్షేమం తప్ప డ్రగ్ భూతం ఉండకుండా చేస్తామని ప్రజలకు ఆరోగ్యకరమైన ఆర్థిక ప్రమాణాలతో కూడన జీవనశైలిని కలిగించే భరోసాను ఇస్తామని ఆయన వివరించారు.హైదరాబాద్‌లో పబ్‌లలో డ్రగ్ విక్రయించకుండా నియంత్రణచర్యలు కట్టుదిట్టంగా చేస్తామని ఆయన తెలిపారు. ప్రాంతాలు మతాలపేరిట విభజన రాజకీయాలుచేసే వారి పట్ల కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రతిపౌరుడికి రక్షణ కల్పిండం ఇందిరమ్మ రాజ్యంలో మొదటి ప్రాధాన్యత అంశం అని ఆయన తెలిపారు. ప్రజలమాన ప్రాణాలకు రక్షణ కల్పించడానికి ధన మాన ప్రాణాలను కాపాడటానికి పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచామని ఆయన తెలిపారు. పోలీసు రెవెన్యూ, హెల్త్,సివిల్‌స్లయ్, జిహెచ్ఎం అన్నివ్యవస్థలను జవాబుదారిగా పనిచేసేలా ప్రభుత్వం నిర్ణయంతీసుకొందని వివరించారు. హైదరాబాద్, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం మూసి నది ప్రక్షాళన చేయడం, హైదరాబాద్ సుందరీకరణ చేయడం ప్రణాళిక బద్ధంగా జరుగుతుందని ఆయన తెలిపారు. దేశాన్ని ఏకం చేయడానికి, ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదన్ని కాపాడటానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నాడని ఆయన భావాలను సందేశాన్ని గడపగడపకు తీసుకొని ప్రతిగడగడపకు కార్యకర్తలు వెళ్లాలని ఆయన కోరారు. లౌకికవాదం కలిగిన దేశంలో ఇక్కడ పుట్టిన బిడ్డ ఇక్కడి వాడేనని మతంపేరుతో రాజకీయాలు చేయడం తగదని ఆయన అన్నారు. మతంపేరుతో విభజించి వైష్యమాలను పెంచకూడదని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిన రీతిలోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని రాజీవ్ ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచామని రాష్ట్ర వ్యాప్తంగా 10.50 కోట్ల మంది మహిళలు ఆర్టీసిలో ప్రయాణం చేశారు. వచ్చే నెలరోజుల్లో మరో రెండు పథకాలను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజలందరికి ఆరు గ్యారెంటీలు అందేలా చూడాలని కోరారు. బిఆర్ఎస్ పాలకులు నలభై రోజుల నిండకముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్యారెంటీలు అమలు చేయడంలేదంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడటానికి సిగ్గుఉందా? బుద్ధి ఉందా? అంటూ భట్టీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదను వనరులను గత బిఆర్ఎస్ పాలకులు దోపడిచేశారని ఆరోపించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల కాల్పులు

**ముగ్గురు జవాన్ల మృతి**

**భద్రాచలం, ప్రభాత వార్త:** ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దులోని టేకల్ గూడెం గ్రామంలో మంగళవారం సాయంత్రం మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్ల మృతి చెందగా, మరో 14 మంది గాయపడ్డారు. టేకల్‌గూడెం గ్రామం బీజాపూర్, సుక్మా జిల్లాల సరిహద్దులో ఉంది. నక్సల్స్ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో క్యాంపును ఏర్పాటు చేశాయి. ఇది స్థానికులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని, శిబిరాన్ని ఏర్పాటు చేసిన తర్వాత, జొనాగూడ, అలిగూడ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ కోబ్రా, జిల్లా రిజ్వర్ గ్రూపులు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ల సిబ్బందితో కూడిన బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు.

**శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానము**
ధర్మపురి పట్టణం-జగిత్యాల జిల్లా
ఆర్.సి.నెం.18/2024 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 30.01.2024
తేది: 01.04.2024 నుండి 31.03.2025 వరకు ప్రొవిజన్ సప్లయి గూర్చి టెండర్ వివరాలకై https://tender.telangana.gov.in నందు చూడగలరు. షెడ్యూల్స్ ప్రారంభము తేది: 31.01.2024, షెడ్యూల్స్ ముగింపు తేది: 12.02.2024, టెక్నికల్ ఓపెనింగ్ తేది: 12.02.2024, ప్రైస్ బిడ్ ఓపెనింగ్ తేది: 12.02.2024.
సం/- కార్యనిర్వహణాధికారి
DIPR.No.9883-PP/CL/Advt/1/2023-24, తేది: 30.01.2024

తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘం సిరిసిల్ల, జిల్లా : రాజన్న సిరిసిల్ల**
Roc. No. E1/3001/2024, కొటేషన్ ప్రకటన తేది: 30.01.2024
పురపాలక సంఘం, సిరిసిల్ల-సిరిసిల్ల పట్టణంలో సానిటేషన్ నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ కొరకుగాను అవసరమగు ట్రాక్టర్లు మరియు ట్రాక్టర్ ట్రాలీలు కొనుగోలు చేయుటకుగాను ఆసక్తి గల తయారీదారులు/ఆథరైజ్డ్ డీలర్ల నుండి టెక్నికల్ స్పెసిఫికేషన్‌తో సహా యూనిట్ రేటు కొరకు కొటేషన్లు కోరనైనది. పైన తెలిపిన రేట్లు తేది: 02.02.2024 రోజున సా.4.00గం.ల వరకు మీ యొక్క కోట్ చేసిన రేట్లు సీల్డ్ కొటేషన్లు ఇంజనీరింగ్ విభాగం, సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయం యందు సమర్పించగలరు.
DIPR.No.9879-PP/CL/Advt/1/2023-24 తేది:30.01.2024 సం/-.కమిషనర్, పురపాలక సంఘం, సిరిసిల్ల.

తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం: 2/AEE/PA to EE/EE/2023-24, తేది: 27.01.2024
2 నం॥ల పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నుండి 30.01.2024 సా॥04.00 గం. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 06.02.2024న లేదా ముందు మ॥3.30 గం. వరకు. 2) తదుపరి వివరాలు https://tender.telangana.gov.in/
సం/- జిల్లా (R&B) అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), (R&B) డివిజన్, JS భూపాలపల్లి
DIPR.No.2569-DP/CL/Advt/1/2023-24, తేది: 30.01.2024

తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘం సిరిసిల్ల, జిల్లా : రాజన్న సిరిసిల్ల**
No.E1/SRCL/e-proc.25/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 29.01.2024
పురపాలక సంఘం, సిరిసిల్ల కమిషనర్‌గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలువడం జరిగినది.

| | | | |
|---|---|---|---|
| ➤ | మొత్తం పనులు | : | (10) |
| ➤ | మొత్తం పనుల విలువ | : | రూ.51.68 లక్షలు |
| ➤ | బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం | : | తేది: 31.01.2024 ఉ.11.00గం. |
| ➤ | బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం | : | తేది: 07.02.2024 సా.4.00గం. |

ఇతర వివరముల కొరకు www.tender.telangana.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించగలరు. **Quotation Notice** పురపాలక సంఘం, సిరిసిల్ల-పట్టణంలోని పలు పనులకు ఎస్టిమేషన్లు తయారు చేయుటకుగాను యూనిట్ యొక్క రేట్లు SSR లో లేని కారణంగా ఈ క్రింద తెలిపిన వాటికి కొటేషన్లు కోరనైనది. 1. సిరిసిల్ల పట్టణంలో గల విద్యానగర్ పంప్ హౌజ్ వద్ద ఇంటేక్ వెల్‌లో కొత్తగా సబ్ మెర్సిబుల్ పంప్ సెట్టులు డిజైన్ చేసి బిగించుటకు యూనిట్ రేటు కొటేషన్. 2. సిరిసిల్ల పట్టణంలో గల మొదటి బైపాస్‌లోని నర్సింగ్ కళాశాల వద్ద మరియు సిద్దిపేట రోడ్డులోని పోలీస్ స్టేషన్ వద్ద జంక్షన్ అభివృద్ధి మరియు సుందరీకరణ కొరకు యూనిట్ రేటు కొటేషన్. పైన తెలిపిన రేట్లు తేది: 02.02.2024 రోజున సా.4.00గం.ల వరకు మీ యొక్క కోట్ చేసిన రేట్లు సీల్డ్ కొటేషన్లు ఇంజనీరింగ్ విభాగం, సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయం యందు సమర్పించగలరు.
DIPR.No.9867-PP/CL/Advt/1/2023-24 తేది:30.01.2024 సం/-.కమిషనర్, పురపాలక సంఘం, సిరిసిల్ల.

## ఎస్‌బిఐ లైఫ్‌లో మరో రెండు కొత్త పథకాలు

**ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ స్ట్రాటజీ ప్రెసిడెంట్ అభిజిత్**

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టింది. ఎస్‌బిఐ లైఫ్ సరళ్ స్వధన్ సుప్రీం, ఎస్‌బిఐ లైఫ్ స్మార్ట్ స్వధన్ సుప్రీమ్ అనే రెండు కొత్త పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ స్ట్రాటజీ ప్రెసిడెంట్ అభిజిత్ గులానికర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త ఉత్పత్తులు వినియోగదారుల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీరుస్తాయన్నారు. ప్రీమియం చెల్లింపు నిబంధనలు, పాలసీ వ్యవధి తదతర వాటిని ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తాయని చెప్పారు. వినియోగదారులకు తమ ప్రియమైన వారి ఆర్థిక రక్షణను నిర్ధారించడానికి సరసమైన లైఫ్ కవర్‌ను అందించే బీమా పరిష్కారాలను ఆవిష్కరించడం ఎస్‌బిఐ గర్వకారణమన్నారు.

# అవినీతిలో దిగజారుతున్న భారత్ ర్యాంక్!

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రపంచ అవినీతిసూచీలో భారత్‌మరింతగా దిగజారిపోయింది. 2022 కంటే 2023లో ఎనిమిది స్థానాల దిగువకు మారిపోయింది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్



నివేదికప్రకారం 2023 ఏడాదికిగాను మొత్తం 180 దేశాల్లో భారత్ 93వ స్థానంలోనిలిచింది. 2022లో భారత్ 85వ ర్యాంక్‌తో ఉంది. ప్రపంచంలోని వివిధ దేశాల్లోప్రభుత్వరంగ అవినీతిస్థాయి ప్రామాణికంగాట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్‌ప్రతి ఏడాది ఈ నివేదికను రూపొందిస్తుంది. తాజాగా 2023కు సంబంధించిన నివేదికను వెల్లడించింది. అవినీతిస్థాయిని బట్టి దేశాలకు 100పాయింట్ల వరకూ స్కోరు ఇస్తుంది. అత్యంత అవినీతి ఉన్న దేశానికి జీరో స్కోర్, అవినీతి రహిత దేశానికి 100 స్కోర్‌ను కేటాయిస్తుంది. ఈ ఏడాది సంస్థ భారత్‌కు 39 స్కోర్ ఇచినచంది. దాంతోభారత్ 93వ ర్యాంక్‌లో నిలిచింది. గత ఏడాదివ 40 స్కోర్‌తో 85వ ర్యాంక్‌లో ఉంది. ఇక దక్షిణాసియా దేశాల్లో పాకిస్థాన్ శ్రీలంక అత్యంత అవినీతి పేరుకున్న దేశాలుగా నిలిచాయి. శ్రీలంక 115వ ర్యాంకు, పాకిస్థాన్ 133వ ర్యాంకులో ఉన్నాయి. బంగ్లాదేశ్ 149వ ర్యాంకులో ఉన్నప్పటికీ గతంతో పోలిస్తే ఇపుడు అవినీతి భారీ ఎత్తున తగ్గుముఖం పట్టిందని సర్వేసంస్థ చెప్పింది. అవినీతి నిర్మూలన కోసం చైనా శరవేగంగా చర్యలు చేపట్టింది. గడచిన దశాబ్దకాలంలోచైనా ఏకం గా 30.70 లక్షలమంది ప్రభుత్వ అధికారులకు శిక్షలు విధించింది. దాంతో ప్రస్తుతం చైనా 76వ ర్యాంకుతో ఉంది. మరోవైపు న్యూజిలాండ్, సింగపూర్‌దేశాలు వరుసగా 3,5 ర్యాంకులతోజాబితాలో టాప్‌ప్లేస్‌లో ఉన్నాయి. అవినీతి నిర్మూలన చర్యలతో అస్ట్రేలియా 14, హాంకాంగ్ 14, జపాన్ 16, భూటాన్ 26, తైవాన్ 28, దక్షిణకొరియా 32వ ర్యాంకులతో కొనసాగుతున్నాయి.ఇక పోతే అత్యంత అమానవీయ పాలనవల్ల అఫ్ఘనిస్తాన్ 162వ ర్యాంకుతో జాబితాలో అట్టడుగున ఉన్నది. మైన్మార్‌కూడా శ్రీలంకతో సమంగా 162వ ర్యాంకులోనే ఉంది. నియంత కిమ్‌పాలనలోని ఉత్తరకొరియా 172వ ర్యాంకుతో జాబితాలో మరింత అధ్వాన్నంగా ఉంది.

# ఇంద్రవెల్లిలో భారీ బహిరంగసభతో ఎన్నికల శంఖారావం

**ఇంద్రవెల్లిలో అమరుల స్మృతివనం నిర్మిస్తాం**

**గాంధీభవన్‌లో ఇంద్రవెల్లి సభపై సమీక్షా సమావేశం**

**హైదరాబాద్,జనవరి 30,ప్రభాతవార్త:** ఇంద్రవెల్లి ఫిబ్రవరి 2నభారీ బహిరంగసభను ఏర్పాటు చేసి లోకసభ ఎన్నికల శంఖారావం మ్రోగిస్తామని గతంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కూడా అక్కడి నుంచి ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రారంభించారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఫిబ్రవరి2వ తేదిన ఇంద్రవెల్లి లో జరుగబోయే సభ ఏర్పాట్లపై గాంధీభవన్‌లో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో మరో వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే ఎడ్మబొజ్జ, మోత్కుపల్లి నర్సింహులు, ఆదిలాబాద్ దేవుడిపేరుతో మతం పేరుతో రాజకీయాలకు పాల్పడేవారిని గద్దె దించడానికి ఈ సభ ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతివనం కడుతామ ఆయన తెలిపారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సిఎం కేస్లాపూర్ దేవాలయం సందర్శిస్తారని తెలిపారు. ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలను సిఎం కలుస్తారని ఆయన తెలిపారు. టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే సువెందు రాహుల్‌పై చేసిన వ్యాఖ్యలపై బేగంబజారు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామని తెలిపారు. ఇంద్రవెల్లి రేవంత్ సభతో కేంద్రంలో మోడీ సర్కార్ పతనం ఖాయమని ఆయన తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో రాహుల్ యాత్రకు మంచి స్పందన వచ్చిందని ఆయనతెలిపారు. అసోం ముఖ్యమంత్రి అడ్డుకున్నారని ఆరోపించారు. ఇంద్రవెల్లి సభతో ఇక లోకసభ ఎన్నికల ప్రచారం మొదలవుతుందని ఆయన తెలిపారు. మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ దళితబంధుపాలసి బాగుంది కానీ ఆచరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమ్ముకున్నారని ఆరోపించారు. కెసిఆర్ కెటిఆర్ మాటలు ఆపివేయాలి .వ్యాపారుల కోసమే బిఆర్ఎస్ పార్టీ పాలన సాగిందని ఆయన అన్నారు. ఇంద్రవెల్లి జనసమీకరణ అంశంపై కూడా చర్చ జరిగింది.

## అభ్యర్థుల ఎంపిక అధిష్ఠానానిదే

**హరీష్‌చౌదరి చైర్మన్‌గా కమిటీ**

**అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ**

**టిపిసిసి చీఫ్, సిఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 30,ప్రభాతవార్త:** పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా అధిష్ఠానందేనని లోక్‌సభ ఎన్నికలలో మంచి ఫలితాలు పొందేందుకు స్థానికంగా మనం కలిసికట్టుగా పోరాటం చేయాలని ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ మంగళవారం ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైంది ఏఐసిసి అధ్యక్షుడికి లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక బాధ్యతను అప్పగిస్తు తీర్మానం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టగా అందరు ఆమోదం తెలిపారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**ఇప్పటివరకు 40వేలకుపైగా దరఖాస్తులు**

**దరఖాస్తులు స్వీకరిస్తున్న నోడల్ ఆఫీసర్ దివ్య**

**హైదరాబాద్, జనవరి 30,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యలు చెప్పుకునేందుకు రాష్ట్రం నలుమూలలనుంచి పెద్దఎత్తున జనం ప్రజావాణి కార్యక్రమానికి తరలివస్తున్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి విశేషస్పందన వస్తుంది. ప్రజావాణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 40వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ ఆఫీసర్ దివ్య తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఉదయం 5గంటలనుంచే జనం క్యూకట్టారు. మధ్యాహ్నం 1గంటవరకు దాదాపు 1200దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, నర్సులు, ధరణి, ఆరోగ్యం, నిరుద్యోగం, షుగర్ ఫ్యాక్టరీ పున: ప్రారంభం, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, 317 ఇబ్బందులు వంటి అంశాలపైనే ఎక్కువగా అర్జీలు వచ్చాయి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తొలగించిన 26బిసికులాలను మళ్ళీ చేర్చాలని నల్గొండ నుంచి వచ్చిన గౌర సామాజిక వర్గానాకి చెందిన వారు డిమాండ్ చేశారు. అలాగే కొడంగల్ నుంచి వచ్చిన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్స్ రిపేరింగ్ వర్కర్లు తమను విద్యుత్‌శాఖలో విలీనం చేసి ఆర్టిజన్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత 25ఏళ్లనుంచి నెలకు 7-8వేల జీతంతో పనిచేస్తున్నామని రాష్ట్రంలో 2వేలమంది కార్మికులు ఈపిఎఫ్,పిఎఫ్ వంటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అందరికీ వెలుగులు పంచుతున్న తాము చీకట్లో గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



## అల్వాల్‌లో ది వర్ధమాన్ మహిళా కోఆపరేటివ్ బ్యాంకు సేవలు

**లోతుకుంట బ్రాంచి తరలింపు.. సేవలు అందుబాటులోకి**

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ది వర్ధమాన్ మహిళా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ లోతుకుంట బ్రాంచిని తరలించి అల్వాల్‌లో ప్రారంభించారు. అల్వాల్ మెయిన్‌రోడ్‌లో బ్రాంచిని డైరెక్టర్ శాతిలాల్ దాగా చేతులమీదుగా ప్రారంభించారు. అల్వాల్ మెయిన్‌రోడ్డులోని కెఆర్ ఆర్కేడ్‌లో నూతన భవన సముదాయంలో బ్రాంచి సేవలను అందుబాటులోకి తెచ్చారు. పూర్తిస్థాయిలో ఎయిర్ కండిషనింగ్తఓ సకల సౌకర్యాలతో బ్రాంచిని ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ రితీష్‌కుమార్ దాగా మాట్లాడుతూ వినియోగదారుల సేవలకు, అనువైన బ్యాంకింగ్‌కు తామెప్పుడు కట్టుబడి ఉంటామని చెప్పారు. ఖాతాదారులు, వినియోగదారులు బ్యాంకు సేవలను వినియోగించుకొని ఆదరించాలని కోరారు.

## ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ ల్యూ పద్మభూషణ్ అవార్డు స్వీకరణ

**అభినందిస్తూ సిఎం రేవంత్ లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** ఫాక్స్‌కాన్ చైర్మన్, సీఈవో యంగ్ ల్యూ ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ అవార్డును స్వీకరించటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యంగ్ ల్యూకు అభినందనలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి లేఖ రాశారు. భారత దేశానికి యంగ్ ల్యూ అందిస్తున్న సేవలు విశిష్టమైన గుర్తింపు పొందుతున్నాయని ప్రశంసిం చారు. ప్రపంచంలో సెమి కండక్టర్ టెక్నాలజీ విప్లవంలో అత్యంత కీలకమైన భాగస్వామ్యం అందించిన ప్రత్యేకతను చాటుకున్నారని అభినందించారు. ఈ కృషిలో ఫాక్స్‌కాన్ భాగస్వామి కావటం తమకు ఆనంద దాయకమని అన్నారు. భారత దేశానికి వచ్చినప్పుడు హైదరాబాద్ నగరానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

### ప్రభుత్వ క్యాలెండర్‌ను విడుదల చేసిన సిఎం రేవంత్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా విడుదల చేసే 2024 ప్రభుత్వ క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం సచివాలయంలో క్యాలెండర్-2024 ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

### సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు ఆసుపత్రుల యజమానులు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో మంగళవారంనాడు మర్యాదపూర్వకంగా పలువురు ఆసుపత్రుల యజమానులు కలిశారు. ఆపోలో ఆసుపత్రి ఎక్జుక్యూటీవ్ వైస్ చైర్‌పర్సన్ శోభనా కామినేని, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతరెడ్డి, స్టార్ ఆసుపత్రి ఎండీ పద్మశ్రీ మన్నెం గోపీచంద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గుడిపాటి రమేశ్ తదితరులు సిఎంను రేవంత్‌రెడ్డి కలిశారు.

### సిఎం రేవంత్‌ను కలిసిన బార్ కౌన్సిల్ సభ్యులు

పేద న్యాయవాదులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి, కౌన్సిల్ సభ్యులు కలిశారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో ఆయనను కలిశారు.

## చర్లపల్లి, సికిందరాబాద్, మౌలాలి రైల్వేస్టేషన్‌లకు అదనపు భూమి కేటాయించండి

**సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

**హైదరాబాద్, జనవరి 30 ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభా, ప్రయాణికుల రాకపోకల దృష్ట్యా హైదరాబాద్ నగరంలో మూడు ప్రధాన రైల్వే స్టేషన్‌లు కాచిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లపై అధిక భారం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా నగర పరిధిలోని చర్లపల్లి రైల్వేషన్ వద్ద కొత్త టెర్మినల్‌ను నిర్మించాలని భారతీయ రైల్వే సంకల్పించింది. తదనుగుణంగా మార్చి 2024 చర్లపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో టెర్మినల్ నిర్మాణం, అదనపు ప్లాట్ ఫారంల నిర్మాణంతో సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతూన్నయి. రైల్వే స్టేషన్‌ల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండగా, రైల్వేస్టేషన్ వెలుపల ఇరువైపులా ప్రయాణికులు, వాహనాలు రైల్వేస్టేషన్‌కు రాకపోకలు సాగించడానికి వీలుగా అప్రోచ్ రోడ్డును విస్తరించాల్సి ఉందని ఈ నేపథ్యంలో మూడు ఎకరాలు, ఎంఎంటిఎస్ ప్లాట్‌ఫాంవైపు 2.7 ఎకరాల అదనపు భూమిని పార్కింగ్ కోసం కేటాయించాలన్నారు. చర్లపల్లి టెర్మినల్‌కు నీటి సరఫరా కనెక్షన్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం ప్రకారం రూ.4కోట్ల రూపాయలను రైల్వేశాఖ ఇప్పటికే జమ చేసిందన్నారు. ఈ నీటి కనెక్షన్‌ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలన్నారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-02-24) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PV97GOL5683332, 6025160, 6032445, 6041133, 6061980, 6124743, 6124374, 6132137, 6142938, 6158980, 6167028, 6177364, 6188485, 6247521, 6251458. ఆర్మూర్ జిఐ; PB56GOL5807793, 5925017, 6034764, 6061822, 6106979, 6157984, 6206437, 6217687. బాన్స్‌వాడ కామరెడ్డీ జీఎల్; P55MSGL6164819. భద్రాచలం ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73GOL6032504, 6034094, 6083699, 6250834, 6249740, 6268406. భోధన్ నాందేడ్ మైన్ రోడ్ జీఎల్; P90HGOL5588750, 5801442, 5905847, 5945461, 5945175, 6041116, 6076264, 6072171, 6092271, 6093560, 6130693, 6178174, 6188076, 6209555. భోంగీర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; P93HSGL6200696, 6258336, 6256023, 6267066. భూపాలపల్లి జయశంకర్ స్టాచ్యూ జీఎల్; PZ34GOL5516242, 6033614, 6072246, 6208226. (16-02-24) గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; P4J7GOL5567366, 5875261, 5924758, 6073159, 6090689, 6143243, 6182591, 6177779, 6197494. గజ్వేల్ పీడ్చేడ్ జీఎల్; P99CGOL5720519, 6115581, 6122415, 6209757, 6227504, 6224617, 6241651, 6241574, 6242448. గోదావరిఖని కళ్యాణ్ నగర్ జీఎల్; P6W4GOL6073501, 6113022, 6192036, 6191257, 6268926. హాలియా దేవరకొండ మైన్ రోడ్ ; P96UGOL5317343, 5484167, 5785849, 6076084, 6090244, 6123188, 6140619, 6268509, 6265445. హుస్నాబాద్ అక్కన్నపెట్ చౌరాస్తా జీఎల్; P59MGOL6075872. (17-02-24) ఇబ్రాహింపట్నం; P19WGOL5844864, 6134234, 6178550, 6226070, 6256952, 6258302. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PZ29GOL6042929, 6165715, 6225239, 6267526. కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; P71MGOL5538057, 5549199, 5560219, 5650738, 5684475, 5705898, 5730179, 5755165, 5808987, 5863572, 5868179, 5915905, 6060536, 6083867, 6123093, 6131870, 6208898, 6224624, 6246837, 6265129. కామరెడ్డి జీఎల్; P86QGOL5484100, 5580290, 5635672, 5635098, 5644158, 5746856, 5809923, 5815308, 5817077, 5883371, 5996824, 6053836, 6059598, 6074367, 6093645, 6123834, 6140280, 6140442, 6159095, 6164889, 6169619, 6182303, 6199758, 6209542, 6219792, 6219552, 6229358, 6225761, 6251888, 6251294, 6260529, 6264826. కరీంనగర్ జీఏసీ టవర్స్ జీఎల్; P565GOL5464341, 6094941, 6101954, 6259033. ఖమ్మం జీఐ; PB54GOL5397795, 6024521, 6060335, 6093680, 6165029, 6182074, 6187574, 6265451. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; P546GOL6050715, 6092077, 6142198, 6151204, 6155840, 6183482. కిచ్చ బరేల్లీ రోడ్ I; P41EGOL5547782, 5611896, 6053485. కొత్తగూడెం మధుర బస్తి జీఎల్; P7B6GOL6106234, 6181078, 6180896, 6206595, 6218530. (19-02-24): మహబూబాబాద్ టీఎల్; P89HGOL5591528. మంచిర్యాల హైదరాబాద్ రోడ్ I; P544GOL6041498, 6142345, 6219421, 6249353. మణుగూరు అశోక్ నగర్ జీఎల్; P21QGOL5744041, 6034164, 6043776, 6197544, 6267512. మెదక్ టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్ జీఎల్; P92HGOL5752296, 5821490. మిర్యాలగూడ; P7B7GOL4660002, 5455892, 5814190, 5943085, 6034367, 6066976, 6085070, 6081652, 6102446, 6126984, 6188271, 6207588, 6242461, 6265833. నాగర్‌కర్నూల్; P21DSGL6220291, 6229188, 6250013. నల్గొండ; P558SGL6123832, 6167502, 6197414. నర్సంపేట జయ శ్రీ థియేటర్ జీఎల్; P23DGOL6105329, 6190159, 6206696. నిర్మల్ గంగా కాంప్లెక్ జీఎల్; PU60GOL6081266, 6143773, 6211296, 6237190, 6267555. నిజామాబాద్ జీఎల్; PB94GOL6072546, 6108256, 6192597, 6226790, 6250040. నిజామాబాద్ వినాయక్ నగర్ జీఎల్; P561GOL6026534, 6100703, 6125591, 6147182, 6187220, 6215500. (20-02-24) పట్టన్‌చెరు; PY29GOL5816301, 6072598, 6181775, 6199737. పెద్దపల్లె సుభాష్ నగర్ కామన్ రోడ్ జీఎల్; PZ33GOL5628063, 5763743, 6023257, 6082249, 6133233. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; P91HGOL6034728, 6105591, 6178669, 6227210. సహద్‌నగర్ వెంకటేశ్వర కాలోనీ జీఎల్; P22DGOL5973848. సంగారెడ్డి; P4D3GOL6024424, 6024375, 6072329, 6083646, 6092749, 6101880, 6114238, 6131909, 6148746, 6226182. సతుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; P94HGOL5132507, 5844696, 5918816, 6141522, 6150781, 6182603, 6181509, 6206985, 6206660. (21-02-24) శంషాబాద్; PY30GOL6100960, 6107200, 6123629, 6139951, 6190738, 6219140, 6249314, 6266087. సిద్దిపేట్ మెదక్ రోడ్ జీఎల్; PU57GOL6082140, 6085272, 6122916, 6199743, 6248807, 6249878. వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PU55SGL6225212. వరంగల్ జీఎల్; P04IGOL5790601, 6023894, 6071977, 6249824. వరంగల్ జీఎల్ రెండు; PB55SGL6228382, 6249588, 6264816. వరంగల్ కేయూ క్రాస్‌రోడ్ జీఎల్; P592GOL6043235, 6042888, 6041890, 6054557, 6073947, 6082519, 6093775, 6121569, 6149765, 6158802, 6226395, 6227381, 6225684, 6250500, 6266530. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; P20QGOL6093581, 6241321.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మహాశివరాత్రికి గోపీచంద్ 'భీమా'



మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ భీమా.. ప్రమోషనల్ యాక్టివిటీస్ ఇటీవలమేకర్స్ ఫస్ట్ ఆఫర్‌ను లాచ్ చేయటంతో ప్రారంభ మయ్యాయి.. ఫస్ట్ ఆఫర్ వీడియో అందరినీ ఆశ్చర్య పరిచింది.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. గోపీచంద్ రూత్‌లెస్ పోలీసుగా కన్పించారు.. ఫస్ట్ ఆఫర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది, ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్‌తో సినిమా రిలీజ్ తేదీని ప్రకటించారు. పోస్టర్‌లో పోలీసు అవతార్‌లో ఫెరోషియస్‌గా కన్పించారు గోపీచంద్,, భీమా మహాశివ రాత్రికి మార్చి 8న థియేటర్ల లోకి రానుంది.. పండుగ సెలవులు కలిసిరాబోతున్న మాస్ సినిమాకు ఇది పర్ఫెక్ట్ డేట్ అని అంటున్నారు. ఈసినిమాలోగోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె.గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'

ఈ నగరానికి ఏమైంది? మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓమార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. అయితే తాజాగా ఈ నగరానికి ఏమైంది చిత్రంలో అతని పాపులర్ డైలాగ్ అయిన 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' టైటిల్‌తోనే అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది... వైశాలి రాజ్ హీరోయిన్., కాసుల క్రియేషన్స్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్ వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌తోపాటు చిత్రం విడుదల తేదీని తాజాగా ప్రకటించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల



చేస్తున్నారు. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు.. హాస్యనటుడగా సహాయ నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న అభినవ్ గోమఠంలోని కొత్త కోణాన్ని నటుడిలోని మరో కోణాన్ని ఈచిత్రంలో చూస్తారన్నారు. అన్నిభావోద్వేగాల మేళవింపుతో లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. ప్రతిపాత్ర ఎంతోసహజంగా ఆకట్టుకునేలా సినిమా ఉంటుందన్నారు. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. త్వరలోనే టీజర్‌ను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. తరుణ్‌భాస్కర్, ఆలీ రేజా, మొయిన్, చక్రపాణి ఆనంద్, తదితరులు నటిస్తున్నారు.

# 'మెకానిక్' లాంటి సినిమాలను ఆదరించాలి'

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ, రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్.. ముని సహేకర దర్శకత్వం వహించారు.. ఎం. నాగమున్నెయ్య నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాపి ఉపేందర్ సహనిర్మాతలు. ఈచిత్రం ఆడియో సూపర్‌హిట్ అయ్యింది.. ఫిబ్రవరి 2న ఈచిత్రం విడుదల కానుంది. ఈసంద్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకావాల్సి ఉన్నప్పటికీ ఆయన బిజీ



షెడ్యూల్‌కారణంగా యూనిట్‌ను ఇంటికి పిలిపించుకుని ట్రైలర్‌ను ఆయన విడుదలచేశారని మేకర్స్ తెలిపారు. అనంతరం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్మాత,నటుడు డిఎస్‌రావు, శ్రీకాకుళం షెర్లాక్ హోం దర్శకుడు మోహన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వీడియో లైట్‌లో సందేశమిస్తూ నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్‌బాధిత ప్రాంతమని, ఎంతోమంది జీవితాలు, దీని కారణంగా నాశనం అయ్యారన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో నల్గొండ జిల్లాను పూర్తిగా ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా చేస్తామనానన్నరు. ఈ ఫ్లోరైడ్ సమస్యను ప్రధానం తీసుకుని సమాజానికి సందేశం ఇచ్చేలా రూపొందిన మెకానిక్ వంటి సినిమాలనుప్రజలందరూ ఆదరించాలని అన్నారు. దీని ద్వారా సమాజానికి ఈ సమస్య బాధితుల బాధలు అర్థమవుతాయన్నారు.. డిఎస్‌రావు, దర్శకుడ మోహన్, నిర్మాత మున్నా, దర్శకుడు ముని సహేకర, కోప్రొడ్యూసర్స్ అయిన నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాసి ఉపేందర్, హీరో మణిసాయితేజ, తదితరులు మాట్లాడారు.



న్యూ ఈవెంట్ లుక్ : జాన్వీకపూర్

# 'ఊరుపేరు భైరవకోన..' రిలీజ్ డేట్

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరుపేరు భైరవకోన.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కిల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా సహనిర్మాత. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయాన్ని గౌరవిస్తూ, తెలుగుచలనచిత్ర పరిశ్రమ సంక్షమం కోసం మేకర్స్ మొదట ప్రకటించిన తేదీని మార్చు



చేశారు.. ఊరు పేరు భైరవ కోన ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. అదే విషయాన్ని నరపకటించటానికి మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించారు. అతని వెనుక హీరోయిన్లు కన్పించారు.. ఈచిత్రం టీజర్, ట్రైలర్ 2 చార్ట్‌బస్టర్ పాటలు నిజమనే చెబుతన్నా.. హమ్మా హమ్మాతో ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు.

# థియేటర్‌లో చూడాలని.. శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: సోహెల్

'బిగ్ బాస్'ఫేం సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీకోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్స్‌పై ఎండిపాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్ కట్ బాలరాజు' మేఘ లేఖ, సునీలన, సిది హర్మంత్, ఇంద్రజ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రంపాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. బూట్‌కట్ బాలరాజు ఫిబ్రవరి 2న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలోమేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం , హీరోలు సందీప్ కిషన్, మంచు మనోజప్, రోషన్ కనకాల, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హీరో సోహెల్ మాట్లాడుతూ, పాషా లాంటి నిర్మాత దొరకటం నా అదృష్టం అన్నారు. చాలా హార్డ్‌వర్క్‌చేసి సినిమానునిర్మించారని తెలిపారు. ఈసినిమాతో నిర్మాతల



కష్టాలు మరింతగా అర్థమయ్యాయని అన్నారు. నిర్మాత దిల్‌రాజుగారికి మా పరిస్థితి చెప్పామని, ఆయన చాలాగొప్ప మనసుతో నైజాం ఏరియా నేనుచూసుకుంటా... మీరు ఒత్తిడి తీసుకోవద్దు.. అని చెప్పారన్నారు. ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. ఏలూరు విజయ్ గారు సినిమా నచ్చి తీసుకున్నారని అన్నారు. ఫిబ్రవరి 2న థియేటర్లలో ఈచిత్రాన్ని చూడాలని తెలుగుప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్క రిస్తున్నానని అన్నారు. సందీప్‌కిషన్, హీరో మంచు మనోజ్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, హీరో రోషన్‌కనకాల, విరాజ్ అశ్విన్, దర్శకులు శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్, చిత్ర దర్శకుడు శ్రీ కోనేటి, బెక్కం వేణుగోపాల్, నిర్మాత పాషా మాట్లాడారు.

# గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1లో అర్బాజ్ ఖాన్

యువ నటుడు అశ్విన్‌బాబు హీరోగా మహేశ్వర్‌రెడ్డి మూలి నిర్మాణంలో గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రీకరణ జరుగుతున్న సంగతి తెలిసిందే.. అప్సర్ దర్శకత్వం వహిస్తునానరు. ఈచిత్రంలోకి తాజాగా బాలీవుడ్ నటుడు అర్బాజ్‌ఖాన్ అడుగుపెట్టారు. మెగాస్టార్



చిరంజీవి జై చిరంజీవ చిత్రంతో టాలీవుడ్‌కి పరిచమమైన బాలీవుడ్ నటుడు ఇటీవల మలయాళంలో సూపర్‌స్టార్ మోహన్‌లాల్ బిగ్ బ్రదర్ సినిమాలో కూడ నటించారు. చాలా ఏళ్లతర్వాత మళ్లీ ఒక తెలుగు చిత్రంలో నటించటం ఆయనకు అమితమైన సంతోషాన్నిచ్చింది..అది గంగా ఎంటర్‌టైన్ మెంట్స్ ప్రొడక్షన్ నెం1లో తెరకెక్కుతున్న ఒక డిఫరెంట్ కథలోని ముఖ్య పాత్రలో జరగటం ఇంకా ఆనందంగా ఉందంటున్నారు. ఈసందర్భంగా నిరానమత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.. అశ్విన్‌బాబు హీరోగా వైవిధ్యమైన కథతో తెరకెక్కుతోందన్నారు.మా సంస్థ మొదటి నిర్మాణంలోనే అర్బాజ్ ఖాన్ గారితో పనిచేయటం చాలా సంతోషంగాఉందన్నారు. కొత్తకథ, కథనాలతో రూపొందుతోందని తెలిపారు. న్యూఏజ్ సినిమా అన్నారు. ఆర్బాజ్ గారి పాత్ర అద్భుతంగా ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# 'గేమ్ ఆన్' ప్రీ గేమ్ ఈవెంట్

కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రవి కస్తూరి నిర్మించిన చిత్రం 'గేమ్ ఆన్'. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించారు. ఈచిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్యామీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఎపి, తెలంగాణలో చేసిన మాసివ్ ప్రమోషన్స్‌లో మూవీ టీంకు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రీ గేమ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రముఖ నిర్మాత వివేక్ కూచి



భొట్ల,నటుడు శివబాలాజీ హాజరయ్యారు. వివేక్ కూచిభొట్ల ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం బిగ్‌టిక్కెట్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈసినిమాను చూశానని, మంచి కాన్సెప్ట్‌తోబాగా తీశారన్నారు. ఫస్ట్‌టైం డైరెక్టర్‌లా ఎక్కడా అన్పించలేదన్నారు. ప్యాక్డ్ స్క్రిప్టుతో రూపొందించారని తెలిపారు. హీరో గీతానంద్ పెర్ఫామెన్స్ బాగాచేశారన్నారు. మంచి కంటెంట్‌ఉన్న సినిమాలను ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారని తెలిపారు. ఈచిత్రాన్ని కూడ ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. నటుడు శివబాలాజీ మాట్లాడూత, తాను ఇండస్ట్రీలోకి రావటానికి మూల కారణం హీరో, డైరెక్టర్ నాన్న కుమార్‌గారే అన్నారు.వీళ్లిద్దరినీ నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నానని అన్నారు. దయానంద్ అనుభవం ఉన్న దర్శకుడిగా పనిచేశారన్నారు. గీతానంద్ పేరు వెనుక కూడ ఒక స్టోరీ ఉందన్నారు. గీతా ఆర్ట్స్ ఎంత సక్సెస్ అయ్యిందో గీతానంద్ కూడ సక్సెస్‌ఫుల్ హీరోగా కొనసాగుతాడని నమ్మకం ఉందన్నారు.. నేహా సోలంకి బాగా నటించిందన్నారు. ఫిబ్రవరి 2న విడుదల అవుతన్న ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని, టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హీరో గీతానంద్, హీరోయిన్ నేహాసోలంకి, శుభలేఖ సుధాకర్,డైరెక్టర్ దయానంద్, నిర్మాత కస్తూరి రవి మాట్లాడారు.

**యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రాన్ని హమ్స్ టెక్‌ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్‌బీమిడి దర్శకత్వం వహించారు.. హ్యాపీ ఎండింగ్ సినిమాఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ అపూర్వరావ్ మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే...**

## జాబ్స్ సంతృప్తి ఇవ్వలేదు

మా స్వస్థలం ఒంగోలు..నాన్న ఉద్యోగరీత్యా ఫ్యామిలీ గుజరాత్ షిఫ్ట్ అయ్యాం.. నాన్న రిలయెన్స్ ఆయిల్ ఇండస్ట్రీలోవర్క్ చేసేవారు. నా బాల్యం గుజరాత్‌నే గడిచింది.. అక్కడి నుంచి కొన్నాళ్లు కువైట్ వెళ్లాం... కువైట్‌లో ప్రైమరీ ఎడ్యుకేషన్ కంప్లీట్ చేశాను. ఇండియాకు తిరిగి వచ్చాక గ్రాడ్యుయేషన్ చేసి కొంతకాలం జాబ్స్‌చేశాను.. జాబ్స్ నాకు సంతృప్తి నివ్వలేదు.. సినిమాల మీద ఆసక్తి ఉన్నా, పేరెంట్స్‌న, ఫ్రెండ్స్ ఎవరూ ఎంకరేజ్ చేసేవారు కాదు.. కొన్నాళ్లకు యాక్టింగ్‌వైపు రావాలని నిర్ణయించుకుని హైదరాబాద్‌లో దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం స్కూల్‌లో చేరి ట్రైనింగ్ తీసుకున్నా... ఆ టైమ్‌లోపరిచయమైన కొందరు అసిస్టెంట్ డైరెక్టర్స్, వారి కామన్ ఫ్రెండ్స్ ద్వారా హ్యాపీ ఎండింగ్ సినిమా ఆడిషన్స్‌కు పిలిచారు.. తెలుగు బాగా మాట్లాడే అమ్మాయి కావాలి.. బాగా పెర్ఫామ్‌చేయాలి అనేది వాళ్ల రిక్వైర్‌మెంట్..నేను తెలుగమ్మాయినే..నేను చేసిన ఆడిషన్ వాళ్లకు నచ్చి ఈసినిమాలో హీరోయిన్‌గా తీసుకున్నారు.. దీనికంటే ముందే చాలా సినిమాలకు ఆడిషన్ చేశాను.. నేను వారికి నచ్చినా డిఫరెంట్ రీజన్స్‌వల్ల ఆఫర్స్ రాలేదు..హ్యాపీ ఎండింగ్ సినిమా కు యూత్‌ఫుల్ మూవీ అనే పేరు వచ్చింది.. కానీ సినిమాలో చాలా హ్యూమర్ , ఫన్ ఉంటాయి... ప్రతిపది నిముషాలకు బాగా నవ్వుకుంటారు.. మాకు ఆ విషయం తెలుసుకాబట్టి బయట సినిమా మీద ఎలాంటి ఇంప్రెషన్‌ఉన్నా టెన్షన్ పడటం లేదు..సినిమా చూసినవాళ్లు బాగా ఎంజాయ్ చేస్తారు.. ఎంటర్‌టైన్ అవుతారు.. ఈమూవీలో హీరోకు ఒక ప్రాబ్లమ్ ఉంటుంది..దాని వల్ల ఆయన చేయాలనుకుంటన్న పనులు చేయలేకపోతాడు.. ఈ కాన్‌ఫ్లిక్ట్‌ను హీరో ఎలా ఎదుర్కొ న్నాడు.. అందుకు అతనుచేసే ప్రయత్నాలు



హ్యూమరస్‌గా ఉంటాయి.. ఝాన్సీ, అజయ్ ఘోష్ క్యారెక్టర్‌న కూడ చాలా ఫన్ క్రియేట్ చేస్తాయి. మన సినిమా సెన్సిబులిటీస్‌లోనే హీరోయిన్‌గా నా ప్రత్యేకత చూపిం చాలని కోరుకుంటున్నాను. శ్రీలీల, సమంతలా నేను కూడ అలా వెర్సటైల్ నటిగా పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నా.. శేఖర్ కమ్ముల లాంటి దర్శకులతో పనిచేయాలని ఉంది.. నేను డ్యాన్సులు చేయగలను. చిన్నపుడే భరతనాట్యం నేర్చుకున్నాను. సింగింగ్‌లోనూ ప్రాక్టీస్ ఉంది..టీం మొత్తం పనిచేసినవాళ్లంతా దాదాపు కొత్తవాళ్లమే దర్శకుడు కౌశిక్ మా అందరి సజెషన్స్, ఆలోచనలు తీసుకునేవారు. టీం వర్క్‌గా మూవీని చేశాం.. థియేటర్‌లో ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా చూడాల్సిన సినిమా ఇది.. డైలీ లైఫ్‌లో ప్రెజర్ ఫీలయినవాళ్లు మా మూవీ చూస్తే రిలీఫ్ అవుతారు.

**కలర్‌ఫొటో, రైటర్ పద్మభూషణ్ సినిమాలతో యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు సుహాస్... కంటెంట్ ఓరియెంటెడ్‌గా వైవిధ్యమైన సినిమాలుచేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సుహాస్ హీరోగా నటించిన తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఫిబ్రవరి 2న రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఈచిత్రాన్ని జిఎ2 పిక్చర్స్ , దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించాయి.. దర్శకుడు దుశ్యంత్ కటికనేని రూపొందించారు. తాజాగా ఈచిత్రం గురించి హీరో సుహాస్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



## పూర్తి నమ్మకంతో ఉన్నాం:

గత ఏడాది ఫిబ్రవరిలో రైటర్ పద్మభూషణ్ రిలీజై మంచి సక్సెస్ అందుకుంది.. ఈ ఫిబ్రవరికి ఈచిత్రం రాబోతోంది.. ఈసినిమా కూడ విజయం సాధిస్తుందనే నమ్ముతున్నాం.. ఈ మధ్యే బాబు పుట్టాడు.. మంచి జరుగుతుందనే అన్పిస్తోంది.. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు ఎక్కువ రోజులు ప్రిపేర్ అయ్యాం.. బ్యాండ్ కొట్టటం నేర్చుకున్నా.. కథలో బాగా కనెక్ట్ అవ్వాలని అనుకున్న సీన్స్ ప్రాక్టీస్ చేశాం... రెండుసార్లు గుండు గీయించుకున్నా.. అలా రెండేళ్లపాటు ఈ ప్రాజెక్టును నమ్మి కష్టపడ్డాం.. మా నమ్మకం.. రెండేళ్ల కష్టం సక్సెస్ రూపంలో మంచి ఫలితాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం. ఈ కథలో జరిగిన ఇన్స్‌డెంట్స్ నేను రియల్ లైఫ్‌లో చూడలేదు గానీ మాడైరెక్టర్ చూపిన సంఘటనలు కథలో సగం వరకు ఉంటాయి. తను చూపినవి తనకు లైఫ్‌లో జరిగిన కొన్ని సందర్భాల స్ఫూర్తి ఈ కథలో ఉంది.. మిగతాది సినిమాటిక్ లిబర్టీ తీసుకుని చేశాడు.. ఇది 2007లో జరిగే కథ... ఈసినిమా కథ ఇంటర్వెల్ ఇరవై నిమిషాల ముందు వరకు సరదాగా సాగుతుంది.. అక్కడి నుంచి ఒక హైలోకి వెళ్తుంది... ఇంటర్వెల్ వరకు చూశాక సినిమా బాగా చేశారనిఫీల్ అవుతారు.. ఆ తర్వాత మూవీ ఎమోషనలనగా ఫీల్‌తో ఉంటుంది.. ఇప్పటివరకు నేనుచేసిన సినిమాలు సరదాగా సాగుతుంటాయి.. కలర్ ఫొటోలో ఎమోషన్ కూడ ఉంటుంది.. కానీ ఈసినిమాలో హై ఎమోషన్ ఉంటుంది. రేపు సినిమా చూవాక ఇంత ఎమోషనల్‌గా ఎలా నటించారనిమీరే అడుగుతారు.. దుశ్యంత్ చెప్పిన కథ నచ్చి వెంకటేష్ ధీరజ్‌కు, గీతా ఆర్ట్స్ వారికి విన్పించి ప్రాజెక్టు సెట్ చేశాడు..

# చాక్లెట్ మసాజ్‌తో మెరిసే చర్మం..



చర్మం ప్రకాశవంతంగా మెరవాలన్నా, నిర్జీవమైపోయిన చర్మాన్ని తిరిగి పునరుత్తేజితం చేయాలన్నా అది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగడం వల్లనే సాధ్యమవుతుంది. అందుకు చాక్లెట్ మసాజ్ చక్కగా తోడ్పడుతుంది. స్పా ట్రీట్‌మెంట్లలో భాగంగా చేసే ఈ మసాజ్‌తో డార్క్ చాక్లెట్‌తో పాటు ఏదో ఒక అత్యవసర నూనెని కూడా కలుపుతారు. ఈ మిశ్రమంతో శరీరమంతా మర్దన చేయడం ద్వారా శరీరంలోని అవయవాలన్నింటికీ రక్తప్రసరణ సరిగ్గా జరుగుతుంది. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అంతే కాదు..చాక్లెట్‌లోని కోకోవా శరీరంలో ఎండార్ఫిన్లు విడుదల చేస్తుంది. అవి చర్మం కింద దాగున్న కొవ్వుల్ని కరిగించడంలో సహకరిస్తాయి. ప్రత్యేకించి చలికాలంలో పొడిబారి పోయి నిర్జీవమైన శరీరాన్ని తిరిగి పునరుత్తేజితం చేయడానికి, కండరాల నొప్పుల్ని తగ్గించడానికి కూడా ఈ మసాజ్ చక్కగా ఉపయోగపడుతుంది. అలాగే ఇలా మసాజ్ చేసే క్రమంలో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు శరీరానికి వెచ్చదనం కూడా లభిస్తుంది.



**మలినాన్ని తొలగించడానికి....** వాతావరణంలోని దుమ్ము, ధూళి చర్మపు రంధ్రాల్లో చేరిపోయి మొటిమలు, మచ్చలు వంటివి ఏర్పడుతుంటాయి. మనం ఎంతగా రుద్ది ముఖం కడుక్కున్నా వాటి అవశేషాలు ఇంకా ఆ రంధ్రాల్లోనే ఉండిపోతాయి. అత్యవసర నూనెలతో మసాజ్ చేయించుకోవడం వల్ల అవి తొలిగే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల చర్మపు రంధ్రాల్లో ఇరుక్కుపోయిన దుమ్ము, ధూళి అవశేషాలు మెత్తబడి త్వరగా వదిలిపోయే అవకాశం ఉంటుంది. అంతేకాదు. ఇలా చేయడం వల్ల కీళ్ల నొప్పులు, కండరాల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభించే అవకాశం ఉంటుంద. మర్దన చేసే క్రమంలో శరీరానికి వెచ్చదనం కూడా లభిస్తుంది. మనసుకూ హాయిగా ఉంటుంది. ❑

# స్కేటింగ్ చేస్తూనే అయోధ్యయాత్ర !



అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం జరిగింది. శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ శుభకార్యంలో పాలుపంచుకోవడానికి రవాణా వ్యవస్థతో పనిలేకుండా.. వాహనాల సహాయం తీసుకోకుండానే. అయోధ్య చేరుకుంది. కథక్‌తో పాటు స్కేటింగ్‌లోనూ నైపుణ్యాలున్న ఆమె.. వందల కిలోమీటర్లు స్కేటింగ్ చేస్తూనే అయోధ్య చేరుకోవాని సంకల్పింపించుకుంది. ఈ క్రమంలో సుమారు 228 కిలో మీటర్ల దూరాన్ని రోలర్ స్కేట్స్ ధరించి పూర్తిచేసింది. సోనీ. ఈ నేపథ్యంలో ఈ అడ్వెంచర్ క్వీన్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

అయోధ్య రామమందిర నిర్మాణం ప్రారంభోత్సవానికి ఇప్పటికే దేశవ్యాప్తంగా చాలామంది సెలబ్రిటీలకు ఆహ్వానాలు పొంది పాలుపచ్చుకున్నారు. వారణాసికి చెందిన ప్రముఖ కథక్ నృత్యకారిణి సోనీ ఛౌరాసియా ఒకరు. అయితే అందరిలా కాకుండా వినూత్నంగా అయోధ్యకు చేరుకోవాలనుకుంది. ఈ ఆలోచనతోనే రవాణా వ్యవస్థతో పనిలేకుండా స్కేటింగ్ చేస్తూ యాత్ర పూర్తి చేయాలని సంకల్పించుకుంది. తద్వారా శ్రీరాముడిపై తనకున్న భక్తి భావాన్ని చాటుకుంది.



**నాలుగు రోజులు 228 కిలోమీటర్లు !....** వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ధామ్ నుంచి స్కేటింగ్ చేస్తూ అయోధ్య ధామ్ చేరుకోవాలని నిర్ణయించుకున్న సోనీ.. జనవరి 17న తన యాత్రను ప్రారంభించింది. తొలుత అక్కడి కాలభైరవ, కాశీ విశ్వనాథ్ దేవాలయాల్ని సందర్శించి.. దేవతామూర్తుల ఆశీర్వాదాలు తీసుకున్న ఆమె.. ముందుగా అనుకున్న ప్రదేశం నుంచే స్కేటింగ్ చేయడం మొదలుపెట్టింది. ఈ క్రమంలో నాలుగు రోజులపాటు ప్రయాణించి అయోధ్య చేరుకుంది సోనీ.. మొత్తంగా 228 కిలోమీటర్ల దూరాన్ని రోలర్ స్కేటర్లతో చుట్టేయనుంది. అయితే మధ్యలో రెండు చోట్ల కాసేపు విశ్రాంతి తీసుకోనున్నట్లు చెబుతోంది స్కేటర్. స్కేటింగ్‌తో సాహసాలు నాకు కొత్త కాదు. గతంలోనూ కశ్మీర్ నుంఇ కన్యాకుమారి వరకు స్కేటింగ్ చేసిన అనుభవం నాకుంది. ఆ సమయంలో పూర్తి స్థాయిలో సన్నద్ధమై సాహసానికి పూనుకున్నా. అయితే ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో యాత్రకు అంతరాయం కలగకుండా ముందు నుంచే వార్మప్, స్కేటింగ్ సాధన చేస్తూ యాత్రకు పూర్తిగా సిద్ధమయ్యా. ఉత్తరప్రదేశ్ జౌన్‌పూర్‌లో ఒకసారి, సుల్తాన్‌పూర్‌లో మరోసారి ఆగి విశ్రాంతి తీసుకుంటా. జనవరి 20న అయోధ్య ధామ్‌కు చేరుకుంటా.. అంటోంది సోనీ. ప్రస్తుతం ఆమె స్కేటింగ్ యాత్రలో ఆమె కోచ్, సహచరులు, వైద్యులతో కూడిన ఐదుగురు సభ్యుల బృందం భాగమైంది. వారు నిరంతరం సోనీ ఆరోగ్ య స్థితిని పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతున్నారు.

**డ్యాన్స్‌తో 'గిన్నిస్' రికార్డు !......**ఇప్పుడే కాదు.. గతేడాది స్కేటింగ్‌తో ఓ సాహస యాత్ర పూర్తి చేసింది సోనీ. కశ్మీర్‌లోని లాల్ చౌక్ నుంచి కన్యాకుమారిలోని వివేకానంద రాక్ వరకు.. సుమారు 5,011 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేసి తిరుగులేదనిపించిందామె. కథక్ నృత్యరీతిలోనూ ఆరితేరిన సోనీ.. దేశ వ్యాప్తంగా పలు నృత్య ప్రదర్శనలూ ఇచ్చింది. 2016లో ప్రపంచ రికార్డే లక్ష్యంగా 124 గంటలు నిరంత రాయంగా కథక్ నృత్యం ప్రదర్శించిందామె. ఈ అరుదైన సాహసం 'సుదీర్ఘ డ్యాన్స్ మారథాన్'గా గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించింది. తద్వారా 2011లో కేరళకు చెందిన కళా మండలం హేమలత పేరిట ఉన్న ఈ రికార్డును బద్దలుకొట్టింది సోనీ. హేమలత 123 గంటల పాటు సుదీర్ఘంగా నృత్య ప్రదర్శన చేశారు. ఇలా సోనీ రికార్డును అప్పట్లో ప్రధాని మోదీ కూడా లేఖ రూపంలో ప్రశంసించారు.❑

## చెలి చిట్కా



కూరగాయలు తరిగే చాపింగ్ బోర్డును నిమ్మచెక్కతో రుద్దండి ఆ తర్వాత మామూలుగా కడిగేయడం వల్ల ఉల్లి, వెల్లుల్లి వంటి వాసనలు రావు. ❑

# పిల్లలకు నీళ్లు.. స్మూతీలు..



స్కూల్‌కు టైం అవుతుంటే.. వాష్‌రూంలోకి వెళ్లిన పిల్లాడు గంటైనా రాడు. రోజూ కాలకృత్యాలు తీర్చుయకోవడానికి ఇబ్బంది పడే పిల్లలకు నిత్య సమస్యే.

**పిల్లల్లో మలబద్ధకం...** మరిన్ని సమస్యలను తెచ్చిపెడుతుంది. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ పనితీరు మందగించడం వల్ల ఆకలి తగ్గుతుంది. శక్తిహీనులవుతారు. చదువుపై ఏకాగ్రత చూపించలేరు. నలుగురితోనూ కలవలేరు. ఇలా జరగకుండా ఉండాలంటే పిల్లల ఆహారంలో మార్పులు చేయాలి.

**పీచు..** ఆహారంలో పీచు పుష్కలంగా ఉండేలా చూడాలి. గింజధాన్యాలు, తాజా పండ్లు, కూరగాయాలను పిల్లలకు ఆహారం ద్వారా అందేలా చేయాలి. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. కండరాల కదలిక మెరుగుపడుతుంది. ఇది మలబద్ధకం లేకుండా వ్యర్థాలను తేలికగా బయటకొచ్చేలా చేస్తుంది. అలాగే ఆపిల్, పియర్స్ పండ్ల ముక్కలను స్నాక్స్‌గా తినిపించాలి. పీచు అరటిపండు, స్ట్రాబెర్రీలు, చియా సీడ్స్, పెరుగు కలిపిన స్మూతీలు తీసుకునేలా చేసినా మంచిదే.

**డీ హైడ్రేషన్ రాకుండా..** శరీరానికి తగినంత నీరు అందకపోతే డీహైడ్రేషన్‌కు గురికావడమే కాదు, వ్యర్థాలు బయటకు పోవు. మంచి నీటితోపాటు తాజా పండ్ల రసాలు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు వంటివి తాగించాలి. ఇవన్నీ వారిని ఆరోగ్యవంతులుగా మారుస్తాయి. కాలకృత్యాలు తీర్చుకోవడంలో ఇబ్బంది లేకుండా ఏస్తాయి.

**ప్రొబయోటిక్స్‌తో..** జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసేలా చూసే శక్తి పెరుగులో ఉంటుంది. ఇందులోని మంచి బ్యాక్టీరియా జీర్ణశక్తిని పెంచుతుంది. రకరకాల ఫ్రైట్ ఫ్లేవర్డ్ పెరుగు, అలాగే కూరగాయల ముక్కలు వేసిన రైతా ఇచ్చినా మంచిదే. వీటిలోని పీచు పిల్లలకు అందుతుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీటలో తేనె కలిపి తాగిస్తే మంచిది. దీంతోపాటు రోజూ నిర్ణీత సమయానికి టాయ్‌లెట్‌కు వెళ్లే అలవాటు చేయాలి. ఇది వారి శరీరానికి వ్యాయామంలా మారి, కాలకృత్యాలు సహజ క్రియగా మారతాయి. ❑

# బూట్లు వాసన పోగొట్టేదెలా..



**సౌకర్యంగా ఉంటాయి.. ఏ వస్త్రాలకైనా నప్పుతాయని బూట్లు ఎక్కువగా వేస్తుంటాం. కాలమేదైనా.. వీటి నుంచి వచ్చే దుర్వాసన సమస్య ఇబ్బంది పెడుతుంటుంది కదూ! రోజూ శుభ్రతేమో కష్టం. మరి పోగొట్టేదెలాగంటే.. ఈ చిట్కాలు పాటించాల్సిందే !**

- కొన్ని నారింజ లేదా నిమ్మకాయ తొక్కలను తీసుకుని బూట్లలో ఉంచండి. వాటినలా రాత్రంతా వదిలేస్తే సరి. ఈ సిట్రస్ ఫలాల తొక్కల్లో ఉండే కొన్ని నూనెలు సువాసనలు వెదజల్లడమే కాదు. దుర్వాసననీ పీల్చేస్తాయి.
- బేకింగ్ సోడా మంచి శోషక పదార్థం. చాలాసార్లు షూ నుంచి దుర్వాసనకు చెమట, దాని లోని సూక్ష్మజీవులే ప్రధాన కారణం. ఇలాంటప్పుడు వాటిల్లో కొంచెం బేకింగ్ సోడా చల్లి కాసేపు అలా వదిలేయండి. వేసుకునేప్పుడు దాన్ని దులిపేసి, టిష్యూతో తుడిస్తే సరిపోతుంది. బేకింగ్ సోడా బూట్లలో ఉన్న తేమను పీల్చడమే కాదు. బ్యాక్టీరియానీ నాశనం చేస్తుంది.
- రాత్రుళ్లు.. బూట్లలో పాత కాగితాలను ఉండలుగా చేసి, ఉంచండి. తర్వాత ఉదయాన్నే కాసేపు ఎండ తగిలేలా ఉంచితే సరి. కాగితాలు తేమను గ్రహించి, పొడిగా మారుస్తాయి. లేదా ఉప్పును చిన్న వస్త్రాల్లో మూటలా కట్టి, షూ లోపల ఉంచాలి. ఇవీ తేమతోపాటు దుర్వాసననీ దూరం చేస్తాయి.
- పాదాలు పదిలంగా ఉండాలని కాళ్లకి మాయిశ్చరైజర్ రాస్తుంటాం. వాటి నూనెలు బూట్లకు అంటడమే కాదు. సూక్ష్మజీవులకు ఆవాసగానూ మారతాయి. ఇది దుర్వాసనతోపాటు ఇన్‌ఫెక్షన్లకీ కారణమవుతాయి. పాదాలకుగానీ షూ లోపలగానీ పౌడర్ చల్లితే మేలు. ఇవి యాంటీ బయాటిక్‌వి అయితే మరింత మేలు. ❑

# జీవితాన్ని కొత్తగా చూడండి !

చదువుకునే సమయంలో మనకోసం మనం కేటాయించుకునే సమయం ఎక్కువ. కానీ, ఒక్కసారి ఉద్యోగంలో కుదురుకున్నా, పెళ్లి చేసుకున్నా ఆడపిల్లల జీవనశైలే మారిపోతుంది. అలాకాకుండా సరైన ప్రణాళికతో ముందడుగు వేస్తే.. ఒత్తిడి దరిచేరదంటారు నిపుణులు. అందుకోసం కొన్ని సూచనలు చేస్తున్నారు.

- కాలేజీలో చిన్న చిన్న పిక్నిక్‌లు, అవుటింగ్‌లు తరచూ ఉంటాయి. ఇలా స్నేహితుల్ని కలవడం వల్ల కూడా ఒత్తిడికి దూరంగా ఉండగలుగుతారు. అయితే ఉద్యోగంలో చేరాక అంత సమయం ఉండదు. అలాగని వారిని దూరం పెట్టేయొద్దు. గ్రూపులా ఏర్పాటయ్యి అప్పుడప్పుడూ పలకరించుకోండి. సెలవుల్లో వాళ్లతో కలిసి ట్రెక్కింగ్, సైక్లింగ్, ఆటలు ఆడటం వంటివి చేయండి. ఒత్తిడి దూరమవుతుంది. శారీరక వ్యాయామమూ మీ సొంతమవుతుంది.



- ఇప్పుడు ఒకరిమీద ఆధారపడొద్దు అనుకునే అమ్మాయిలే ఎక్కువ. అందుకే సొంత ఆదాయ మార్గాలపై దృష్టిపెడుతున్నారు. షాపింగ్‌లనీ, సరదాలనీ సంపాదన మొత్తం ఖర్చు చేసేయకండి. మీ వ్యక్తిగత ఖర్చు పొదుపులను సరైన తూకం పాటించడం నేర్చుకోవాలి. మీకొచ్చే జీతంలో కనీసం పన్నెండు శాతం డబ్బుని పొదుపు చేయండి. మీ సంతోషాలకూ, సరదాలకూ కూడా ముందే కొంత విడిగా దాచుకోండి. ఇవన్నీ మీ జీవన ప్రయాణాన్ని ప్రశాంతంగా సాగేలా చేస్తాయి.
- ఏదైనా లక్ష్యం పెట్టుకొని సాధించగానే అక్కడితో సంతృప్తి పడిపోకండి. ప్రయత్నాన్నీ ఆపేయొద్దు. అప్పుడే జీవితం కొత్తగా సాగుతుంది. ఇందుకోసం కొత్త విషయాలు నేర్చుకోవడం, నయా సాంకేతిక పరిజ్ఞానం మీద పట్టు తెచ్చుకోవడం వంటివి చేయండి. మీలాంటి అభిరుచులు ఉన్న వ్యక్తులను కలుసుకోండి. ఇందుకోసం మీటప్‌లూ, ఫెస్ట్‌లూ, నెట్‌వర్క్ వర్క్‌షాపులకు హాజరవ్వండి. ఇవన్నీ మకో బలమైన నెట్‌వర్క్‌ని ఏర్పరుస్తాయి. నూతన ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి. దీంతో లైఫ్‌స్టైల్ కూడా బోర్ కొట్టదు. ❑

# ప్రశాంతత




ప్రతి వ్యక్తికి ఆధ్యాత్మిక జీవనంలో ప్రశాంతత అవసరం. అంటే ఒంటరిగా జీవించడం కాదు. కలిసి జీవిస్తూన్నే ప్రశాంతత పొందుకోవాలి. సర్వసంఘ పరిత్యాగులు ఒంటరిగానే జీవిస్తుంటారు. వారిది ప్రత్యేకజీవనం వారికి ఎంవరితోనూ సంబంధం ఉండదు. వారి జీవన శైలే వేరు. వారికి లోకంతో పని ఉండదు. ఈ లోకంలో వసుదైక కుటుంబంలో మడలేక చాలా మంద వేరు కాపురాలు కొనసాగిస్తున్నారు. ఇది ప్రశాంతత కాదు. స్వార్థం కిందకు వస్తుంది. మనం చరిత్రను తిరగేస్తే కొన్ని విషయాలు అవగతమవుతాయి. అశోక చక్రవర్తికి పాలనలో ఎన్నో సమస్యలు ఉండేవి. ఆయన ప్రతిరోజు ఒంటరిగా తన ప్రాసాదం నుంచే అటు ఇటు తిరుగుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ నిర్ణయాలు తీసుకునే వారు. ప్రశాంతత ఉండి జనించినదే అహింస. అంతవరకు అశోకుడు ప్రశాంతముగా లేడు ఎప్పడైతే యుద్ధం నిలిపివేశాడో అప్పటి నుంచి ప్రశాంతంగా ఉన్నాడు. ఇక మహాభారతంలో పాండువులకు ఎప్పుడూ ప్రశాంతత లేదు. వారు ప్రశాంతత కోరుకున్నారు అంటే అది కౌరవులు పతనమైన తరువాతే ధర్మరాజు పాలనలోనే వాళ్లకు ప్రశాంతత వచ్చింది. రామాయణంలో కూడా అంజనీ పుత్రుడు అంజినేయుడు శ్రీ రామ పట్టాభిషేకరం సమయంలో కనులరా ప్రశాంతతతో ఆ వైభవం తిలకించాడు. ప్రశాంతత అంటే అది ఒంటరిగా జీవిస్తూ ఉంటే ఎప్పటికి ప్రశాంతత రాదు. ఎన్ని సమస్యలు ఉన్నా మనం అన్నిటిని జయిస్తూ ప్రశాంత వాతావరణం కోరుకోవాలి. ఇది కొంచెం కష్టసాధ్యమైన సాధ్యమైన సాధించాలి. దైనందిన జీవితంలో ఎన్నో అటు పోట్లు తగులుతుంటాయి. అప్పుడు ఒంటరిగా ఉంటాం. ఈ సమయంలో చెడు ఆలోచనలు రాకూడదు. అప్పుడు ప్రకృతిని చూస్తూ గడపాలి. ఆకాశం వైపు, రివ్వున ఎగురుతున్న పక్షుల గుంపు మనసును మరో లోకంలోకి తీసుకుపోతుంది. ప్రతి రోజు కొంచెం సేపు అయినా ప్రకృతితో గడపాలి. ఇది క్రమంగా అలవాటు చేసుకోవాలి. అప్పుడే వ్యక్తి సమస్యలు జయించ గలుగుతాడు అదే ప్రశాంత జీవనం.

**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం

# సవాలే అయినా సాధిద్దాం..

**పురుషులతో సమానగా మహిళలూ ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ ఉన్నత పదవులు చేపట్టడానికి మాత్రం చాలా మంది ఆసక్తి చూపడం లేదంటున్నాయి పలు అధ్యయనాలు. ఇందుకు కుటుంబ సభ్యుల అనారోగ్యాలు, పెళ్లి, పిల్లలు, వారి చదువులు.. ఇలా కారణాలు చాలానే. ఓ పక్క ఈ బాధ్యతలూ, మరో పక్క విధుల్నీ సమన్వయం చేసుకోవడంలో ఇబ్బందే అయినా.. కొన్ని మార్పులతో ఈ సవాళ్లను అధిగ మించొచ్చుంటున్నారు నిపుణులు.**



- మంచి కెరియర్‌లో స్థిరపడాలన్న కల. ఉద్యోగంలో చేరడంతోనే అది పూర్తయిపోదు. విధులకు హాజరైన మొదటి రోజు నుంచే భవిష్యత్తుని ఊహించాలి. దానికి అనుగుణంగా జీవన ప్రయాణానికి ప్రణాళిక వేసుకోవాలి. పెళ్లి, పిల్లలు వంటి విషయాల్లో స్పష్టతే కాదు..ఎక్కడ విరామం తీసుకోవాలి? కొత్త బాధ్యతలు తీసుకున్నప్పుడు రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు నడవడానికి ఎవరి సాయం కోరాలి? వంటి విషయాలన్నింటిపై స్పష్టత ఉండే మీకు ఇబ్బంది ఉండదు.
- అవకాశాలు సృష్టించుకోవడం, వచ్చినప్పుడు అందిపుచ్చుకోవడం రెండూ మీ కెరియర్‌కి కీలకమే. అందుకు తగ్గ నిర్వహణా సామర్థ్యాలు మీకున్నాయో లేదో గమనించుకోండి. లేదంటే.. వాటిని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. అవసరమైతే ప్రొఫెషనల్ ఆర్గనైజింగ్ కౌన్సెలర్స్ సాయం తీసుకోండి. ప్రాధమ్యాలు, పని విభజన, నైపుణ్యాల నిర్వహణ ఎలా చేసుకోవాలో చెబుతారు. ఇది మీరు ఉన్నతంగా ఎదిగేందుకు కొంతవరకూ తోడ్పాటునివ్వొచ్చు.
- పనికి పరిధి ఉండదు. మూసధోరణీ అసలే తగదు. కాలానుగుణంగా వచ్చే మార్పులతో పాటు ప్రత్యేకంగా మీరున్న రంగంలోని కొత్త పోకడల్ని నిశితంగా అలవాటు చేసుకోండి. దానికి తగ్గట్లుగా మీలో ఏ మార్పులు చేసుకోగలరో ఆలోచించండి. స్మార్ట్ వర్క్ చేయడం, వారంలో కొన్ని రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం వంటివి ఏవైనా ఎంచుకోవచ్చు. అప్పుడు సులువుగా రెండు పనుల్నీ చక్కబెట్టుకోవచ్చు. కెరియర్‌లోనూ ముందుకెళ్లొచ్చు. ❑



# అద్దంతో వ్యాయామాలు..

**జిమ్‌కెళ్లాలని ఉన్నా.. సమయం లేదు.** అలాంటప్పుడు ఈ ఫిట్‌నెస్ మిర్రర్ ఒకటి ఉంటే చాలు. అవే ప్రయోజనాలు అందుకోవచ్చు. ఈ అద్దాన్ని ఇంట్లో ఏ ప్రదేశంలోనైనా అమర్చుకోవచ్చు. ఏ పరిజ్ఞాన సాయంతో.. యాప్‌తో అనుసంధానమై పనిచేస్తుందీ అద్దం. ఇది అందించే సలహాలు, సూచనలు తీసుకుంటూ అద్దం ముందు వర్కవుట్స్ చేస్తే చాలు. ఒకవేళ మీరు చేసే వ్యాయామాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుతుందీ స్మార్ట్ అద్దం. ఇందులోని సెన్సార్లు బిపి, చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు అందిస్తాయి. భలే ఉంది కదూ ఈ అద్దం. ❑

# రెండోటెస్టుకోసం ప్రాక్టీస్ షురూ!





**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌ను ఓటమితో ఆరంభించిన టీమిండియా వచ్చేనెల 2వ తేదీ విశాఖ వేదికగా రెండో టెస్టుకు పోటీపడుతోంది. ఎలాగైనా గెలిచి సిరీస్‌లో బోణీకొట్టేకసితో ఉంది. ఇంగ్లండ్ జట్టుకూడా తొలిమ్యాచ్ తరహాలోనే రెండో టెస్టును గెలిచేందుకు సిద్ధపడుతోంది. బుధవారం నుంచి ప్రాక్టీస్ సెషన్స్‌లో రెండు జట్లు పాల్గొంటున్నాయి. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఇంగ్లండ్‌ను ఓడించడం అంత ఈజీ కాదు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మకు తన అమ్మమ్మ ఇలాకాలో మరోసారి కఠినపరీక్షే ఎదురవుతోంది. కాగాభారత జట్టుకు గట్టిదెబ్బలే తగిలాయి. తొలిటెస్టులో గాయపడిన స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, ఇపుడురెండోటెస్టుకు దూరం అయానయరు. వారిస్థానంలోసర్ఫరాజ్‌ఖాన్, సౌరబ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఎంపికచేసింది. ఇక రాహుల్‌స్థానంలో రజత్‌పాటిదార్ అరంగేట్రంచేస్తున్నాడు. రజిత్ లేదా సర్ఫరాజ్‌ఖాన్‌లలో ఎవరో ఒకరు టెస్టుక్రికెట్ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది. వీరిదనదరూ దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు. మేనేజ్‌మెంట్‌మాత్రం పాటిదార్‌వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక తొలిటెస్టులో టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీలేని లోటు స్పష్టంగా కనిపించింది.

ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకడుతున్నపుడు కోహ్లీ వంటి ఆటగాడు జట్టులో ఉండేపరిస్థితి మరోవిధంగా ఉండేది. వ్యక్తిగత కారణాలతో విరాట్‌రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడు.సిరీస్‌మొత్తానికి కూడా కోహ్లీ దూరం అవుతాడన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్లపైనే ఉన్నాయి. తొలిటెస్టులో విఫలం అయిన వీరు వైజాగ్ టెస్టులో అయినా తిరిగి ఫామ్‌లోకి వసానతరని ఆశిస్తున్నారు. ఇక విశాఖ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడినడ ఎసిఎ విడిసిఎ నరకికెట్‌స్టేడియంలో టీమిండియాకు ఘనమైన రికార్డు ఉంది. ఈ మైదానంలో టీమిండియాకు ఓటమి లేదు. ఇప్పటివరకూ ఇక్కడ జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ భారత్‌ఘన విజయం సాధించింది. 2016లో జరిగిన ఇంగ్లండ్ మానయచ్‌లో భారత్ 246 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అలాగే 2019లతో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లోనూ 203 పరుగులుతేడాతో టీమిండియా భారీ విజయంతో నిలిచింది.



## ఆల్‌రౌండర్‌కు డీఎస్పీఉద్యోగం

### రూ.3 కోట్ల నగదు పురస్కారం

**లక్నో:** భారత మహిళల క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్ దీప్తిశర్మకు అరుదైన గౌరవం దకినకంది. 26 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్‌కు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం డీఎస్పీ హోదాను కల్పించింది. గత కొంతకాలంగా జట్టులో నిలకడగా రాణిస్తున్న దీప్తి ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా (అవధ్‌పురి)కి చెందిన అమ్మాయి. తాజాగా లక్నోలో జరిగిన ఒకార్యక్రమంలో ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ దీప్తికి డీఎస్పీ నియామక పత్రంతోపాటు రూ.3 కోట్ల నగదు బహుమానం కూడా అందించారు. గత ఏడాది ముగిసిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలవడంతోపాటు 2022లో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం సాధించిన భారత జట్టులో దీప్తి సభ్యురాలిగాఉంది.ఈ సందర్భంగా దీప్తి హర్షం వ్యక్తంచేసింది. ఈమేరకు ట్వీట్‌చేస్తూ యుపిసీఎం నుంచి పురస్కారాలు అందుకుంటున్న ఫోటోలను షేర్‌చేసింది. 2014లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన దీప్తి ఇప్పటివరకూ 194 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు తీసింది.

## వీక్షకుల నుంచి ఎన్నో వెకిలి వేధింపులు!

### చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్

**ముంబయి:** భారత చెస్‌ప్లేయర్ తనకు ఎదురవుతున్న వేధింపులపై పెదవి విప్పారు. ఇటీవలజ రిగిన టోర్నమెంట్‌లో కొందరు వీక్షకులనుంచి తాను చేదు అనుభవం ఎదుర్కొన్నట్లు భారత చెస్‌ప్లేయర్ దివ్యా దేశ్‌ముఖ్ పేరొనకంది. నెదర్లాండ్స్‌లోజరిగిన టాటాస్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఆమె పాల్గొన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన దివ్య తాను ఎదురొనకన్న అనుభవాన్ని ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. ఎప్పటినుంచో చెప్పాలని అనుకుంటున్నానని, నా టోర్నీ ముగిసేవరకూ వేచి ఉన్నానని అన్నది.క్రీడాకారి ణులతో వీక్షకకులు ఎలా వ్యవహరిస్తారో తాను గమనించానని, వారు ఆటమీదకంటే నాకురులు దుస్తులు,యాస వంటి అనవసర విషయాలేపట్టించుకుంటున్నారని తెలిపింది. క్రీడల్లో సామర్థ్యంతో సంబంధం లేకుండా తమపై ఒక అభిప్రాయానికివస్తుంటారని అలాంటివారి తీరుబాధించిందని ఆమె అన్నారు. అలాగే పురుషులతోపాటు మహిళలకు కూడా క్రీడల్లో సమాన హోదా దక్కాలని ఆశించారు. 18 ఏళ్ల దివ్య గత ఏడాది ఆసియా మహిళల చెస్‌ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. ఇటీవల జరిగిన టాటా స్టీల్‌మాస్టర్స్ 4.5 స్కోర్‌తో 12వ ర్యాంకుతో దివ్య ఆటను ముగించింది.




## ఐసిసి చీఫ్ పదవిపై జైషా నజర్!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌నియంత్రణమండలి కార్యదర్శిగా ఉన్న జైషా త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా ఎన్నికవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుమారుడు జైషాకు ఐసిసి ఛైర్మన్‌పదవి వరించబోతున్నదని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ ఏడాది నవంబరులో ఐసిసి ఛైర్మన్‌గా జైషా బాధ్యతలుచేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకు గ్రౌండ్‌వర్క్ కూడా చకచకా ముగించినట్లు సమాచారం. ఈ వాదనలకు మరింత బలంచేకూర్చేలా ఆతడు త్వరలోనే రెండు కీలకపదవులకు రాజీనామాచేస్తున్నారు. జైషా ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శితోపాటు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్నారు. త్వరలోనే ఎసిసి వార్షిక సమావేశాలు ఇండోనేసియాలోనిబాలీలో జరగాల్సి ఉంది. ఈసమావేశాల్లోనే జైషా తన నిర్ణయాన్ని ప్రకటించే ఛాన్స్ ఉంది. ఎసిసి అధనయక్షుడి పదవీకాలం రెండేళ్లుకాగాప్రస్తుతం జైషా రెండో సంవత్సరంలో ఉన్నారు. ఇక 2019లో బిసిసిఐ సెక్రటరీగా ఎన్నికైన జైషా భారతక్రికెట్ బోర్డుకు కర్త, కర్మ, నరకియగా వ్యవహరిస్తున్నాడు.

## డేవిస్‌కప్ భారత్‌జట్టుకు పాక్‌లో భారీ భద్రత!

**కరాచి:** పాకిస్థాన్‌లో 60 ఏళ్ల తర్వాతపర్యటిస్తున్న భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాక్‌ప్రభుత్వం భారీ భద్రత కల్పిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వాధినేతకు ఇచ్చే ఐదంచెల భద్రతను భారత జట్టుకు అందిస్తోంది. ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సి ఉన్న డేవిస్ టెన్నిస్ వరల్డ్‌కప్‌గ్రూప్‌ప్లే ఆఫ్ టైలోభాగంగా భారత్ పాకిస్థాన్‌కువెళ్లింది. భద్రతా కారణాల రీత్యా భారత ఆటగాళ్లు అధికారులు పాక్ వెళ్లడానికి సందేహించినా తర్వాత పాకిస్థాన్ టెన్నిస్ ఫెడరేషన్ ఇచ్చిన హామీతో భారత జట్టు దాయాది దేశంలో పరనయటిస్తోంది. భారత డేవిస్‌కప్ టీమ్ చివరిసారిగా 1964లో పాకిస్థాన్‌లో ఆడింది. తర్వాత పాక్‌కు భారత్‌జట్టు వెళ్లడం ఇదే తొలిసారి కావడంతో డేవిస్‌కప్ టెన్నిస్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఐదుగురు ఆటగాళ్లు, ఇద్దరు ఫిజియోలు ఐటా అధికారులు ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నారు. ప్రయాణంలో భారత్‌జట్టుకు ఎస్కార్ట్ వాహనాలు, హోటల్స్‌లో వారికి వివిఐపి ఆతిథ్యం దక్కుతోంది. మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఇస్లామాబాద్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలుచేస్తున్నారు. ఇస్లామాబాద్‌లోపదివేల సీసీ కెమేరాలతో నగరం నిఘా నీడిలో ఉంది. పిటిఎఫ్ కారనయదర్శి కల్నల్ గుల్ రెహ్మాన్ మాట్లాడుతూ 60 ఏళ్ల తర్వాత భారత డేవిస్‌కప్‌జట్టు పాక్‌లో ఆడుతోందని, భారత జట్టుకు మేం ఐదంచెల భద్రత కల్పిస్తున్నామని ఇస్లామాబాద్ అంత సేఫెస్ట్ సిటీ మరోటి లేదని, ఇప్పటికే ఇక్కడ ఎన్నికల హడావిడి మొదలయిందని, ఎన్నికల క్రమంలో ఇప్పటికే భద్రత పెరిగిందని, టెన్నిస్‌జట్టుకు భద్రతపరంగా రాజీపడేన ప్రసక్తేలేదన్నారు. ఈ టూర్ సక్సెస్ అయితే తర్వాతభారత క్రికెట్ జట్టు కూడా పాకిస్థాన్‌లోపర్యటిస్తే చాలా సంతోషిస్తానని టోర్నీలో పాక్ తరపున ఆడుతున్న అకీల్ ఖాన్, ఐసమ్ ఉల్ హక్‌లు పేర్కొన్నారు.

## మయాంక్ అగర్వాల్‌కు అస్వస్థత

### అగర్తలా ఆసుపత్రిలో చికిత్స



**అగర్తలా:** టీమిండియా క్రికెటర్ కర్ణాటక జట్టు రంజీ సారథి మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అగర్తలాలో త్రిపురతో ముగిసిన మ్యాచ్‌లో గెలిచిన అనంతరం కర్ణాటక జట్టు సూరత్‌కు పయనం అయింది. విమానంలో కర్ణాటక జట్టుతో ఉన్న అగర్వాల్ నోటి గొంతుతో మంటతో ఇబ్బందిపడ్డాడఉప. దీనితో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అగర్వాల్‌వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. కలుషిత నీటిని తాగడం వల్లే ఆతడు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన కర్ణాటక గోవాతోపాటు త్రిపురపైనా గెలిచింది. అంతకుముందు గుజరాత్‌తో ఓడినా పంజాబ్‌తో మ్యాచ్‌డ్రా అయింది. త్రిపురతో ముగిసిన తర్వాతరైల్వేస్‌తో ఆడేందుకు సూరత్‌కు బయలుదేరింది విమానంలో ఉండగానే పలు సార్లు మయాంక్ వాంతిచేసుకున్నాడు. అదేసమయంలో ఆతడు తనకు నోరు, గొంతులోమంటగా ఉందని టీమ్‌మేనేజ్‌మెంట్‌కు చెప్పడంతో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. త్రిపుర క్రికెట్ అసోసియేషన్‌ప్రతినిధి మాట్లాడుతూ కర్ణాటక జట్టు సూరత్‌కు వెళ్లిందని, అదేసమయంలో అగర్వాల్ తనకు గొంతులో మంటగా ఉందని చెప్పాడు. వెంటనే విమానం దించి అగర్తలాలోని ఒక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం వైద్యులపర్యవేక్షణలో ఉన్నాడు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలు! స్మాల్‌క్యాప్ అప్..మిడ్‌క్యాప్ డౌన్..

**ముంబయి, జనవరి 30:** స్టాక్ మార్కెట్లలో ఒడుదొడుకులు పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 802 పాయింట్లు క్షీణిస్తే, నిఫ్టీ 21,550 పాయింట్ల దిగువనే ముగిసింది. కీలక ఈక్విటీ సూచీలు మంగళవారం చెప్పుకోదగిన నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ మాత్రం 21,550 స్థాయి దిగువన స్థిరపడింది. ఒకదశలో 21,813.05 పాయింట్లకు చేరింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 801.67 పాయింట్లు క్షీణించి 71,139.90 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచి 215.50 పాయింట్లు క్షీణించి 21,522.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.53శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం పెరిగాయి. మార్కెట్లలో మొత్తం ఈ విభాగం కొంత సానుకూలంగా నడిచింది. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి సమీపభవిష్యత్తులో కొలమానాన్ని ప్రకటించింది. 3.65శాతం నుంచి 16.25 శాతానికి చేరుతుందని తేల్చింది. వివిధ విభాగ సూచీలపరంగా చూస్తే నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 0.96 శాతం పెరిగింది. మీడియా సూచి కూడా 0.41 శాతం, రియాల్టీ సూచి 0.38శాతం పెరిగాయి. ఇక నిఫ్టీలో వినియోగరంగ సూచి 1.16శాతం, ఎఫ్ఎంసిజి సూచి 1.02శాతం, ఫార్మాసూచి 0.87శాతం క్షీణించాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.11గా నడిచింది. అంతకుముందుసెషన్‌లో 83.16లుగా నడిచింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు నాటికి సూచీతే 0.50శాతం పెరిగి 62,500గా ఉంది. అమెరికా డాలర్‌సూచి 0.13శాతం క్షీణించింది. అమెరికాలో పదేళ్ల బాండ్ల సూచీ రాబడులు కూడా 0.86శాతం క్షీణించి 4.057గా నమోదయ్యాయి. ఇక కమోడిటీల పరంగా చూస్తే బ్రెంట్ ముడి చమురు మూడు సెంట్లు తగ్గింది. బ్యారెల్‌కు 82.37 డాలర్లుగా నడించింది. యూరోపియన్ మార్కెట్లు కొంత సానుకూలంగానే ఉన్నా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల పెంపు నిర్ణయాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. అమెరికా స్టాక్స్ కూడా కొంతమేర పెరిగాయి. ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లతోపాటు మెగా కాప్ రాబడుల ఫలితాలు, అమెరికా ఆర్థిక గణాంకాలే ఇందుకు కీలకం అయ్యాయి.



## 11% పెరిగిన రెడ్డీస్ నికర లాభం

**హైదరాబాద్, జనవరి 30:** డా. రెడ్డీస్ ల్యాబ్స్ మూడో త్రైమాసికంలో నికరలాభం 11శాతం పెరిగి 1381 కోట్లకు చేరినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణుల అంచనాలకు అనుగుణంగానే లాభాలు చేకూరినట్లు తెలుస్తోంది. ఔషధ తయారీ కంపెనీ నికరలాభం డిసెంబరు చివరి నాటికి త్రైమాసికంలో పెరగడం కేవలం కంపెనీ అనుసరించిన వ్యూహాల వల్లనేనని తెలుస్తోంది. నిపుణుల సర్వేలో కంపెనీకి 1313 కోట్లు మాత్రమే లాభాలు వస్తాయన్న అంచనాలను తల్లకిందులు చేసింది. రాబడులు ఏడుశాతం పెరిగి రూ.7237 కోట్లకు చేరాయి. సర్వేల్లో అయితే రూ.6982కోట్లు మాత్రమే వస్తాయని చెపితే అంతకుమించి నమోదుచేసింది. కంపెనీ పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు రూ.2034 కోట్లుగా ఉంటాయని, నాలుగుశాతం పెరిగినట్లు వెల్లడించింది. అదే కొన్ని సంస్థల అంచనాల ప్రకారం చూస్తే రూ.1984 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఇక మార్జిన్ కూడా 28.1శాతం నుంచి 28.7 శాతానికి పెరిగింది. మార్కెట్ అంచనాల ప్రకారం 28.4శాతంగా మాత్రమే ఉంది. రెడ్డిల్యాబ్స్ కంపెనీ షేర్లు బిఎస్ఇలో 0.03శాతం పెరిగి 5845.75 రూపాయలుగా కొనసాగాయి. బెంచ్ మార్క్ సెన్సెక్స్‌లో 1.11శాతం క్షీణత నమోదయింది.




## 2జి,3జి నిలిపివేయాలని కేంద్రంపై ఒత్తిళ్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** దేశంలో 5జి టెలికం సేవలు ప్రారంభమైనప్పటికీ, 2జి, 3జి సర్వీసులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌పై పనిచేసే ఫీచర్ ఫోన్లను వినియోగించే వారి సంఖ్య కోట్లలోనే ఉంటుంది. దేశీయంగా 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో 2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేయాలని జియో, వొడాఫోన్ ఐడియా తాజాగా ప్రతిపాదించాయి. ప్రభుత్వమే ఇందుకు విధానపరమైన నిర్ణయం తీసుకోవాలంటూ ట్రాయ్‌కు తెలియచేశాయి. దేశంలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చి యేడాది దాటింది. జియో, ఎయిర్‌టెల్ 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను ప్రారంభించే విషయంలో ఇంకా ముందడుగు వేయలేదు. బిఎస్ఎన్ఎల్ ఈ విషయంలో చాలా దూరంలో ఉంది. తాజాగా టెలికం నియంత్రన్ సంస్థ ట్రాయ్, 5జి ఎకోసిస్టమ్‌కు మారేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంప్రదింపుల పత్రాన్ని జారీచేసింది. దీనిపై జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. 2జి/3జి సేవలను పూర్తిగా మూసివేయాలని ఇందుకోసం ప్రభుత్వమే విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని జియో ట్రాయ్‌కు తెలిపింది. అప్పుడు 4జి,5జి సర్వీసులకు వినియోగదారులుప మారతారని అభిప్రాయం వ్యక్తం చేసింది. అనవసర నెట్‌వర్క్ వినియోగ భారమూ తగ్గుతుందని పేర్కొంది. దేశంలో 4జి, 5జి అందుబాటులో ఉన్నా, ఇప్పటికీ పాతకాలపు టెక్నాలజీ అయిన 2జి నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తోందని తెలిపింది. ఇది 5జి వృద్ధికి విఘాతమని అభిప్రాయపడింది. ఎయిర్‌టెల్ మాత్రం దీనిపై తన స్పందనను తెలియచేయలేదు. వయోవృద్ధులు, పేదలు ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. వీరంతా 4జి లేదా 5జికి మారాలంటే అందుకు తగిన హ్యాండ్‌సెట్ కొనుగోలు చేయాలి. ఇందుకోసం కనీసం బడ్జెట్ రూ.5 వేలపైనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే 2జి, 3జి సర్వీసుల మూసివేత సాధ్యమవుతుంది. దీనికి పరిష్కారాన్నీ వొడాఫోన్ తన అభిప్రాయంలో భాగంగా తెలియచేసింది. హ్యాడ్ సెట్ కొనుగోలుకు రాయితీ ఇవ్వాలని ప్రతిపాదించింది. అప్పుడే కొత్త టెక్నాలజీని అందుకోవడం సాధ్యమవుతుందని తెలిపింది. రాయితీ కోసం యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్‌ను వినియోగించాలని కోరింది. ప్రస్తుతం రూ.77,133 కోట్ల మేర యూఎస్ఓఎఫ్ కార్పస్ ఉంది.



## బజాజ్ ఫిన్‌సెర్వ్ నికరలాభం రూ.2158 కోట్లు

**ముంబై, జనవరి 30:** బజాజ్ ఫిన్‌సెర్వ్ మూడో త్రైమాసికంలో 22శాతం నికరలాభాలను పెంచుకోగలిగింది. డిసెంబరు చివరినాటికి ముగిసే మూడునెలల కాలానికిగాను 2158 కోట్ల నికరలాభం ఆర్జించింది. విభిన్నరంగాలకు ఆర్థికసేవలు విస్తరించిన ఈ గ్రూప్ ఏడాది క్రితం ఇదే కాలంలో 1782 కోట్లు ఆర్జించింది. కంపెనీ మొత్తం రాబడులు 29,038 కోట్లకు పెరిగాయి. అదే గత ఏడాది ఇదే కాలంలో 21,755 కోట్ల నుంచి గణనీయంగా పెరిగినట్లు బజాజ్ ఫిన్‌సెర్వ్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక త్రైమాసికంలో వడ్డీ రాబడులు కూడా 10,430 కోట్ల నుంచి 13,922 కోట్లకు పెరిగాయి. కంపెనీ మొత్తం ఖర్చులు కూడా 23,609 కోట్లకు పెరిగాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ అనుబంధ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ కంపెనీ వాటాదారుల లాభాలు రూ.108 కోట్లుగా అంచనా వేసింది. అంతకుముందున్న రూ.81 కోట్ల నుంచి 33శాతం పెంచుకోగలిగింది. భీమాయేతర విభాగం బజాజ్ అలయంజ్ జనరల్ బీమా నికరలాభం రూ.281 కోట్ల వద్దనే ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.278 కోట్లు కాగా స్వల్పంగా పెరిగింది.




## వాణిజ్యం

## ట్రాయ్ ఛైర్మన్‌గా రైల్వే బోర్డు మాజీ చీఫ్

**న్యూఢిల్లీ, జనవరి 30:** టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఛైర్మన్‌గా అనిల్ కుమార్ లాహోటీ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఇంతకుముందు భారతీయ రైల్వే బోర్డు చీఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. పిడి వాఘేలా పదవీ కాలం ముగియడంతో గత నాలుగు నెలలుగా ట్రాయ్ ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. ఆ స్థానంలో ఈ నియామకం జరిగింది. 65 యేళ్ల వయసు వచ్చేవరకు, లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అనిల్ కుమార్ లాహోటీ ట్రాయ్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. అనిల్ కుమార్ నియామకంపై ఇండస్ట్రీస్ బాడీ సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ హర్షం వ్యక్తం చేశారు. దేశీయ టెలికం రంగం వృద్ధికి ఇలాంటి అనుభవమైన వ్యక్తుల మార్గదర్శకం అవసరమన్నారు.

## అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ లిస్టింగ్ ర్యాలీ..

**ముంబై, జనవరి 30:** అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ ఐపిఒ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు ఏకంగా 121 శాతం ప్రీమియం రేటు రూ.310 వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయబడింది. దీనికి తోడు జాబితా అయిన కొద్దిసేపటికే స్టాక్ రూ.320 స్థాయికి పెరిగింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన పెట్టుబడిదారులు ఒక్కో షేరుపై రూ.180 లాభాన్ని తొలిరోజే అందుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంలో మునిగిపోయారు. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో షేర్ ప్రైస్ బ్యాండ్ రేటును రూ.133-140గా నిర్ణయించింది. జనవరి 19న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైన ఐపిఒ జనవరి 24న క్లోజ్ చేయబడింది. కంపెనీ ఈ ఐపిఒ నుంచి రూ.60.16 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 41.37లక్షల తాజా ఈక్విటీ షేర్లతో పాటు 1.6 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో పెట్టుబడిదారులకు విక్రయించింది. కంపెనీఐపిఒలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులకోసం లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. ఈ లెక్కన పెట్టుబడిదారులు కనీసం పెట్టుబడిగా రూ.1.40 లక్షలు పెట్టుబడిగాపెట్టారు. అదే సమయంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.16.69 కోట్లను సమీకరించింది.

## అదానీ టోటల్‌గ్యాస్ నికరలాభం వృద్ధి

**ముంబై, జనవరి 30:** అదానీ గ్రూప్‌లోని అదానీ టోటల్ గ్యాస్ నికరలాభం 17.61శాతం పెరిగింది. మూడో త్రైమాసికంలో రాబడులు కూడా అంచనాలను అధిగమించాయి. లాభాలు 176.64కోట్లకు నమోదు అయ్యాయి. గతఏడాది ఇదేకాలంలో 150.19 కోట్లుగా ఉంది. రాబడులు 4.9శాతం పెరిగి రూ.1156.1 కోట్లుగా నమోదయ్యాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న నిర్వహణ లాభాలు 25.3శాతం పెరిగి రూ.288 కోట్లకు పెరిగాయి. మార్జిన్ సైతం 411 బేసిస్‌పాయింట్లు పెరిగింది. 20.79 శాతం నుంచి 24.91శాతంగా నమోదయింది. నికరలాభం 17.61శాతం పెరిగి రూ.176.64 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఎక్స్ఛేంజీలకు నివేదికిచ్చింది. కంపెనీ మొత్తం సిఎన్జీ స్టేషన్లు 505కి పెంచింది. కొత్తగా 45 సిఎన్జీ స్టేషన్లను ప్రారంభించింది. మొత్తం పిఎన్‌జి హోం కస్టమర్లు 7.79 లక్షలకు పెరిగారు. కొత్తగా 74,501 డొమెస్టిక్ కనెక్షన్లు వచ్చాయి. పారిశ్రామిక కమర్షియల్ పిఎన్జీ కనెక్షన్లు 8071 కోట్లకు పెరిగాయి. కొత్తగా 636 మంది కస్టమర్లు వచ్చినట్లు కంపెనీ వివరించింది.సిఎన్‌జి, పిఎన్‌జి సమిష్టిగా 13శాతం పెరిగి రోజుకు 633 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు పెరిగినట్లు తేలింది. కంపెనీ ఇప్పటివరకూ 11,712 అంగుళాల నిడివి ఉన్న కిలో మీటర్ల ఉక్కుపైపులైన్‌నిర్మాణం పూర్తిచేసింది. అదానీ టోటల్‌గ్యాస్ ఎక్స్ఛేంజీల్లో 0.94శాతం దిగువన ముగిసాయి. అంతకుముందు బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1.16 శాతంగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.